# గణితం

## విద్యా ప్రణాళిక - పాఠ్యప్రణాళిక మరియు విద్యాప్రమాణాలు

**1 నుండి 10 తరగతులు**

**2012**

రాష్ట్ర విద్య, పరిశోధన మరియు శిక్షణ సంస్థ

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

## కోఆర్డినేటర్లు

**కె.కె.వి.రాయలు,**
లెక్చరర్., ఐ.ఎ.ఎస్.ఇ., మాసబ్‌టాంక్, హైదరాబాద్.

**కె.రాజేందర్‌రెడ్డి,**
కోఆర్డినేటర్, సి&టి, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్.

## ముఖ్య సలహాదారులు

**డా. ఎన్. ఉపేందర్ రెడ్డి**
ప్రొఫెసర్, పాఠ్యప్రణాళిక మరియు పాఠ్యపుస్తక విభాగం
రాష్ట్ర విద్య, పరిశోధన శిక్షణ సంస్థ, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

**శ్రీ ఎ. సత్యనారాయణరెడ్డి**
సంచాలకులు, రాష్ట్ర విద్య, పరిశోధన శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

## రూపకల్పనలో పాల్గొన్నవారు

### ప్రాథమిక స్థాయి

**కె.రాజేందర్‌రెడ్డి,** కోఆర్డినేటర్, సి&టి, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్.
**కె.కె.వి.రాయలు,** ఉపన్యాసకులు, ఐ.ఎ.ఎస్.ఇ., మాసబ్‌టాంక్, హైదరాబాద్.
**యం.రామాంజనేయులు,** ఉపన్యాసకులు, డైట్, వికారాబాద్.
**సి. హెచ్.కేశవరెడ్డి,** పి.ఎస్.మెట్లపల్లి, శ్రీరాంపూర్ (మ), అదిలాబాద్.
**ఎస్.ధర్మేంద్రసింగ్,** యు.పి.యస్.పొన్న, ఇచ్చోడ (మ), అదిలాబాద్.
**కె.శ్రీధరాచార్యులు,** జి.ప.ఉ.పా., రంగాయపల్లి, మెదక్.
**ఎ.సైదిరెడ్డి,** పి.యస్., జడ్.వి.గుడ, మిర్యాలగూడ (మ), నల్గొండ.
**ఎన్.రవిగౌడ్,** జి.ప.ఉ.పా., లోకేశ్వరం, అదిలాబాద్.
**సి. హెచ్.కేశవ,** యస్.జి.టి., యు.పి.ఎస్., వట్టిపల్లి, మిర్యాలగూడ (మ), నల్గొండ.
**నమ్రత భత్ర,** విద్యాభవన్, ఉదయపూర్, రాజస్థాన్.
**పద్మప్రియ షిరాలి,** గణితవిద్యావేత్త, రిషివ్యాలి, చిత్తూరు.

### ఎలిమెంటరీ మరియు సెకండరీ స్థాయి

**కె.రాజేందర్‌రెడ్డి,** కోఆర్డినేటర్, సి&టి, ఎస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్.
**కె.కె.వి.రాయలు,** ఉపన్యాసకులు, ఐ.ఎ.ఎస్.ఇ., మాసబ్‌టాంక్, హైదరాబాద్.
**డా.పి.రమేష్,** ఉపన్యాసకులు, ఐ.ఎ.ఎస్.ఈ., ఎస్.డి.ఎస్.ఆర్., నెల్లూరు.
**టి.వి.రామకుమార్,** ప్ర.ఉ., జి.ప.ఉ.పా., ములుమూడి, ఎస్.డి.ఎస్.ఆర్., నెల్లూరు.
**ఎస్.ప్రసాదబాబు,** ఎ.పి.టి.డబ్ల్యు.ఆర్.ఎస్(జి), చంద్రశేఖరపురం, ఎస్.డి.ఎస్.ఆర్., నెల్లూరు.
**జి.వి.బి.యస్.యన్.రాజు,** మున్సిపల్.ఉ.పా., కస్పా, విజయనగరం.
**పి.సురేష్ కుమార్,** ప్ర.ఉ.పా., విజయనగర్‌కాలనీ, హైద్రాబాద్.
**కె.వి.సుందర్ రెడ్డి,** జి.ప.ఉ.పా., తక్కశిల, మహబూబ్‌నగర్.
**పి.డి.యల్.గణపతి,** ప్ర.ఉ.పా., జమిస్తాన్‌పూర్, మాణిక్యేశ్వరినగర్, హైద్రాబాద్.
**పి.ఆంథోనిరెడ్డి,** ప్ర.ఉ., సెయింట్‌పీటర్ ఉ.పా., ఆర్.ఎన్.పేట., ఎస్.డి.ఎస్.ఆర్., నెల్లూరు.
**ఇందర్ మోహన్ సింగ్,** విద్యాభవన్, ఉదయపూర్, రాజస్థాన్.
**శరణ్‌గోపాల్,** పరిశోధన విద్యార్థి, హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ.

## ఛైర్మన్, గణిత ఆధారపత్రం, గణిత పాఠ్య ప్రణాళిక, పాఠ్యపుస్తక అభివృద్ధి కమిటీ

**ప్రొఫెసర్ వి.కన్నన్,**
గణితం – సాంఖ్యక శాస్త్ర విభాగం, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

## విషయ నిపుణులు

**డా॥ హెచ్.కె.దివాన్,**
విద్యాసలహాదారు, విద్యాభవన్ సొసైటీ,
ఉదయపూర్, రాజస్థాన్.

**శైలేష్ షిరాలి,**
గణిత విద్యావేత్త,
రిషివ్యాలి, చిత్తూరు.

## సంపాదకులు

**ప్రొ॥ ఎన్.సి.హెచ్.పట్టాభిరామాచార్యులు (రిటైర్డ్),**
నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,
వరంగల్

**డా॥ ఎస్.సురేష్‌బాబు**
ఎ.యం.ఓ.,
రాజీవ్ విద్యా మిషన్, హైదరాబాద్.

**ప్రొ॥ వి.శివరామ ప్రసాద్ (రిటైర్ట్),**
డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్,
ఓ.యు., హైదరాబాద్.

**బి.హరిసర్వోత్తమరావు (రిటైర్డ్),**
ఉపన్యాసకులు
యస్.సి.ఇ.ఆర్.టి., హైదరాబాద్.

**ప్రొఫెసర్ కె.బ్రహ్మయ్య (రిటైర్డ్),**
యస్.సి.ఇ.ఆర్.టి.,
హైదరాబాద్.

# ముందుమాట

మార్పు అనేది అనివార్యం. మనం నివసించే సమాజంలో నిరంతరం మార్పు జరగడం సహజ పరిణామం. సమాజ అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్పులు చోటు చేసుకుంటాయి. ఈ మార్పులకు మన విద్యావ్యవస్థ కూడా అతీతంకాదు. సమాజంలో జరిగే మార్పులకు అనుగుణంగా పిల్లల అవసరాలు కూడా మారతాయి. తదనుగుణంగా పిల్లలకు ఉద్దేశింపబడిన విద్యాప్రణాళికలలో మార్పులు చేసుకోవల్సిన ఆవశ్యకత కలదు.

గణిత విద్యకు సంబంధించి పిల్లవాని ఆలోచనావిధానాన్ని 'గణితీకరణం' చెందించడమే ప్రధానలక్ష్యం. ఆలోచనావిధానంలో స్పష్టత, ఊహాత్మక ప్రతిపాదనలు / తార్కిక ముగింపు అనేవి గణిత భావనలు పరిపుష్ఠం చేయుటలో ప్రధానపాత్ర వహిస్తాయి. ఆలోచనా విధానాలు ఎన్ని ఉన్ననూ గణితపరంగా ఆలోచన అంటే అమూర్తమైన విషయాలను అవగాహన చేసుకునే సామర్థ్యంతోబాటు, సమస్యాసాధన నైపుణ్యం పెంపొందించే మార్గాలను అన్వేషించడమే.

విద్యా హక్కు చట్టం - 2009కు అనుగుణంగా 6-14 సంవత్సరాల పిల్లలందరికీ ఎలిమెంటరీ విద్య సార్వత్రికం అయింది. ఈ సార్వత్రీకరణం, గణిత విద్యా ప్రణాళికపై అత్యంత ప్రభావితం చూపుచున్నది. గణితం అనేది ఎలిమెంటరీ విద్యలో తప్పనిసరిగా నేర్చుకోవల్సిన విషయం అయినందున, ప్రతి విద్యార్థికి గుణాత్మకమైన గణిత విద్యను అందించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

గణిత విద్య ప్రతి విద్యార్థికి అందుబాటులోకి తీసుకొని రావడమే కాకుండా ఆనందంగా, ఆహ్లాదంగా నేర్చుకొనే వాతావరణం కల్పించాలి. పాఠశాల విద్యలో మార్పులకు అనుగుణంగా పిల్లలు గణితాన్ని కింది సంర్భాలలో నేర్చుకోగలుగుతారని అంచనావేయబడింది.

1) పిల్లలు ఆనందంగా, ఆహ్లాదంగా గణితాన్ని అభ్యసించడానికి నేర్చుకుంటారు.

2) పిల్లలు గణితాన్ని ముఖ్యమైనదిగా నేర్చుకుంటారు.

3) గణితం అనేది పిల్లల జీవితానుభవాలలో ఒక భాగంగా భావిస్తారు.

4) పిల్లలు అర్థవంతమైన సమస్యలను రూపొందిస్తారు మరియు సాధిస్తారు.

5) పిల్లలు అమూర్త భావనలను నిర్మాణాత్మక సంబంధాల ద్వారా అవగాహన చేసుకుంటారు.

6) పిల్లలు గణితం యొక్క మౌళిక నిర్మాణాన్ని అవగాహన చేసుకుంటారు.

7) తరగతిలో ప్రతి పిల్లవాడు నేర్చుకోగలడనే భావనను ఉపాధ్యాయుడు కలిగిఉంటాడు.

8) పిల్లలు గణితాన్ని ఇతర సబ్జెక్టులతోనూ, నిత్యజీవిత సాంకేతికతతోనూ అనుసంధానపరుస్తారు.

పై సందర్భాలను అనుసరించి, గణిత విద్యాప్రణాళికలోనూ, పాఠ్యప్రణాళికలోనూ, పాఠ్యపుస్తకాలలోనూ, బోధనాభ్యసన ప్రక్రియలనూ మరియు మూల్యాంకనా విధానాలలో మార్పులు చేయవల్సిన ఆవశ్యకత ఏర్పడింది, అందుచే ఈ కరదీపిక గణితం యొక్క స్వభావం తెలుసుకొనుటకు మాత్రమే ఉద్దేశించబడినది కాకుండా గణిత విద్యాప్రణాళికలో చోటుచేసుకున్న ఆధునిక ధోరణులను, వినూత్న మార్పులను తెలియచేసే విధంగా రూపుదిద్దబడింది.

పిల్లల అవసరాలను దృష్టియందుంచుకొని వివిధ అంశాలను విశ్లేషణ చేసిన పిదప కింది సిఫార్సులు చేయబడ్డాయి.

a) గణిత విద్య 'సంకుచిత' లక్ష్యాల నుండి 'ఉన్నత' లక్ష్యాలకు దారితీసే విధంగా ఆలోచనా విధానాలు మారాలి.

b) తరగతిలో ప్రతి విద్యార్థి బోధనాభ్యసన ప్రక్రియలలో పాలు పంచుకొనేటట్లు, సమస్యలను విజయవంతంగా సాధన చేయుటలోనూ, గణిత శాస్త్రవేత్తగా మార్పుచెందుటకు ప్రోత్సహించాలి.

c) విద్యార్థుల సామర్థ్యాలను మదింపు చేయుటలో జ్ఞానాత్మక అంశాలకు మాత్రమే పరిమితం కాకుండా గణిత విద్యా ప్రమాణాలకు అనుగుణంగా అంచనా వేసే పద్ధతులు అవలంభించాలి.

d) ఉపాధ్యాయులు అందుబాటులోగల వివిధ రకాల గణిత వనరులను వినియోగించుకొని పునర్బలం చెందాలి.

గణిత విద్యను అందించుటలో మనం ముఖ్యంగా రెండు ప్రధాన అంశాలపై దృష్టిపెట్టాలి. అది ఏమంటే "అందరు విద్యార్థులు గణితాన్ని నేర్చుకుంటారు" మరియు "అందరు విద్యార్థులు తప్పనిసరిగా గణితం నేర్చుకొనవల్సిన ఆవశ్యకత ఉన్నది". అందుచే మనం గణితాన్ని అందరు పిల్లలకు అందుబాటులోనికి తీసుకొని రావడమే కాకుండా, దానిని గుణాత్మకంగా అందించే బాధ్యత తీసుకోవాలి.

ఈ కరదీపిక తయారీలో జాతీయ స్థాయి విషయనిపుణుల సలహాలు, సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయి. వారందరికీ ఎంతో రుణపడి ఉంటాము. రాష్ట్రస్థాయిలో విద్యావిషయక నిపుణులు, సలహాదారులు, గణిత విషయ నిపుణులు, సామాజిక సంస్థలు, తరగతి గది ఉపాధ్యాయులు సిలబస్ రూపకల్పన, విద్యాప్రమాణాల స్థాయి నిర్ధారించుటలో అమూల్యమైన సేవలు అందించారు. వీరందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గణిత ఉపాధ్యాయులు, విషయనిపుణులు మరిన్ని సలహాలు, సూచనలు చేయడం ద్వారా గణిత విద్య మరింత మెరుగుపడుతుందని ఆశిస్తున్నాము.

**సంచాలకులు**

రాష్ట్ర విద్యా, పరిశోధన, శిక్షణ సంస్థ,
ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు.

# గణితం

## విద్యా ప్రణాళిక, సిలబస్ మరియు విద్యా ప్రమాణాలు

## విషయసూచిక


| | | పేజీ.సం. |
|---|---|---|
| **1.** | **గణితం – సిలబస్‌లో మార్పులు – ఆవశ్యకత** | 1 |
| **2.** | **ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం(APSCF-2011) – ముఖ్యాంశాలు** | 4 |
| | ♦ మార్గదర్శక సూత్రాలు | 6 |
| | ♦ రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధిపత్రం | 8 |
| | ♦ SCF-2011 మౌళిక సూత్రాలు | 9 |
| **3.** | **గణిత విద్యాప్రణాళిక – ఆధారపత్రంలోని కొన్ని ముఖ్యాంశాలు** | |
| | గణిత శాస్త్ర స్వభావం – విద్యార్థి అభ్యసనం | 14 |
| | ♦ పరిచయం | 14 |
| | ♦ గణితం ఎందుకు? | 14 |
| | ♦ గణితం – విద్యార్థి స్వభావం | 14 |
| | ♦ గణితం నేర్చుకోవడంలో విద్యార్థి సామర్థ్యం | 15 |
| | ♦ గణిత బోధనా లక్ష్యాలు | 15 |
| | ♦ పాఠశాల గణిత దార్శనికత | 16 |
| | ♦ అభ్యసనం పెంపుదలలో విద్యార్థి భాగస్వామ్యం | 16 |
| | ♦ గణిత అభ్యసనం – వనరులు, సామగ్రి | 18 |
| | ♦ పాఠ్యపుస్తక రచనలో దృష్టియందుంచుకొన్న మౌళికాంశాలు | 18 |
| | ♦ గణిత ఉపాధ్యాయుని పాత్ర | 19 |
| **4.** | **గణితశాస్త్ర బోధనాలక్ష్యాలు** | |
| | ♦ ఎలిమెంటరీ స్థాయిలో గణిత లక్ష్యాలు | 20 |
| | ♦ సెకండరీ స్థాయిలో గణిత లక్ష్యాలు | 20 |
| **5.** | **గణిత సిలబస్ – ప్రాథమిక స్థాయి – విద్యార్థుల సాధన ప్రమాణాలు** | |
| | a) 1 నుండి 5 తరగతుల సిలబస్ | 22 |
| | b) ప్రాథమిక స్థాయిలో విద్యాప్రమాణాల సాధనకు సూచికలు | 33 |
| | c) తరగతివారీ విద్యాప్రమాణాలు – అభ్యసన సూచికలు | 38 |
| **6.** | **గణిత సిలబస్ – ఎలిమెంటరీ స్థాయి/సెకండరీ స్థాయి – విద్యార్థుల సాధన ప్రమాణాలు** | |
| | a) 6 నుండి 10 తరగతుల సిలబస్ | 63 |
| | b) ఎలిమెంటరీ / సెకండరీ స్థాయిలో విద్యాప్రమాణాల సాధనకు – సూచికలు | 81 |
| | c) తరగతివారీ విద్యాప్రమాణాలు – అభ్యసన సూచికలు | 83 |

| | | పేజి.సం. |
|---|---|---|
| **7.** | **గణిత విద్యా ప్రణాళిక - అమలు (1, 2 తరగతులు)** | |
| a) | తరగతిగది వాతావరణం - బోధనాభ్యసన ప్రక్రియలు | 123 |
| b) | బోధనాభ్యసన సామగ్రి | 125 |
| c) | పాఠ్యపుస్తకాలు | 126 |
| d) | ఉపాధ్యాయుని సన్నద్ధత, సాధన సూచికలు | 126 |
| e) | మూల్యాంకనం | 127 |
| **8.** | **గణిత విద్యా ప్రణాళిక - అమలు (3, 4, 5 తరగతులు)** | |
| a) | తరగతిగది వాతావరణం - బోధనాభ్యసన ప్రక్రియలు | 128 |
| b) | బోధనాభ్యసన సామగ్రి | 129 |
| c) | పాఠ్యపుస్తకాలు | 130 |
| d) | ఉపాధ్యాయుని సన్నద్ధత, సాధన సూచికలు | 131 |
| e) | మూల్యాంకనం | 132 |
| **9.** | **గణిత విద్యా ప్రణాళిక - అమలు (6, 7, 8 తరగతులు)** | |
| a) | తరగతిగది వాతావరణం - బోధనాభ్యసన ప్రక్రియలు | 133 |
| b) | బోధనాభ్యసన సామగ్రి | 135 |
| c) | పాఠ్యపుస్తకాలు | 135 |
| d) | ఉపాధ్యాయుని సన్నద్ధత, సాధన సూచికలు | 136 |
| e) | మూల్యాంకనం | 136 |

| | | పేజి.సం. |
|---|---|---|
| **10.** | **గణిత విద్యా ప్రణాళిక - అమలు (9, 10 తరగతులు)** | |
| a) | తరగతిగది వాతావరణం - బోధనాభ్యసన ప్రక్రియలు | 137 |
| b) | బోధనాభ్యసన సామగ్రి | 138 |
| c) | పాఠ్యపుస్తకాలు | 139 |
| d) | ఉపాధ్యాయుని సన్నద్ధత, సాధన సూచికలు | 140 |
| e) | మూల్యాంకనం | 140 |
| **11.** | **బోధన మరియు అభ్యసన వనరులు - గణితం (సంప్రదించదగు అంతర్జాలాలు)** | 141 |
| ♦ | సాధారణ వనరులు | 142 |
| ♦ | సంఖ్యలు | 142 |
| ♦ | ఆల్‌జీబ్రా | 143 |
| ♦ | సమస్యాసాధన | 143 |
| ♦ | ఇతరములు | 144 |
| ♦ | e-పుస్తకాలు | 144 |
| **గణిత విద్య కోసం చదవవల్సిన కొన్ని ముఖ్యమైన వ్యాసాలు** | | 147 |

# I. గణితం - సిలబస్‌లో మార్పులు - ఆవశ్యకత

**పరిచయం :**

ఎప్పుడు, ఎటువంటి గణితం నేర్చుకోవాలి?

గణితం అంటే సంఖ్యలు మరియు ప్రక్రియలు మాత్రమేనా?

గణితంలో సమస్యాఃసాధన మెళుకువలు నేర్చుకుంటే సరిపోతుందా?

పై నుదహరించిన ప్రశ్నలకు సమాధానం అంత సులభం కాదని మీకు తెలుసు. ఇటువంటి ప్రశ్నలకు సమాధానం కావాలంటే, మనం సాధారణంగా తరగతి గదిలో జరిగే గణిత బోధనాభ్యసన ప్రక్రియలను నిశితంగా పరిశీలించవలసి ఉంటుంది. 3 సంవత్సరాల క్రితం వరకు మనం ఈ విషయాలను పరిశీలిస్తే గణిత అభ్యసనం అనేది "జ్ఞాపకశక్తి (మెమొరీ) ఆధారంగా జరుపబడేది గణితం నేర్చుకోవడం అంటే సూత్రాలను గుర్తుపెట్టుకోవడం, భావనలను కంఠస్థం చేయడం సమస్యాసాధనకు సంబంధించి కొన్ని మెళకువలు తెలుసుకోవడమే. ఇదే విధంగా గణిత బోధన ఎక్కువగా మూల్యాంక ధోరణిలో సాగేది. పరీక్షలలో అత్యధికంగా పొందిన మార్కులను బట్టి విద్యార్థులు గణితంలో బాగా రాణించారని, తెలివైన విద్యార్థులని భావింపబడేది. అందుచే విద్యార్థులు గణితంలో సామర్థ్యాలను సాధించడం కన్నా మార్కులు పొందే మార్గాలనే అన్వేషించేవారు. దీనివలన తెలివైన, వెనుకబడే విద్యార్థులకు కేవలం మార్కులు మాత్రమే ప్రాతిపదికగా మారింది. అయితే ఇందులో ఆశ్చర్యకరమైన విషయమేమంటే, వీరిలో చాలామంది గణితాన్ని కష్టతరమైన సబ్జెక్టుగా భావించడమే. దీనికి కారణం గణితం అనేది కొంతమందికి మాత్రమే అవగాహన అవుతుందని సమాజంలో అపోహ ఎక్కువగా ఉండడమే. ఇది చాలామందికి గణితం అంటే భయం ఏర్పడడానికి కారణం అయింది. పరీక్షలలో అత్యధికంగా పొందిన మార్కులనుబట్టి ఆయా విద్యార్థులు గణిత సామర్థ్యాలు అన్నింటిలో నిష్ణాతులు అని చెప్పడం కష్టతరం అవుతుంది.

మనం ప్రస్తుతం గణిత తరగతిలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియలను పరిశీలిస్తే, ఇది జ్ఞానాన్ని (సమాచారం) పిల్లలకు అందించే ప్రక్రియగానే కొనసాగుతున్నది. తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకంలో పొందుపర్చిన అంశాలను చెప్పి, సమస్యలను నల్లబల్లపై సాధనచేస్తే పిల్లలు నోట్ పుస్తకాలలో రాసుకోవడంగా జరుగుతున్నది. 'సమస్యను సాధించడం'లో ఉపాధ్యాయుడు సోపానాలను నల్లబల్లపై రాస్తుంటే, పిల్లలు నిశ్శబ్దంగా, శ్రద్ధగా వినడం జరుగుతుంది. తరవాత మరింత శ్రద్ధగా నోట్ పుస్తకాలలో సాధనలు రాస్తారు.

దీని నుండి "సమస్యాసాధన" సామర్థ్యం నిజంగా పిల్లలలో ఏర్పడుతుందా? అనే ప్రశ్న ఉదయిస్తుంది. పిల్లలలో పరిశీలన, ప్రశ్నించేతత్వం, అన్వేషణ, కొత్తవిషయాలను నేర్చుకోవాలనే ఆసక్తి, సంశ్లేషణాత్మక, విశ్లేషణాత్మక దృష్టి వంటి సహజసిద్ధమైన సామర్థ్యాలు ఉంటాయి. కాని తరగతి గది బోధనాభ్యసన ప్రక్రియలలో వీటికి చోటుకల్పించే సందర్భాలు అరుదుగా ఉంటున్నాయి.

ఒక వ్యక్తి తనయొక్క సహజసిద్ధమైన సామర్థ్యాలను వినియోగించుకోలేని సందర్భంలోనూ గణిత భావనలను అర్థంచేసుకోవడంలో నిర్వీర్యుడవుతాడు. ఇటువంటి సందర్భంలో గణితంలో ఏ సమస్యను సాధించాలన్నా ఉపాధ్యాయునిపైనగానీ లేదా ఇతర పెద్దవారిపైన గానీ ఆధారపడతాడు.

అందుచే, అసలు సమస్య ఎక్కడ ఉన్నది?

పాఠ్యపుస్తకాల వలననే ఈ సమస్య వస్తున్నదా?

దీనికి గణిత ఉపాధ్యాయుల వైఖరే కారణమా?

తరగతిగదిలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియలలో లోపం ఉన్నదా?

విద్యా ప్రణాళికలో ఏవైనా లోపాలున్నాయా?

అసలు, విద్యాప్రణాళిక (కరిక్యులం) అంటే ఏమిటి?

కొఠారీ కమీషన్ నివేదిక ప్రకారం “వివిధ సందర్భాలలో విద్యార్థులకు అందించే జ్ఞానం, సామర్థ్యాలను సాధించడానికి తగిన అభ్యసన అనుభవాలను కల్పించడం అనే రెండు అంశాల సమాహారమే విద్యాప్రణాళిక” అని చెప్పబడింది.

స్మిత్, స్టాన్‌లీ మరియు షోర్స్ నివేదికను అనుసరించి “విద్యాప్రణాళిక అనేది నిర్మాణాత్మకమైన సాంస్కృతిక పునరుత్పత్తి. ఇది చాలా ఎక్కువ. దీనిలో సాంఘిక బాధ్యతతో కూడి విశాలమైన భావాలతో కూడిన వైయక్తిక ఆలోచనావిధానాలు ముడిపడి ఉంటాయి”.

వీటి నుండి ‘విద్యాప్రణాళిక’ (కరిక్యులం) యొక్క అర్థాన్ని మనం కొంతవరకు అవగాహన చేసుకోవడానికి ప్రయత్నిద్దాం.

- ఇది పాఠశాలలోనూ, పాఠశాల బయట విద్యార్థులు పొందే అనుభవవాల సమాహారం.
- ఇది పిల్లలు ప్రమాణాలు ఎలా సాధించాలో చెబుతుంది.
- ఇది నిత్యజీవితంలో ఉపయోగపడుతూ, సమాజాభివృద్ధికి దోహదపడుతుంది.
- ఇది పిల్లల యొక్క సాంఘిక బాధ్యతను వాస్తవ దృక్పథంతో వివరిస్తుంది.

గణిత అభ్యసనం అంటే పాఠ్యపుస్తకంలోగల నిర్వచనాలు, సూత్రాలు తెలుసుకొని సమస్యలు సాధించడమే కాదు. గణితానికి సహజసిద్ధంగా ఒక ప్రత్యేకత ఉన్నది. గణితంలో తర్కం ఇమిడి ఉన్నది. ఈ తార్కిక ఆలోచనలతోనే గణితం అభివృద్ధి పరచబడింది అని తెలుసుకోవాలి. అందుచే గణిత తరగతిలో విద్యార్థులు సమస్యాసాధనలో తగిన కారణాలు అన్వేషించడం, సమస్యలలో ఇమిడివున్న తార్కికతను అవగాహనచేసుకోవడానికి ప్రోత్సహించాలి. వివిధ నిత్యజీవిత అనుభవాలు, సంఘటనల ఆధారంగా విద్యార్థి యొక్క ఆలోచనలకు మెరుగుదిద్దే విధంగా తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలు సహాయపడాలి. విద్యార్థులు తమ భావాలను స్వేచ్ఛగా వ్యక్తీకరించే అవకాశం కల్పించాలి. విద్యార్థి పొందిన అనుభవాల ఆధారంగా భావనలు అవగాహన చేసుకోవడానికి తగిన వాతావరణం కల్పించాలి అంతేగాని అన్ని విషయాలు ఉపాధ్యాయుడే చెప్పేవిధంగా ఉండరాదు.

గణితం అనేది శాస్త్రాలన్నింటికీ 'రాణి' వంటిది. గణిత భావాలు అనేక ఇతర విషయాల భావాలతో ముడిపడి ఉంటాయి. కానీ గణితానికి ఉన్న విలువ దృష్ట్యా ఇది ఒక స్వయం ప్రతిపత్తికలిగిన సబ్జెక్టుగా విరాజిల్లుతున్నది. కొందరు ఈ సబ్జెక్టును భౌతికశాస్త్రంతో మాత్రమే అనుసంధానిస్తారు. కాని గణిత పాఠ్యపుస్తకంలో అంశాలను మిగిలిన అన్ని సబ్జెక్టులలో ఉన్న అంశాలతోనూ అనుసంధానింపజేసుకొనేట్లు పిల్లలను ప్రోత్సహించాలి.

గణిత పాఠ్యపుస్తకాలు అపరిమితమైన సమాచారంతో నిండివుంటున్నాయి. పాఠ్యపుస్తకంలో చాలా భాగం పిల్లలు స్వయంసిద్ధంగా ఆలోచించడానికి తద్వారా భావనల అవగాహన దారితీసే విధంగా తీర్చిదిద్దబడడంలేదు. ఉపాధ్యాయులు పాఠ్యపుస్తకంలో సమాచారాన్ని వివరించడానికి, పిల్లలు ఆ సమాచారాన్ని గ్రహించడానికి మాత్రమే అవకాశం ఉంటున్నది. గణిత అభ్యసనం అంటే సిలబస్ పూర్తిచేసి, పరీక్షలకు సిద్ధం కావడంగానే కొనసాగుతున్నది. పిల్లలు పరీక్షలలో ఎక్కువ మాక్కులు పొందినప్పటికీ, ఈ మార్కులు తన నిత్యజీవతంలో సమస్యలు సాధించుకోవడానికిగాని, సమాజాభివృద్ధికి దోహదపడుతున్నాయో అనేది ప్రశ్నార్థకం. పరీక్షలలో అత్యధిక మార్కులు, ర్యాంకులు పొందిన విద్యార్థులు నిత్యజీవితంలో అదే స్థాయిలో స్థిరపడకపోవడం మనం గమనిస్తూ ఉన్నాం.

పిల్లలకు ఆటలంటే బాగా ఇష్టం. వారు సవాళ్ళను స్వీకరించడానికి ఇష్టపడతారు. కొత్తవిషయాలను ప్రత్యక్ష అనుభవాల ద్వారా తెలుసుకోవడానికి ఆసక్తి చూపుతారు. గణిత లక్ష్యాలసాధనలో ఇటువంటి అనుభవాలు, వ్యూహాలే పిల్లల మేధస్సుకు మరింత పదునుబెడతాయి. గణిత సమస్యల సాధనకొరకు గణిత సామర్థ్యాలను పిల్లలలో మెరుగుపర్చవలసి ఉన్నది. గణిత తరగతిలో ఇటువంటి సామర్థ్యాలను మెరుగుపర్చేవిధంగా బోధనాభ్యసన ప్రక్రియలు దోహదపడాలి. తద్వారా మెరుగైన సమాజాభివృద్ధికి ఇవి దారితీస్తాయి.

పై చర్చ ద్వారా, గణిత విద్యాప్రణాళికలో మార్పులు అనివార్యంగా గోచరిస్తున్నాయి. అంటే గణిత పాఠ్య పుస్తకాలు, బోధనాభ్యసన ప్రక్రియలు మరియు మూల్యాంకనంనందు మార్పులు. అందుచే జాతీయ విద్యాప్రణాళిక చట్రం (NCF-2005)ను ఎన్.సి.ఇ.ఆర్.టి. వారు విస్తృత స్థాయిలో పరిశోధనలు, చర్చాగోష్టుల ద్వారా అనేక కార్యశాలలో రూపొందించింది. జాతీయ స్థాయిలో రూపొందించిన NCF-2005లో గల విస్తృత లక్ష్యాలను దృష్టియందుంచుకొని ప్రతి రాష్ట్రంలో ఎస్.సి.ఇ.ఆర్.టి. వారు తమ రాష్ట్ర భౌగోళిక పరిస్థితులు, సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా చిన్న చిన్న మార్పులతో విద్యాప్రణాళికలు (కరిక్యులం) రూపొందించుకోవడానికి మార్గదర్శకత్వం కల్పించబడింది. దీనికి అనుగుణంగా APSCERT వారు APSCF-2011 విద్యాప్రణాళిక పరిధి పత్రాన్ని రూపొందించి ప్రతి సబ్జెక్టుకు ఆధార పత్రాలను కూడా రూపొందించారు. వీటి ఆధారంగా గణిత యొక్క స్వభావం, వివిధ గణిత బోధనా పద్ధతులు, విద్యాప్రమాణాలు, పిల్లలు గణితం నేర్చుకొనే వివిధ వ్యూహాలు, మూల్యాంకనం వంటి అంశాలు విస్తృతస్థాయిలో చర్చించి సార్వజనీనం కావించబడింది.

మనం గణిత విద్యాప్రణాళికలో చోటుచేసుకున్న విస్తృతమైన మార్పులను అంశాల వారీగా రాబోయే అధ్యాయాలలో తెలుసుకుంటాం. గణిత లక్ష్యాలు, తరగతి వారీగా సిలబస్, విద్యాప్రమాణాలు, బోధనాభ్యసన వ్యూహాలు, బోధనకు ఉపకరించే వివిధ రకాల వనరులు, బోధనాభ్యసన సామగ్రి గురించి వివరణాత్మకంగా ఈ అధ్యాయాలలో పొందుపర్చడం జరిగింది. గణిత ఉపాధ్యాయులు ఈ వినూత్నమైన వ్యూహాలను గణిత తరగతి గదులలో ఆవిష్కరించి మెరుగైన గణిత అభ్యసనానికి దోహదపడతారని ఆశిద్దాం.

# 2. రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం - 2011

చదువుకోవడం అనేది ఒకప్పుడు గౌరవాన్ని ఇనుమడింపజేసే అంశం మాత్రమే. కానీ ప్రస్తుతం అది ఒక ప్రాథమిక హక్కు. ఎలిమెంటరీ స్థాయి వరకు బడిఈడు పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడం "ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టము – 2009 (RTE-2009)" ప్రకారం ప్రాథమిక హక్కుగా మారింది. విభిన్న సంస్కృతులు, భాషా వైవిధ్యత కల్గిన మనదేశములో **అందరికీ విద్య**ను అందించడం గురించి భారతరాజ్యాంగం స్పష్టముగా పేర్కొంది.

గత ఆరు దశాబ్దాలుగా అందరికీ విద్యను అందించడానికి మనదేశంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు అమలు జరిగాయి. జరుగుతున్నాయి కూడా! అయినప్పటికీ ఇంకను సవాళ్ళు తెరముందుకు వస్తూనే ఉన్నాయి. బాల కార్మికత, గుడిబయట పిల్లలుండడం; నాణ్యతాలోపం; జవాబుదారీతనం లోపించడం; యాంత్రికమైన బోధనాభ్యసన ప్రక్రియలు, ప్రమాణాల పేరుతో అధిక సమాచార భారంతో బరువెక్కిన పాఠ్యపుస్తకాలు; ఒత్తిడి, ఆందోళన, మార్కులు, ర్యాంకులకు పరిమితమైతున్న మూల్యాంకన విధానాలు; అడుగంటుతున్న విలువలు, రోజురోజుకు వ్యాపార ధోరణి పెరుగుతూ క్రమేణా ఉన్నవారు ఒకరకమైన చదువులు, లేని వారు ఇంకొకరకమైన చదువులు పొందుతున్న విద్యా వాతావరణం, మౌళిక వసతుల కొరత మొదలగు సవాళ్ళను మనం గమనించవచ్చు. మన రాష్ట్రంలోని పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. వాటికి తోడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య తగ్గుముఖం పట్టడం, సమాచారాన్ని జ్ఞాపకముంచుకోడాన్నే జ్ఞానంగా భావించడం, గిరిజనులు, అల్పసంఖ్యాక వర్గాలు, బాలికలు మొదలగు వర్గాలు ఇతర వర్గాలతో సమానంగా విద్య పొందలేకపోవడమనే అదనపు సమస్యలు కూడా ఉన్నాయి.

ఇలాంటి పరిస్థితులను అధిగమించడానికి భారత రపభుత్వం జాతీయ స్థాయిలో జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005 (NCF - 2005) ను 'భారంలేని విద్య' (Learning without burden) అనే నివేదిక ఆధారంగా రూపొందించింది. పిల్లల చదువులు బట్టీ విధానాలకు పరిమితం కాకుండా, అర్థవంతముగా మారాలని, నేర్చుకొన్న జ్ఞానాన్ని నిత్యజీవితములో వినియోగించాలని, నేర్చుకోవడము అనేది పాఠ్య పుస్తములకే పరిమితం కారాదని, ఆందోళన, పోటీతత్వం అధిగమించేలా పరీక్షల విధానాలను సంస్కరించాలని జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005 సూచించింది.

ఈ అంశాలతోపాటు పిల్లలందరూ నాణ్యమైన విద్యను పొందడాన్ని చట్ట బద్దం చేస్తూ ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం 2009 (RTE-2009) అమలులోకి వచ్చింది. పాఠశాల విద్యలో కీలకమైన వ్యక్తులు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ నిర్మాణంపైననే నాణ్యమైన విద్య ఆధారపడి ఉంటుందని ఉపాధ్యాయ విద్యా ప్రణాళిక చట్రం – 2010ని (NCFTE-2010) జాతీయ ఉపాధ్యాయ విద్య సంస్థ (NCTE) రూపొందించింది.

భారములేని విద్య నివేదిక, జాతీయ విద్యా ప్రణాళిక చట్రం (NCF - 2005), ఉచిత నిర్బంద విద్యాహక్కు చట్టం (RTE-2009), ఉపాధ్యాయ విద్యా ప్రణాళిక చట్రం (NCFTE-2010) ప్రతిపాదనలు, మార్గదర్శకాలను పరిశీలించినప్పుడు మన రాష్ట్రములోని పాఠశాల విద్యలో సంస్కరణలు చేపటట్టం అత్యవసరమని భావించారు. ఇందుకోసం మన రాష్ట్రములో కూడా రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం – 2011 (State Curriculum frame work-2011)ను రూపొందించడానికి జాతీయస్థాయి విషయ నిపుణులు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, విశ్వవిద్యాలయాల ఆచార్యులు మొదలగు వారితో సలహా సంఘమును, స్టీరింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసింది. అట్లే వివిధ సబ్జెక్టులు, సహపాఠ్యాంశములకు చెందిన 18 అంశాలలో ప్రస్తుత పరిస్థితిని విశ్లేషించి ప్రతివాదనలతో ఆధారపత్రాలను రూపొందించడానికి ఒక్కొక్క అంశానికి ఒక్కొక్క ఫోకస్ గ్రూపును కూడా నియమించింది.

**వాటి వివరాలు:**

**1. విద్యా విషయక ఆధారపత్రాలు** (Position Papers on Subject Areas) :

1.1 భాష – భాషాబోధన – ఆధారపత్రం (Position Paper on Language and Language Teaching)

1.2 ఆంగ్లబోధన – ఆధారపత్రం (Position Paper on English Teaching)

1.3 విజ్ఞానశాస్త్ర విద్య – ఆధారపత్రం (Position Paper on Science Education)

1.4 గణిత విద్య – ఆధారపత్రం (Position Paper on Mathematics Education)

1.5 సాంఘికశాస్త్ర విద్య – ఆధారపత్రం (Position Paper on Social Science Education)

1.6 పరిసరాలు – అభ్యసనం – ఆధారపత్రం (Position Paper on Habitat and Learning)

1.7 కళావిద్య – ఆధారపత్రం (Position Paper on Art Education)

**2. వ్యవస్థాపక సంస్కరణలు** (Position Papers on Systemic Reforms) :

2.1 విద్యా లక్ష్యాలు – ఆధారపత్రం (Position Paper on Aims of Education)

2.2 వ్యవస్థాపర సంస్కరణలు – ఆధారపత్రం (Position Paper on Systemic Reforms)

2.3 ఉపాధ్యాయ విద్య – ఉపాధ్యాయ వృత్తిపర అభివృద్ధి – ఆధారపత్రం (Position Paper on Teacher Education and Teacher Professional Development)

2.4 అభ్యసనం కొరకు మూల్యాంకనం – ఆధారపత్రం (Position Paper on Assessment of Learning)

2.5 విద్యా సాంకేతికత – ఆధారపత్రం (Position Paper on Education Technology)

2.6 విద్యాప్రణాళిక – పాఠ్యపుస్తకాలు – ఆధారపత్రం (Position Paper on Curriculum and Textbooks)

**3. రాష్ట్ర సంబంధిత ముఖ్యమైన అంశాలు** (Position Papers on State concerns) :

3.1 విభిన్న వర్గాల విద్య (ఎస్.సి., ఎస్.టి., మైనార్టీ – బాలికలు – సమ్మిళిత విద్య) – ఆధారపత్రం (Position Paper on Education for Diversities - S.C, S.T, Minority, Girls, Inclusive)

3.2 ఆరోగ్య – వ్యాయామ విద్య – ఆధారపత్రం (Position Paper on Health and Physical Education)

3.3 బాల్యారంభ విద్య – ఆధారపత్రం (Position Paper on Early Childhood Education)

3.4 పని మరియు విద్య – ఆధారపత్రం (Position Paper on Work and Education)

3.5 నైతికత – విలువలు – మానవ హక్కులు – ఆధారపత్రం (Position Paper on Ethics, Values and Human Rights)

**మార్గదర్శక సూత్రములు (Guiding Principles) :**

రాష్ట్ర విద్యాప్రణాళిక చట్రం 2011నకు మూలాదారము NCF - 2005, RTE-2009 'జాతీయ విజ్ఞాన కమీషన్' ప్రతిపాదనలు. ఈ పత్రము తయారిలో ఈ కింది నివేదికలను పరిగణలోనికి తీసుకొన్నారు.

- జాతీయ విద్యా ప్రణాళిక చట్రం – 2005 (NCF - 2005)
- ఉచిత నిర్భంద విద్యాహక్కు చట్టము – 2009 (RTE-2009)
- భారత రాజ్యాంగ ప్రవేశిక మరియు 73, 74వ రాజ్యాంగ సవరణలు.
- భారత ప్రభుత్వ నివేదిక – భారములేని విద్య (GOI - Report on Learning without burden)
- ఉపాధ్యాయ విద్య జాతీయ విద్యా ప్రణాళికా చట్రం – 2010 (NCFTE-2010)
- జాతీయ విజ్ఞాన కమీషన్ ప్రతిపాదనలు (Knowledge Commission Recomendations)

**జాతీయ విద్యా ప్రణాళిక చట్రం–2005 (NCF-2005) :**

జాతీయ విద్యాప్రణాళిక చట్రం–2005 ముఖ్యోద్దేశ్యము విద్యావ్యవస్థను ఆధునీకరణంచేయడం. ఇది ప్రతిపాదించిన మార్గదర్శక సూత్రములు ఈ కింది విధముగా యున్నాయి.

- బడిబయట వాతావరణముతో విద్యార్థులు నేర్చుకొంటున్న జ్ఞానమును అనుసంధానము చేయాలి.
- బట్టీ విధానమును విడనాడి కృత్య ఆధారిత అభ్యసనమునకు మారడం.
- పాఠ్యపుస్తక కేంద్రీకరణ నుండి దూరముగా జరిగి విద్యా ప్రణాళికను మార్చి విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడం.
- మూల్యాంకన విధానమును సంస్కరించి, సులభతరము చేసి, తరగతి గది అభ్యసనతో అనుసంధానం చేయడం.
- ప్రజాస్వామ్య విధానములో విద్య అందరికీ అందుబాటులోకి తీసుకొనిరావడం.

**ఉచిత నిర్బంద విద్యకు బాలల హక్కు చట్రం–2009 (RTE-2009) :**

విద్యా వ్యవస్థలోని అపసవ్య, అశాస్త్రీయ విధానాలను చాలా సునిశితముగా విమర్శిస్తూ రావలసిన మార్పులు, చేర్పుల గురించి ప్రొఫెసర్ యశ్‌పాల్ గారు 2003 సంవత్సరములో 'భారములేని విద్య' అనే నివేదికను భారత ప్రభుత్వమునకు సమర్పించారు. NCF - 2005 సూచించిన పలు అంశాలతోపాటు సమాజములో కొంతమంది పిల్లలు బాల కార్మికులుగా ఉండడము, వారి ప్రవేశములకు నియమ నిబంధనలు అడ్డంకిగా నిలవడం వంటి అంశాలను పరిగణలోనికి తీసుకొని ప్రాథమిక హక్కుగా మారిన 'విద్య'ను పిల్లలందరూ పొందడానికి ఉద్దేశించి మన దేశములో 2009 ఆగష్టు మాసములో భారత పార్లమెంటులో చట్టాన్ని ప్రవేశ పెట్టారు. ఈ చట్టం 26 ఆగష్టు, 2009 భారత రాష్ట్రపతిచే ఆమోదం పొందింది. భారత ప్రభుత్వము ఈ చట్టమును, ఉచిత, నిర్భంద విద్యకు బాలలహక్కు చట్టం – 2009 (Right to education act - 2009) అని పేర్కొని 27 ఆగష్టు, 2009 రోజున గెజిట్ ద్వారా విడుదల చేసింది. RTE-2009 చట్టం ఏప్రియల్

1, 2010 నాటితో అమలులోకి వచ్చింది. భారతదేశ బాలలందరూ అంటే జాతి,, మత, కులాలకు అతీతముగా బడిలోచేరి నాణ్యమైన విద్యను పొందదానికి ఈ చట్టము ద్వారా ప్రాథమిక హక్కు కల్పించబడింది. నాణ్యమైన విద్య ద్వారా ఒక బాధ్యతాయుతమైన మంచి పౌరులుగా ఎదగడానికి కావలసిన జ్ఞానం, నైపుణ్యము, వైఖరులు, విలువలు, నాణ్యమైన విద్య ద్వారా వారికి అందించబడతాయి.

- పిల్లలందరూ జీవించడానికి అవసరమైన పోషకాహారం, తాగునీరు, ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన పరిసరాలు / వాతావరణము కలిగి ఉండటం.
- బద్రత, ప్రేమ పూర్వకమైన స్వేచ్ఛావాతావరణం కలిగి ఉండడం.
- పిల్లల అభివృద్ధికి తోడ్పడే పాఠ్య, సహపాఠ్య కార్యక్రమాలన్నింటిలో పాల్గొనడము.
- బాలల్లో ఉండే సహజమైన అంతర్గత శక్తులు, సామర్థ్యాలను అభివృద్ధిపరచాలి. (capabilities, abilities).
- బాలల ఆలోచనా నైపుణ్యములను అభివృద్ధిపరచాలి.
- బాలల చురుకైన భాగస్వామ్యం, చురుకైన అభ్యసన ప్రక్రియ ఉండేటట్లు చూడాలి.
- పిల్లల్ని కేంద్రముగా చేసుకొని వారికి అనువైన విధానములలో కార్యక్రమాలు, పరిశోధన, కనుగొనడం ద్వారా నేర్చుకోవాలి.
- కృత్య ఆధారిత బోధన జరగాలి.
- శిశుకేంద్రీకృత విద్య అందించాలి.
- ప్రాథమిక విద్య పూర్తి అగువరకు పిల్లలు ఎటువంటి బోర్డు పరీక్షలు ఉత్తీర్ణులు కానవసరం లేదు.
- ప్రాథమిక విద్య పూర్తి చేసిన అనంతరం విద్యార్థికి ధృవీకరణ పత్రం ఇవ్వాలి.

**భారత రాజ్యాంగ ప్రవేశిక మరియు 73, 74వ రాజ్యాంగ సవరణలు :**

- 73వ రాజ్యాంగ సవరణకీ ప్రకారము పంచాయితీ రాజ్య వ్యవస్థలో నున్న గ్రామ పంచాయితీ, తాలుకా మరియు జిల్లా పరిషత్ వంటి స్థానిక సంస్థలకు ఎక్కువ అధికారములు ఇయ్యబడ్డాయి.
- 74వ రాజ్యాంగ సవరణ ప్రకారము స్థానిక సంస్థలలో షెడ్యూల్ కులము, షెడ్యూల్ జాతులవారు (SC, ST) మరియు స్త్రీలకు అధిక ప్రాతినిధ్యము కల్పించబడింది.

**జాతీయ విజ్ఞాన కమీషన్ ప్రతిపాదనలు :**

- 73, 74వ రాజ్యాంగ సవరణను అనుసరించి గ్రామ పంచాయితీలకు ప్రాథమిక విద్యపై పూర్తి అధికారములు ఇవ్వబడ్డాయి.
- ప్రైవేటు భాగస్వామ్యములో పాఠశాలల ఏర్పాటు.
- పూర్వ ప్రాథమిక విద్య (శిశువిద్య) 0–5 సంవత్సరముల మధ్య నున్న బాలబాలికలకు విద్యనందించడములో ప్రాధాన్యత నియ్యడము.
- పాఠశాల స్థాయి విద్యా వ్యవస్థ యాజమాన్యం (School Education Department)కు బాధ్యతను కల్పించడం.

- పాఠశాల స్థాయి విద్య నాణ్యతను పెంపొందించేందుకు సరియైన వ్యవస్థను మార్గదర్శకత్వము చేసి వారికి బాధ్యతలను కల్పించడం.
- వృత్తిపరమైన నైపుణ్యములు, బాధ్యతవలన పాఠశాలలమధ్య పంపిణీ మరియు వినియోగము జరిగేటట్లు చూడడం.
- విద్యాప్రణాళిక మరియు పాఠ్యపుస్తక రచయితలతో బలమైన జట్టులను ఏర్పరచి నిరంతరం పరిశోధనలను గావించడం.
- భిన్నత్వము, సమానత్వములను గౌరవించడం.

**ఉపాధ్యాయ విద్య జాతీయ ప్రణాళికా చట్రం (NCFTE-2010) :**

ఉపాధ్యాయ విద్య జాతీయ ప్రణాళికా చట్రము ముఖ్యముగా

- పూర్వబోధనా శిక్షణ (Pre-service education) ను శక్తివంతము, సమర్థవంతం చేయడం.
- ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణలో వృత్తినైపుణ్యములను పెంపొందించడం.
- విద్యాప్రణాళిక, పాఠ్యప్రణాళిక అమలులో పరిశోధనలు జరిపి వాటిని మూల్యాంకనం చేయడం.
- ఉపాధ్యాయుల సంసిద్ధత మరియు వృత్తిపరమైన నైతిక విలువలను పెంపొందించడం.

**రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం - 2011 :**

**మన రాష్ట్ర దృక్పథం (Perspective of the State)**

- విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం పిల్లలందరినీ బాధ్యతాయుతమైన, హేతుబద్ధమైన, పౌరులుగా తయారుచేయడం.
- విద్యా ప్రణాళిక రూపకల్పనలో పిల్లల యొక్క అవసరాలు, కోరికలు కేంద్రబిందువులుగా ఉండడం.
- పిల్లలు నేర్చుకోవడంలో ఒక జ్ఞానాత్మక క్రమము ఉంటుంది. విద్యాప్రణాళికను ఈ క్రమం మరియు పిల్లల మానసికస్థాయిల ఆధారముగా రూపొందించడం.
- ఫలితముల కంటే వాటిని పొందే ప్రక్రియలను పరిపుష్టి చేయడానికి అధిక ప్రాధాన్యతనియ్యడం.
- విద్యా ప్రణాళిక అనేది గతిశీలమైనది. ఇది పాఠ్యపుస్తకాలకే పరిమితము కారాదు. ఇది పరిసరాలు, బాహ్య ప్రపంచముతో అనుసంధానమై పిల్లల, ఉపాధ్యాయుల సృజనాత్మకతను పెంచడానికి దోహదపడాలి.
- విద్యా ప్రణాళికతో పాటు, విద్యా పరిపాలన, పాఠశాలకు చెందిన అన్ని కార్యకలాపాలలో వికేంద్రీకరణను అమలుచేయడం.

**విద్యాప్రణాళికా చట్రం అంటే ఏమిటి? :**

విద్య యొక్క ప్రాథమిక ఉద్దేశ్యం పిల్లలందరినీ బాధ్యతాయుతమైన, హేతుబద్ధమైన పౌరులుగా తయారుచేయడం. విద్యా లక్ష్యాలు దీనిపై ప్రధానముగా దృష్టిసారించడం. అట్లే పిల్లలు తమ సంస్కృతి, సాంప్రదాయాలు, వారసత్వాన్ని ప్రశంసిస్తూ, సామాజిక మార్పుకు దోహదపడే వ్యక్తులుగా పిల్లలను తీర్చిదిద్దడము. అందుకొరకు పిల్లల యొక్క అవసరాలు, కోరికలు కేంద్ర

బిందువులుగా విద్యాప్రణాళిక రూపకల్పన చేయడము. విద్యా ప్రణాళికతోపాటు, విద్యా పరిపాలన, పాఠశాలకు చెందిన అన్ని కార్యకలాపములలో వికేంద్రీకరణను (decentralisation) అమలు చేయడం.

**సిలబస్ అంటే ఏమిటి?**

రాష్ట్రం నిర్దేశించిన లక్ష్యాలైన జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు మొదలైన విలువలైన వాటిని పిల్లల్లో సాధింపజేయడానికి అనుసరించాల్సిన విషయాన్ని బోధనాంశాలను పాఠ్యప్రణాళిక తెలియజేస్తుంది.

## SCF-2011 తయారిలో దశలు :

భారములేని విద్యనివేదిక, జాతీయ విద్యా ప్రణాళికా చట్రం (NCF - 2005), విద్యాహక్కు చట్టము – 2009 (RTE-2009), జాతీయ ఉపాధ్యాయ విద్య ప్రణాళికా చట్రం (NCFTE–2010) ప్రతిపాదనలు, మార్గదర్శకాలు పరిశీలించినప్పుడు మన రాష్ట్రములోని పాఠశాల విద్యలో సంస్కరణలు చేపట్టడం అత్యవసరమని భావించారు. ఇందుకోసం మన రాష్ట్రములో కూడా రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం – 2011 (SCF-2011)ను రూపొందించడానికి జాతీయస్థాయి విషయ నిపుణులు, ఉపన్యాసకులు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాల సభ్యులు, విశ్వ విద్యాలయ ఆచార్యులు మొదలగు వారిలో సలహా సంఘాన్ని, స్టీరింగ్ కమిటీని రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటుచేసింది. అట్లే వివిధ సబ్జెక్టుల సహపాఠ్య అంశాలకు చెందిన 18 అంశాలలో ప్రస్తుత పరిస్థితిని విశ్లేషించి ప్రతిపాదనలలో ఆధారపత్రాలను రూపొందించడానికి ఒక్కొక్క అంశానికి ఒక ఫోకస్ గ్రూపును కూడా నియమించింది.

## APSCF-2011 మౌలిక సూత్రాలు (Key principles)

- పిల్లలు తమకున్న సహజమైన శక్తిసామర్థ్యాల ఆధారంగా నేర్చుకునేలా ప్రధానముగా దృష్టిపెట్టడం.
- పిల్లల భాష మరియు సమాజములోని వివిధ రకాలైన జ్ఞాన వ్యవస్థలను గౌరవించడం.
- జ్ఞానాన్ని బడి బయటి జీవితముతో అనుసంధానము చేయడం.
- బట్టీ విధానాలకు స్వస్తిపలకడం.
- నేర్చుకోవడాన్ని పాఠ్యపుస్తకములకే పరిమితము కాకుండా పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం తగిన అవకాశం విద్యాప్రణాళిక కల్పించడం.
- నిరంతర సమగ్ర మూల్యాంకనం (CCE) అమలు చేయడం ద్వారా పరీక్షలను సరళీకరించడం.
- పాఠ్యప్రణాళికలోని విభిన్న అంశాలను సమ్మిళితంచేస్తూ, అర్థవంతంగా నేర్చుకోడానికి వీలుగా సామాజిక నిర్మాణాత్మక విధానాల ఆధారముగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించడం.
- పిల్లల సంస్కృతి, అనుభవాలు, స్థానిక అంశాలకు తరగతి గదిలో ప్రాధాన్యత కల్పించడం.

రాష్ట్ర దృక్పథం మరియు కీలక సూత్రాల ఆధారంగా రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం 2011 ను రూపొందించారు. ఇది కింది అంశాలలో మార్పులను చేర్పులను ప్రతిపాదించింది.

**పాఠ్యపుస్తకాలు:-**

ఇప్పటి వరకు రూపొందిన పాఠ్యపుస్తకాలు సుమారు 10 సంవత్సరాలకొకసారి మార్పులు చేర్పులకులోనైనవి. ఐతే మౌలికమైన మార్పులు నామమాత్రంగానే చోటుచేసుకున్నాయని చెప్పవచ్చు. అట్లే పాఠ్యపుస్తకాల రూపకల్పనకు ఆధారమైన విద్యాప్రణాళిక చట్రం లేదా సబ్జక్టుల వారీగా ఆధారపత్రాలుగానీ గతంలో రూపొందించలేదు. దీని వల్ల పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలు మారినవేగాని, విషయఅమరికలో, అభ్యాసాలలో వైవిధ్యత చోటుచేసుకోలేదు. అట్లే పాఠశాల విద్యకు చెందిన సబ్జక్టుల ద్వారా ఆశించే లక్ష్యాలు లేదా సబ్జక్టుల స్వభావం, పిల్లల స్వభావం వంటివి పాఠ్యపుస్తకాల రూపకల్పనలో పూర్తిగా పరిగణనలోకి తీసుకోలేదు. అట్లే పాఠ్యపుస్తకాలు ప్రమాణాల పేరుతో అధిక సమాచారంతో నిండి బరువెక్కాయి. గణితం, విజ్ఞానశాస్త్రం వంటి సబ్జక్టులలో పై తరగతులలోని అంశాలు కింది తరగతులలో చేరాయి. ఇది మానసికంగా కూడా పిల్లలకు భారమైంది. ఐతే రాష్ట్రంలో అమలుజరిగిన APPEP, DPEP వంటి కార్యక్రమాలవల్ల ప్రాథమిక తరగతుల పాఠ్యపుస్తకాలలో కొంతవరకు మార్పులు చోటుచేసుకున్నా, ఇది NCF-2005, RTE-2009, APSCF-2011 ప్రకారం మరింత సమగ్రంగా మారాల్సిన అవసరం ఉంది.

**రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం -2011 వీటిని అధిగమించి అర్థవంతమైన పాఠ్యపుస్తకాలను రూపొందించడానికి కింది ప్రతిపాదనలు చేసింది.**

- భాష, గణితం, విజ్ఞానశాస్త్రం, సాంఘికశాస్త్రం వంటి సబ్జక్టులలో పాఠ్యపుస్తకాలు రూపొందించడానికి సబ్జక్టువారీగా ఆధారపత్రాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు పిల్లల్ని ఆలోచింపచేసేలా, పిల్లలు తమకున్న సహజమైన శక్తి సామర్థ్యాలు వినియోగించి నేర్చుకోడానికి దోహదపడాలి.
- పాఠ్యపుస్తకాలు సమాచారంతో బరువెక్కకుండా, పిల్లలే సమాచారాన్ని సేకరించేలా, ఆ సమాచారాన్ని విశ్లేషించేలా, నిర్ధారణలుచేసేలా అవకాశం ఉండాలి.
- పిల్లలు జ్ఞానాన్ని నిర్మించుకోడానికి పాఠ్యపుస్తకాలు తోడ్పడాలి. ఆ జ్ఞానాన్ని నిత్యజీవితంలో వినియోగించడానికి అవకాశం ఉండాలి.
- పిల్లలు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, అదనపు అభ్యసనం కోసం సంప్రదింపు గ్రంథాలు, మ్యాగజైన్లు, పత్రికలు, సామగ్రి, సమాజ సభ్యులతో పరస్పర ప్రతిచర్యలు జరిగేలా పాఠ్యపుస్తకాలు అవకాశం కల్పించాలి.
- పాఠ్యపుస్తకాలలోని భాష సరళంగా మారాలి. నేర్చుకోడానికి భాష ఒక అవరోధంగా ఉండరాదు. బహుభాషత్వాన్ని పరిగణనలోకి తీసుకోవాలి (Multilinguality).
- పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు లింగ వివక్షకు తావివ్వరాదు. పిల్లల ఆత్మవిశ్వాసం పెంచేలా, ఆలోచింపజేసేలా, మానవ హక్కుల పట్ల స్పృహ పెంచేవిగా ఉండాలి. ఇందుకోసం ఆలోచనానైపుణ్యాలు అనగా ప్రతిస్పందించడం (Reflection), విమర్శనాత్మకంగా ఆలోచించడం (Critical thinking), బహుకోణాల్లో ఆలోచించడం (Dialectical thinking), సృజనాత్మకంగా ఆలోచించడం (Creative thinking), భావప్రసారనైపుణ్యాలు (Communication Skills) వంటివి పెంపొందించాలి.
- స్థానిక కళలు, సంస్కృతి, ఉత్పాదక కార్యకలాపాలు, స్థానిక అంశాలు మొదలగునవి పాఠ్యాంశాలుగా ఉండాలి.
- ఆయా సబ్జక్టులకు నిర్ధారించిన విద్యాప్రమాణాలు (Academic Standards), ఆశించిన అభ్యసన ఫలితాలు (Expected learning outcomes) సాధించడానికి వీలుగా అభ్యాసాలు ఉండాలి.

- కృత్యాలు, ప్రాజెక్టు పనులు, అన్వేషణలు, ప్రయోగాలు, బహువిధాలైన సమాధానాలు వచ్చే ప్రశ్నలు (Open ended questions), క్రీడలు, ఫజిల్స్ మొదలగు వాటి రూపంలో ఆలోచింపజేసే అభ్యాసాలు ఉండాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా నేర్చుకునేలా, జట్టుపనుల్లో పాల్గొనేలా, పూర్తితరగతి ద్వారా నేర్చుకునేలా అభ్యాసాలు ఉండాలి (Individual, group, whole class activities).
- పిల్లలు సహపాఠ్యాంశాలైన మానవతావిలువలు, నైతికత, కళలు, ఆరోగ్యం, పని మొదలగు అంశాలను కూడా గ్రహించడానికి వీలుగా పాఠ్యపుస్తకాలలోని పాఠ్యాంశాలు మరియు అభ్యాసాలు ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు కింది తరగతులకు చెందిన కనీస సామర్థ్యాల పునశ్చరణకు అవకాశం కల్పిస్తూనే, తరగతి సామర్థ్యాలు సాధించడానికి మరియు పై తరగతులకు చెందిన అంశాలకు అనుసంధానించేలా ఉండాలి.
- పాఠ్యపుస్తకాలు ఆకర్షణీయంగా, అందంగా ఉండాలి. నాణ్యమైన పేపరు, ముద్రణ, చిత్రాలతో కూడి ఉండాలి.

**బోధనాభ్యసన ప్రక్రియలు (Teaching Learning Processes) :**

బట్టీపట్టడం, వల్లెవేయడం, పుస్తకాలలోని, గైడ్లు, ప్రశ్నల బ్యాంకులలోని అంశాలను ఎత్తిరాయడం, లేదా యాంత్రికంగా చదవడం వంటి యాంత్రికమైన విధానాలకు బదులు బోధనాభ్యసన ప్రక్రియలు పిల్లలు అర్థవంతంగా నేర్చుకోడానికి దోహదపడాలి. ఇందుకోసం APSCF 2011 కింది ప్రతిపాదనలు చేసింది.

- పరస్పర ప్రతిచర్యలు (Interactions), స్వీయవ్యక్తీకరణ (Self Expression), ప్రశ్నించడం (Questioning) వంటివి బోధనాభ్యసన ప్రక్రియలలో కీలకం కావాలి.
- ప్రయోగాలు, అన్వేషణలు, కృత్యాలు, ప్రాజెక్టు పనులు, క్రీడలు మొదలగునవి బోధనాభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం కావాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలంటే ఉపాధ్యాయులు వివరించడం లేదా చదివి విన్పించడం కాదు. ఉపాధ్యాయులు పిల్లలు నేర్చుకోడాన్ని ప్రేరేపించేలా, పాల్గొనేలా చేయాలి. అవసరమగు సామగ్రిని ఉపయోగించాలి. అందుబాటులో ఉంచాలి. అభ్యసన వాతావరణాన్ని కల్పించాలి.
- పిల్లలు వ్యక్తిగతంగా, తోటివారితో, ఉపాధ్యాయుల ద్వారా, సామాగ్రి ద్వారా అభ్యసించేలా బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ ఉండాలి. పిల్లల అభ్యసన సమయం పూర్తిగా సద్వినియోగం కావాలి.
- పిల్లలందరు తమ ఇంటి భాషలో నేర్చుకోడానికి అనువైన ఏర్పాట్లు / వాతావరణం ఉండాలి. ఉపాధ్యాయులు పిల్లల భాషను వినియోగించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ పిల్లల అనుభవాలు, పూర్వజ్ఞానం ఆధారంగా ప్రారంభంకావాలి.
- స్థానిక కళలు, ఉత్పాదక అంశాలు, శ్రమజీవుల అనుభవాలను బోధనాభ్యసన ప్రక్రియల్లో వనరులుగా ఉపయోగించాలి.

**మూల్యాంకనం - పరీక్షలు:-**

పిల్లల్ని అంచనా వేయడానికి ఇప్పటి వరకు కేవలం పరీక్షల పైనే ఆధారపడుతున్నాం. పరీక్షలు కూడా పిల్లల్ని అంచనావేయడానికి బదులుగా పిల్లల్ని దోషులుగా చూపడానికి, న్యూనతకు గురయ్యేలా చేయడానికి, ఒత్తిడి, ఆందోళనను పెంచడానికి తోడ్పడుతున్నాయి. ఒకరకంగా పరీక్షలే విద్యా వ్యవస్థను శాసిస్తున్నాయని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో రాష్ట్ర విద్యా ప్రణాళిక పరిధి పత్రం-2011 కింది ప్రతిపాదనలను చేసింది.

- మూల్యాంకనం మరియు పరీక్షలు పిల్లల్ని కేవలం అంచనావేయడానికి పరిమితం కాకుండా, పిల్లలు నేర్చుకోడానికి దోహదపడాలి. (Assessment for Learning)
- RTE-2009 సూచించిన విధంగా మూల్యాంకనాన్ని నిరంతరం సమగ్రంగా నిర్వహించడం. (Continuous and Comprehensive Evaluation - CCE)
- పిల్లలను అంచనావేయడానికి కేవలం పరీక్షలకే పరిమితం కాకుండా ప్రాజెక్టు పనులు, అసైన్‌మెంట్లు, పోర్టుపోలియోలు, సెమినార్లు, ప్రదర్శనలు, అనెక్‌డోట్స్, పరిశీలనలు వంటివాటిని కూడా వినియోగించడం. ఈ అంశాలకు సంవత్సరాంత పరీక్షలలో తగు భారత్వాన్ని కేటాయించడం.
- ఇందుకోసం మూల్యాంకనాన్ని బోధనభ్యసన ప్రక్రియల్లో అంతర్భాగం చేయడం.
- పరీక్షలలోని ప్రశ్నల స్వభావాన్ని మార్చడం. బట్టీని ప్రేరేపించే ప్రశ్నలు, పాఠ్యపుస్తక సమాచారానికే పరిమితమయ్యే ప్రశ్నల స్థానంలో పిల్లలు సొంతంగా ఆలోచించి రాయడానికి, తమ అనుభవాలను వ్యక్తపరచడానికి, బహు విధాలైన సమాధానాలు రావడానికి (Open Ended Questions), నిత్యజీవితంతో అన్వయించడానికి (Application Oriented) వీలుగా ఆలోచింపచేసే ప్రశ్నలు ఉండడం.
- పిల్లలు తాము పొందిన జ్ఞానాన్ని ఏమేరకు వినియోగించగలరో అంచనావేయడానికి మూల్యాంకనం తోడ్పడడం.
- పిల్లలు తమను తాము స్వీయ మూల్యాంకనం చేసుకోవడం, తల్లిదండ్రులు కూడా తమ పిల్లల ప్రగతిని స్వయంగా పరీక్షించుకోడానికి వీలుగా పారదర్శక, బహిరంగ మూల్యాంకన విధానాలను అమలు పర్చడం.
- బోర్డు పరీక్షల్లో కూడా పాఠశాలలో నిర్వహించిన నిరంతర, సమగ్ర మూల్యాంకన అంశాలకు తగిన భారత్వాన్ని కేటాయించడం.
- బోర్డు పరీక్షల జవాబుపత్రాలను కోరినప్పుడు తల్లిదండ్రులకు అందచేయడం. పునర్ మూల్యాంకనం చేయడం.
- సహపాఠ్య అంశాలైన వైఖరులు, విలువలు, పని, ఆరోగ్యం, ఆటలు మొదలగువాటిని కూడా మూల్యాంకనం చేయడం.

**వ్యవస్థాపరమైన సంస్కరణలు (Systemic Reforms):**

రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం 2011 ను అమలుపరచడానికి పైన తెల్పిన అంశాలలోని మార్పు చేర్పులతోపాటు కింద తెల్పిన వ్యవస్థాపరమైన సంస్కరణలను కూడా ప్రతిపాదించింది.

- పరిపాలన మరియు పాఠశాల నిర్వహణలో వికేంద్రీకరణ కోసం పంచాయితీ రాజ్ సంస్థలను భాగస్వాములను చేయడం.

- పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడి అధీనంలో పనిచేసేలా ECE కేంద్రాలను ఏర్పాటుచేయడం. పిల్లల సంరక్షణ, ఆరోగ్య బాధ్యతలను ICDS శాఖ, విద్యాబాధ్యతలు విద్యాశాఖవారు స్వీకరించడం.
- RTE 2009 సూచించిన విధంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతులు, ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టడం.
- అట్లే పిల్లల తల్లిదండ్రులతో పాఠశాల యాజమాన్య కమిటీలను ఏర్పరచి, పాఠశాల నిర్వహణలో వారిని భాగస్వాములను చేయడం.
- ప్రణాళిక, నిర్వహణ, మానిటరింగ్, నిధుల వినియోగం మొదలగు అన్ని అంశాలలో వికేంద్రీకరణ విధానాలను అమలుపర్చడం.
- ఉపాధ్యాయ విద్యతోపాటు, ఉపాధ్యాయ సహాయ, సహకార వ్యవస్థలను బలోపేతం చేయడం.
- పాఠశాల విద్యకు చెందిన వివిధ సంస్థలు (School, School Complex, Mandal Resource Centre, DIET, SCERT) మరియు వ్యక్తులకు పనితీరు సూచికలు (Performance Indicators) రూపొందించి అమలుజరపడం ద్వారా జవాబుదారీతనం పెంచడం.
- ఉపాధ్యాయ విద్య ప్రణాళిక చట్రాన్ని రూపొందించి అమలుపర్చడం, ఉపాధ్యాయ విద్యలో సంస్కరణలు చేపట్టడం.
- పిల్లల్లో మానవత విలువలు, ఉన్నత వైఖరులను పెంపొందించడానికి తరగతివారీగా పిల్లలకోసం ప్రత్యేక వాచకాలను రూపొందించడం.
- పాఠశాలల్లో మౌలిక వసతులతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తేవడం.

సమాజం సర్వతోముఖాభివృద్ధి సాధించాలంటే ఆ సమాజం విద్యారంగంలో సంపూర్ణ అభివృద్ధిని సాధించాలి. ఇందుకు పునాది పాఠశాలవిద్య. పాఠశాల విద్యను సంస్కరించి, పిల్లలను సమాజాభివృద్ధికి తోడ్పడే వ్యక్తులుగా, హేతుబద్ధమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి అవసరమైన నైపుణ్యాలు, విలువలు, వైఖరులు పెంపొందించడానికి రాష్ట్ర విద్యాప్రణాళిక పరిధి పత్రం 2011 దిశానిర్దేశం చేస్తుంది. ఇందుకోసం రూపొందించిన ఆధారపత్రాలద్వారా ఆయా సబ్జెక్టులు మరియు అంశాలలో ప్రతిపాదనలు చేశారు. వీటిని అమలుపరచడానికి వ్యవస్థాపర సంస్కరణలను చేపడతారు. ఇందుకోసం అన్నివర్గాల ప్రజలు, విద్యావేత్తలు, ఉపాధ్యాయసంఘాలు, ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సంఘాలు మొదలగు వారి నుండి సలహాలు సూచనలు స్వీకరించి అవసరమైన మార్పులు చేర్పులు చేపడతారు. తద్వారా రాష్ట్రం విద్యారంగంలో అభివృద్ధిని సాధించి, అగ్రగామిగా నిలపడానికి ప్రయత్నం చేద్దాం.

***జాతీయ విద్యా ప్రణాళికా చట్రం 2005- మౌలిక సూత్రాలు:***

- **బడిబయట జీవనానికి జ్ఞానాన్ని అనుసంధానం చేయాలి.**
- ***బట్టీ పద్ధతుల నుండి అభ్యసనను దూరం చేయడం.***
- ***పాఠ్యపుస్తక కేంద్రంగా కాకుండా, పిల్లల్లో సమగ్ర వికాసానికి పాఠ్యప్రణాళికను పరిపుష్టం చేయడం.***
- ***పరీక్షలను మరింత సరళం చేసి తరగతి గది జీవనానికి అనుసంధానం చేయడం.***
- ***దేశ ప్రజాస్వామిక నియమాలకు లోబడి పిల్లల ఆసక్తులు, అభిప్రాయ అభినివేశాలను అభివృద్ధి పరచడం.***

* * *

# 3. గణిత విద్యాప్రణాళిక - ఆధారపత్రంలోని కొన్ని ముఖ్యాంశాలు

**గణితశాస్త్ర స్వభావము – విద్యార్థి అభ్యసనము :**

**పరిచయం**

నిజ జీవితము నుండి అమూర్త భావనలను రాబట్టగలిగే మానవ మేథస్సు సామర్థ్య ఫలితముగా గణితము ఆవిర్భవించింది. ఈ రకముగా ఆవిర్భవించిన 'గణన' అనే భావన తీసుకొన్నట్లయితే, మనం లెక్కించే సంఖ్యలకు, వస్తువులకు ఏవిధమైన సంబంధమూ ఉండదు. గణితము, కేవలం అమూర్త భావనలకే పరిమితమైనదికాదు. అది ఈ అమూర్త భావనలనుపయోగించి మరికొన్ని అమూర్త భావనలను రూపొందిస్తుంది. ఉదాహరణకు సరిసంఖ్యలు, బేసిసంఖ్యలు, ప్రధాన సంఖ్యలు మొదలగు అమూర్త భావనలన్నీ 'సంఖ్యా' భావన నుండి జనించినవే. ఈ విధముగా గణితం మానవుని అనుభవాల నుండి, రూపొందినా, దాని పెరుగుదల, పురోభివృద్ధి మాత్రం వాటిపై ఆధారపడదు. అది మానవ మూధస్సు యొక్క తార్కిక జ్ఞానము, సృజనాత్మకతల మీద మాత్రమే ఆధారపడుతుంది.

**గణితము ఎందుకు?**

మానవ, మేధస్సు వ్యక్తీకరణగా, గణితము మనిషిలోని క్రియాశీల సంకల్పం, లోతైన చింతన, పరిపూర్ణ గణిత సౌందర్య సాధనాభిలాషను ప్రతిబింబిస్తుంది. గణితమునకు మూలాధారం తర్కం మరియు ఇంట్యూషన్, విశ్లేషణ మరియు సంశ్లేషణ, సాధారణం మరియు ప్రత్యేకం. నిత్యజీవితములో గణితము మన చట్టూ ఉన్నా మనం దాన్ని పెద్దగా గమనించం. ప్రతి వ్యక్తికి లెక్కపెట్టడానికి, వరుస క్రమములో పెట్టడానికి, వస్తువులు కొనుగోలు చేయడానికి, రాయితి, వడ్డీ పన్ను మొదలయిన వాటికీ గణితము అవసరం. ఇంకా ఉన్నతమైన గణితం సాంకేతిక శాస్త్ర అభివృద్ధికి అవసరం. వీథిలో వస్తువులు అమ్ముకొనేవాళ్ళు, వడ్రంగులు, తాపిపనివారు మొదలైనవారు ఏమాత్రము పాఠశాల విద్యలేకున్నా తమ పనిలో ఎంతో గణితాన్ని వాడతారు – వీరు ఈ పనులు చేయడానికై తయారుచేసుకొన్న సాధనాక్రమానికి (algorithm) వైశాల్యం, సంఖ్యలకు సంబంధించిన గణనలు మాత్రమే కాక అంతరాళం (space)కు సంబంధించిన గణలు కూడా అవసరమవుతాయి.

**గణితము Vs పిల్లల స్వభావము :**

పాఠశాలలకు వచ్చే పిల్లలు ఖాళీ పలకల వంటివారు కాదు. వర్గీకరించడం, సరిపోల్చడం, అంచనావెయ్యడం, విశ్లేషించడం, పటాలు గీయడం, సాధారణీకరించడం వంటి అనేక సహజాత గణిత సామర్థ్యాలు వారిలో ఉన్నాయి. వారికి పరిచయము ఉన్న ఎక్కువ – తక్కువ, దూరం – దగ్గర, పెద్ద – చిన్న, లోపల – బయట, పొడుగు – పొట్టి, బరువు – తేలిక మొదలైన భావనలనుపయోగించి పాఠశాలల్లో గణిత శాస్త్రమును బోధించాలి. పిల్లలు పాఠశాలలోని గణితాన్ని తమ నిత్యజీవితానికి అన్వయించుకోవాలని కోరుకుంటారు. అందుచేత, బోధనాభ్యసన సామాగ్రి లేదా బోధనాభ్యసన ప్రక్రియలను రూపొందించడంలో, పిల్లల నిజజీవిత అనుభవాలను దృష్టిలో ఉంచుకోవాలి. పట్టణ ప్రాంతాల్లో చాలా మంది బీదపిల్లలు అనేక ఆర్థిక లావాదేవీలలో

పాల్గొంటారు. కాని ఏ పాఠశాల విద్యా ప్రణాళిక ఇటువంటి వీధి గణితానికి చోటు కల్పించదు. పిల్లలకు ఉండే ఈ మూర్త అనుభవాల నుండి గణితాన్ని మొదలుపెట్టి అమూర్త భావనలకు నెమ్మదిగా సాగేట్లు గణితపరంగా ఆలోచింపజేయాలి. ఒకే సమాధానాన్నిచ్చే ప్రశ్నల గురించే గణితంలో ఎక్కువ ప్రయత్నాలు జరుగుతుంటాయి. సమస్యా పరిష్కారంలో పిల్లలు విభిన్న పద్ధతులు / మార్గాలను ఉపయోగించి సమాధానాన్ని రాబట్టేందుకు వారిని ప్రోత్సహించాలి. ఒకటికన్నా ఎక్కువ విధానాలు కనిపెట్టేలా వారిని ఉత్సాహపరచాలి. పిల్లలందరూ గణితం నేర్చుకోగలరు. నేర్చుకోవడంలో పిల్లలందరూ సహజమైన కుతూహలం కల్గి ఉంటారు. అందువల్లనే వారు తమ చుట్టూ జరిగే విషయాలను 'ఎలా జరుగుతాయి?' 'ఎందుకు జరుగుతాయి'? అని ప్రశ్నిస్తారు. పిల్లలు అనేక విధానాలలో అంటే అనుభవం, ఏమైనా తయారుచేయడం లేదా వాడడం, ప్రయోగాలు చేయడం, చదవడం, చర్చించడం, ప్రశ్నించడం, రాత, వాక్కి కదలికల ద్వారా భావ వ్యక్తీకరణ చేయడం మొదలైన వాటి ద్వారా నేర్చుకొంటారు.

**శిశువు స్వభావము – గణిత సాధనా సామర్థ్యం :**

- పిల్లలందరూ గణితం నేర్చుకోగలిగే సామర్థ్యం కల్గి ఉన్నారు.
- పిల్లలందరూ సహజమైన కుతూహలం కల్గి ఉంటారు. ఎలా జరుగుతాయి? ఎందుకు జరుగుతాయి? అని ప్రశ్నిస్తారు.
- పిల్లలు చదవడం, చేయడం, చర్చించడం, ప్రశ్నించడం, పరిశీలించడం, అభ్యసించడం, చిక్కుప్రశ్నలతో ఆడటం, ఆలోచించడం, ప్రతిస్పందించడం మొదలైన వాటి ద్వారా నేర్చుకొంటారు.
- పిల్లలు స్వయంగా నేర్చుకోవడమేకాక ఇతర పిల్లలతో కృత్యాలలో పాల్గొనడం ద్వారా (interactions) కూడా నేర్చుకొంటారు.
- పిల్లలు పాఠశాలలోని గణితమును తమ నిత్యజీవితమునకు అన్వయించుకోవాలని కోరుకొంటారు.

**గణిత బోధనా లక్ష్యాలు :**

కొంత మంది గణితము యొక్క విలువను. అది వారి నిత్యజీవితములో ఎంత ఉపయోగపడుతుందో దాన్నిబట్టి లెక్కిస్తారు. ఇంకొందరు దానిని తమ ఆలోచనా సామర్థ్యాన్ని పెంచే ఉపకరణముగా భావిస్తారు. మరికొందరు దాని అందాన్ని ఆస్వాదించడానికై అభ్యసిస్తారు. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని ఈ కింది లక్ష్యాలను నిర్దేశించారు.

- విద్యార్థులు, విద్యా ప్రణాళికలోని సంఖ్య, అంతరాళములకు సంబంధించిన అంశముల గురించి అవగాహన మరియు నైపుణ్యం పొందాలి.
- విద్యార్థులు గణిత పరముగా చింతన చేయగలగాలి.
- విద్యార్థులు తాము ఊహించిన విషయాలనుంచి తార్కిక నిర్ణయాల వరకు అన్వేషణ కొనసాగించాలి.
- విద్యార్థులు అమూర్త భావనలను అర్థంచేసుకొని వాటిని సమర్థవంతముగా వాడగలగాలి.
- విద్యార్థులు దిగువ నుదహరించిన సమస్యా సాధన సామర్థ్యాలను పెంపొందించుకోవాలి.
    - సమస్యను అర్థంచేసుకోండం / సమస్యకు సంబంధించిన వివరాలను వివరముగా పొందుపరచడం.

- ఫలితములను విశ్లేషించి వివరించడం.
- ఫలితాలను దృగ్విషయాలకు / సమస్యలకు అన్వయించడం లేదా సాధారణీకరణం చేయడం.

♦ సమస్యా సాధనకు వైవిధ్యమైన యుక్తి / తంత్రములను రూపొందించుకోగల్గడం.

♦ విద్యార్థులు గణితమును అర్థవంతముగా ఉపయోగించగలిగే విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి.

**గణితశాస్త్రం – దార్శనికత :**

♦ పిల్లలు, గణితమంటే భయం పోయి మక్కువతో ఆనందిస్తూ గణితమును అభ్యసిస్తారు.

♦ పిల్లలు గణితమనేది సూత్రాల, యాంత్రిక పద్ధతులకన్నా చాలా గొప్పదని తెలుసుకొంటారు.

♦ పిల్లలు గణితమును, భావవ్యక్తీకరణ సాధనముగాను, మాట్లాడుకోవడానికి, చర్చించుకోవడానికి కలిసి పనిచేయడానికి ఉపయోగించే ఒక గొప్ప విషయంగానూ చూస్తారు.

♦ పిల్లలు అర్థవంతమైన సమస్యలు రూపొందిస్తారు మరియు సాధనలు కనుక్కొంటారు.

♦ పిల్లలు గణితములో సంబంధాలు కనుక్కోవడానికి, అంతర్గత నిర్మాణాలు తెలుసుకోవటానికి కార్యాకరణ విచారణఖు, ఒక ప్రవచన సత్యా సత్య విలువలు నిర్ధారించడానికి అమూర్త భావనలను ఉపయోగిస్తారు.

**అభ్యసనం పెంపుదలలో విద్యార్థి భాగస్వామ్యం :**

గణితం మన నిత్య జీవితంలో ఒక భాగంగా ఉండడం మనకు అనుభవమే, క్రికెటు లేదా ఏవైన ఆటలు ఆడేటప్పుడు పిల్లలు వేర్వేరు సందర్భాలలో వేర్వేరు నియమనిబంధనలు పాటిస్తారు. ఒకరు చెప్పింది మరొకరు తప్పని, ఒప్పని సరియైన కారణాలు, నియమాలు, నిబంధనలనూ తెలుపుతూ వాదిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో బాలికలు తమ ఇళ్ళముందర రేఖలు, వక్రరేఖలు, త్రిభుజాలు మరియు సంవృత వక్రాలు ఉపయోగించి ముగ్గుపెడతారు – దుకాణాల్లో ఏదైన కొనేటప్పుడు పిల్లలు, అంచనావేయడం, సమస్యను సాధించడం, రమారమి విలువను లెక్కించడం (Approximation), కారణాలు చెప్పడం (Reasoning) వంటి గణిత నైపుణ్యాలను తమకు తెలియకుండానే వాడతారు. పిల్లల యొక్క ఈ అనుభవాలను ఆసరాగా చేసుకొని వారి ఆలోచనలను 'గణితీకరించడం' (Mathematisation) అతి ముఖ్యమైన విషయం.

ఒక్కోసారి, బడికి ఎప్పుడూ వెళ్ళని పిల్లలు కూడా మనో గణిత పద్ధతులను (mental mathematics) ఉపయోగించడం గమనిస్తాం. దీనికి కారణం వారి తల్లిదండ్రులు తాపీపనివారో, పైపు పనులు చేసేవారో, జోళ్ళు కుట్టేవారో లేదా దర్జీపనివారో అయి ఉండడం వల్ల ఇంటిలో ఒక రకమైన గణిత అభ్యసనానికి వీలు కల్పించే వాతావరణం ఉండడమే. ఉదాహరణకు ఒక తాపీ మేస్త్రీ, ఏవిధమైన సాంప్రదాయ గణితం అభ్యసించకుండానే, ఒక నుయ్యి (well) తవ్వటం లేదా ఒక గోడ కట్టడం చేస్తాడు.

ఈ విధమైన జానపద సమస్యాసాధన క్రమాలలో (Folk algorithams) కేవలం మనోగణిత పద్ధతులు కాకుండా కొలతలు, అంశాలు, వివిధ ఆకారాలు, పరిమాణాలు, సౌందర్య జ్ఞానం కూడా ఉంటాయి. బడిలోపలి గణితం, బడి బయటి గణితంల మధ్య ఉండే ఈ రకమైన అనుసంధానాలు పిల్లలు అన్వేషించి తెలుసుకొనేలా చేస్తే వారిలో సహజ సిద్ధ గణితీకరణ పద్ధతి (natural mathematation process) వేళ్ళూనుతుంది. సమస్యాసాధన, స్వీయ అన్వేషణ, అంచనా, రమారమి విలువ పొందడం, ఆవర్తన క్రమాలు, ఊహా చిత్రాలు వేయగల్గడం, సరియైన గుర్తులు అక్షరాలు

వాడుతూ సమస్యను లేదా సాధనను చెప్పడం (representation), తార్కిక విచారణ, ఋజువుచేయడం, అనుసంధానాలు ఏర్పరచడం, వ్యక్తపరచడం వంటి నైపుణ్యాలకు గణిత పద్ధతులకు వీలుకల్పించే అభ్యసనావాతావరణం తరగతి గదిలో ఉండాలి.

దీనికి కింద ఉదహరించిన కృత్యాలు ఉపయోగపడుతూ గణితాభ్యసనం సమర్ధవంతంగా జరిగేలా చేస్తాయి.

1. సమస్యను రూపొందించటం, సాధించటం – నిజ జీవితంలోని సమస్యలను కూడా విద్యార్థి సమూహాల్లో విశ్లేషించవచ్చు. ఆ చర్చ ఫలితంగా మరికొన్ని ఆలోచనలు / సాధనలు వచ్చే అవకాశం ఉంది.
2. గణితంలో సమస్యా సాధనా క్రమాలు (Algorithms in mathematics) కనుగొనడం – వాటిని పరీక్షించి సరిచూడటం – ఒకటికన్న ఎక్కువ సాధనాలను కనుగొనడం.
3. పరికల్పనలు (conjuctures) చేయడం, వాటిని నిరూపించడానికి అవసరమైన వాదనలను సిద్ధం చేయటం, వాటిని పరీక్షించి సాధారణీకరణచేసి, ఫలితాలను సరిచూడటం.
4. గణితంలో క్విజ్‌లు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సమస్యా సాధనపై మక్కువ కలిగేలా చేయవచ్చు. ఈ క్విజ్‌లు పాఠశాలకు పరిమితం చేయవచ్చు. లేదా చుట్టుపక్కల ఉన్న అనేక పాఠశాలల మధ్య పోటీగా నిర్వహించవచ్చు. ఇందులో ప్రశ్నలు గణిత పాఠ్య ప్రణాళికలోవి అయిఉండాలి.
5. విద్యార్థులు వారి ఆలోచనలను / ఉపాయాలను గాని లేదా ఏదయినా ఒక విషయంపై ఉపన్యాసాలను కానీ మిగతా విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలోపంచుకోవడానికి అవకాశాలు కల్పించాలి. దానికోసం అంశాల పాఠ్యప్రణాళిక నుండి గాని విజ్ఞానశాస్త్రం లేదా దానిలో గణితం అనువర్తనాలు (applications) నుండి గాని తీసుకోవచ్చు.
6. గణిత సంఘాలను (clubs) ఏర్పరచడం ద్వారా పాఠశాలలో ఉత్తేజకరమైన గణిత వాతావరణం కల్పించవచ్చు.
7. అనేక గణిత చిక్కు ప్రశ్నలు (puzzles), సమస్యల సమీకరణ, గణిత సంఘాల నిర్వహణ, పాఠశాలలో లేదా తరగతి గదిలో సమస్యల స్థలం (problem corner) ఏర్పాటు మొదలగువాటిని నిర్వహించాలి.
8. విద్యార్థులు గణితంలోని అమూర్త భావనలను బాగా అర్థం చేసుకోడానికి దోహదపడే గోళం, ఘనం, శంకువు వంటి జ్యామితీయ ఆకారాల నమూనాలు; కుతూహలాన్ని కలిగించే వక్రరేఖల ఛార్టులు; గణిత శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు; గణిత సాఫ్ట్‌వేర్ ఉన్న కంప్యూటర్లు, పోస్టర్లు, ఛార్టులు, సిద్ధాంతాలను నిరూపించడానికి ఉపయోగపడే బోధనాభ్యసన సామగ్రి వంటి వాటితో ఒక గణిత ప్రయోగశాలను సమకూర్చాలి. ఇవి తరగతిలో గనిత బోధనకు నిర్మాణాత్మక ఊతమివ్వాలి.
9. గణిత సంబంధమైన చిత్రాలు, ఫోటోలు, నమూనాలు మొదలైన వాటిని గుళ్ళు, మసీదులు, చర్చిలు, గోడ అలంకరణలు (ముఖ్యంగా పండుగలప్పుడు) నుండి విద్యార్థులు సేకరించేటట్టుగా తద్వారా 'అన్వేషణ'ను అభివృద్ధి పరిచేటట్టుగా గణిత ప్రాజెక్టు పనులు ఉండాలి.
10. గణిత శాస్త్రజ్ఞుల జీవిత విశేషాలు, వారు చేసిన ఆవిష్కరణలు మొదలైనవి చెప్పడం ద్వారా గణిత బోధనను రసవత్తరంగా మలచవచ్చు. అలాగే గణితం పరిణామం చెందిన క్రమాన్ని (evolution of mathematics) చరిత్రలోని ముఖ్య ఘట్టాలకు అన్వయిస్తూ అనేక గణిత భావనలు ఎలా వృద్ధి చెందాయో వివరించడం వల్ల విద్యార్థులు ఉత్తేజితులై గణితం నేర్చుకోడానికి మక్కువ చూపుతారు. దీనికై దృశ్య, శ్రవణ పరికరాలను ఉపయోగించినప్పుడు విద్యార్థుల్లో నిద్రాణమై ఉన్న సృజనాత్మకత వెలికి వస్తుంది. విద్యార్థులు వీటిని లఘు నాటిక (skil)గా కూడా ప్రదర్శించవచ్చు.

**బోధనాభ్యసన వనరులు – సామగ్రి :**

బోధనాభ్యసన ప్రక్రియల్లో పాఠ్యపుస్తకములు, బోధనాభ్యసన సామగ్రి, గణితపేటిక, ఇన్ఫర్మేషన్ మరియు కమ్యూనికేషన్ టెక్నాలజీ (ICT), దృశ్య శ్రవణ ఉపకరణాలు, వర్కుషాపుల వంటివి చాలా ఉపయోగపడుతాయి.

- ఉపాధ్యాయునికి మరియు విద్యార్థికి పాఠ్య పుస్తకము ముఖ్యమైన వనరు. ఉపాధ్యాయుడు పాఠ్య పుస్తకాన్ని తాము బోధించే పాఠాలకు సంబంధించిన ప్రణాళికలు తయారు చేసుకోవడానికి బోధించవలసిన గణిత భావనలు, పద్ధతులు తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు' పిల్లలు పాఠ్యపుస్తకాన్ని భావనలు మరియు పద్ధతులు తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు.
- గణిత భావనలను బాగా అర్థం చేసుకోవడానికి, వాటిని వేర్వేరు రూపాల్లో వాడటానికి వీలు కల్పించడానికి విద్యార్థులకు అభ్యాస పుస్తకం (work book), ఉపాధ్యాయులకు కరదీపిక (hand book) అందుబాటులోకి తేవాలి.
- బులిటెన్ బోర్డు, జియోబోర్డు, గణితపేటిక (Mathematical Kit) వంటి అనేక దృశ్యశ్రవణ బోధనోపకరణాలు వాటి ఉపాధ్యాయులు గణిత జ్ఞానాన్ని విద్యార్థులకందేలా చూడాలి.

**పాఠ్యపుస్తక రచనలో గుర్తుంచుకోవలసిన విషయాలు :**

- పిల్లలకు నిజ జీవితములో ఎదురయ్యే అనుభవాలను ప్రతిబింబిస్తూ వాటి ఆధారముగా గణిత బోధనలను విశదీకరిస్తూ పాఠ్య పుస్తకాలు రచించాలి.
- పాఠ్యపుస్తకము కూర్పు చక్కగా ఉండి చూడగానే ఆకట్టుకొనేలా ఉండాలి.
- పిల్లల ఒక గణిత భావనను గురించి తాము ఇంతకు ముందు నేర్చుకొన్న దానికి అనుసంధానము చేస్తూ ఆ భావనను కొనసాగిస్తూ పాఠ్యపుస్తక రచన చేయాలి.
- పాఠ్య పుస్తకములలో వాడే భాస, శైలి విద్యార్థులకు సులభముగా అర్థమయ్యేలా సరళముగా ఉండాలి. సాధ్యమయినంత వరకు పాఠ్యపుస్తకం విద్యార్థి స్వీయ అభ్యసనము చేయడానికి ఉపయోగపడేలా ఉండాలి.
- వీలున్న చోట, గణిత సమస్యలకు, ఒకటికంటే ఎక్కువ సాధనాలు ఇవ్వాలి. అలాగే విద్యార్థులను కూడా తన పద్ధతిలో అనేక సాధనాలను కనుగొనడానికి ఉత్సాహపరచాలి.
- ప్రతి అధ్యాయం చివర, మొదడుకు మేత వంటి సవాలు చేసే ప్రశ్నలు ఇవ్వాలి.
- విద్యార్థులను పాఠ్య పుస్తకం ఆకర్షించేలా అందులో గణిత చరిత్ర, గణిత శాస్త్రవేత్తల ఆవిష్కరణలు, విజయాలు మొదలయిన వాటిని గురించిన ముచ్చట్లు (anecdotes), పిట్టకథలు పొందుపరచాలి.
- గణిత భావనలు పరిచయం చేసేప్పుడు అవి స్థాయికి సరిపడినవా, కావా అనేది సరిచూసుకోవాలి. స్థాయికి సరిపోని భావనలు పరిచయం చేయరాదు.
- సాధ్యమయినంతవరకు ఒకటికన్నా ఎక్కువ సైద్ధాంతిక నిరూపణలివ్వాలి. విద్యార్థులు వాటిని విశ్లేషించేలా మరియు అసంపూర్ణమైన నిరూపణలను పూర్తిచేసేలా ఉత్సాహపరిచేవిధంగా ఉండాలి.

- సిద్ధాంతాల నిరూపణను "ఇదే పద్ధతి, ఇలాగే చేయాలి" ఇక వేరేపద్ధతి లేదన్నట్లుగా కాకుండా ఋజువు చేసే క్రమానికి, దానిలో అంతర్లీనంగా ఉన్న హేతువాద దృక్పధానికి ప్రాముఖ్యత ఇచ్చేదిగా పాఠ్యపుస్తక రచన ఉండాలి.

**ఉపాధ్యాయుని పాత్ర - బాధ్యతలు :**

- గణిత బోధనకు, దానిపై పూర్తి ఆదిపత్యం అవసరం. ఉపాధ్యాయులు విజ్ఞానము మరియు అవగాహన విద్యార్థులకు తానందించే దానికన్నా ఎక్కువగా ఉండాలి.
- ఉపాధ్యాయులకు విద్యా మనో విజ్ఞానశాస్త్రం (Education Psychology) మరియు అభ్యసన సిద్ధాంతం (Learning Theory) లలో మంచి అవగాహన ఉండాలి.
- విద్యార్థుల యొక్క సాంఘిక, ఆర్థిక స్థితిగతులు, విలువలు మొదలయిన వాటిని ఉపాధ్యాయులు గౌరవించాలి. అభ్యసనం పేరుతో విద్యార్థులను బాధపెట్టకూడదు.
- ఉపాధ్యాయుల యొక్క వేషధారణ, ఆరోగ్యం, శక్తి, ఉత్సుకత, సహకారం, హాస్యశీలత (Sense of Humar), న్యాయశీలత (Sense of Justice), సత్య సంధిత వంటి గుణగణాలు చాలా ముఖ్యం.
- పాఠ్యబోధనకు సరిగా సన్నద్ధము కావాలి. అలాగే బోధనా కార్యక్రమానికి ముందుగా ప్రణాళికలు తయారుచేసుకోవాలి.
- విద్యార్థులు అభ్యసించడానికి వీలు కల్పించే వాతావరణం కల్పించాలి. అందరిపిల్లలకు సమాన అవకాశాలు కల్పించాలి. వారిని గౌరవప్రదమైన వారిగా గుర్తించాలి.
- ఉపాధ్యాయులు ఎప్పుడూ కొత్త విషయాలు నేర్చుకుంటూ, తప్పుగా నేర్చుకున్న విషయాలు, తప్పుడు అభిప్రాయాలు వదిలివేస్తూ నిరంతరం అభ్యాసం చేయాలి.
- ప్రతి ఉపాధ్యాయుడు వృత్తిపరమైన అభివృద్ధికి కృషిచేయాలి.
- సరైన గణిత జర్నల్స్, వృత్తిపరమైన అభివృద్ధి సాధించడానికి ఉపయోగపడే పుస్తకాలు చదవాలి. ICT ని ఉపయోగించాలి.
- గణిత బోధనకు సన్నద్ధమయ్యే విధానంలో భాగంగా ఉపాధ్యాయులు తమకన్నా ఎక్కువ అనుభవం ఉన్నా ఉపాధ్యాయుల తరగతులకు వెళ్ళి పాఠ్యబోధనను పరిశీలించాలి. వారిని తమ పాఠ్యబోధన పరిశీలనకై ఆహ్వానించాలి.
- వృత్యంతర శిక్షణలో పాల్గొనాలి, చర్చలు, గోష్టులు, సెమినార్లలో పాల్గొనాలి.
- నిరంతర మూల్యాంకన విధానాలు అమలుపర్చాలి.

# 4. గణిత బోధనా లక్ష్యాలు

పిల్లలు తార్కికముగా ఆలోచించి, విశ్లేషించడానికి మరియు వ్యక్తీకరించడానికి ఒక మాధ్యమముగా గణితమును చూడాలి. గణితమును విశ్లేషణ, చింతన అవసరమున్న ఏ ఇతర విషయంలోనైనా సంబంధమున్న అంశముగా చూడాలి. నిత్యజీవితములో గణితం మన చుట్టూ ఉన్న మనం దాన్ని పెద్దగా గమనించం. ఉదాహరణకు ఆకులు, పుష్పాలు ఝుంమంటూ ఎగిరే ఈగ వెళ్ళేదారి. అగ్గిపెట్టె లేదా ఒక కట్టడం ఆకారం, వంటగదిలో వంట, ఆటస్థలములో ఆటలు మొదలయిన వాటన్నిటికీ గణిత భావనలు, గణిత చింతన అవసరం. కొంత మంది గణితము యొక్క విలువను. అది వారి నిత్య జీవితములో ఎంత ఉపయోగపడుతుందో దాన్ని బట్టి లెక్కిస్తారు. ఇంకొందరు, దానిని తమ ఆలోచనా సామర్థ్యాన్ని పెంచే ఉపకరణంగా భావిస్తారు. మరికొందరు దాన్ని అందాన్ని ఆస్వాదించడానికై అభ్యసిస్తారు. వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఈ కింది లక్ష్యాలను నిర్దేశించారు.

**ప్రాథమిక పాఠశాల స్థాయి గణితము :**

- ప్రాథమిక పాఠశాలకై ఉద్దేశించిన ఏ గణిత విద్యాప్రణాళికైనా మూర్త భావనల నుండి అమూర్త భావనలకు నెమ్మదిగా సాగేటట్లు ఉండాలి. మూర్త అనుభవాల నుండి మొదలు పెట్టడం వల్ల పిల్లలు గణితపరముగా ఆలోచించడానికి, నిజ జీవితములో అది పనిచేసే విధానానికి సంబంధాన్ని ఏర్పాటుచేసుకోవడం ద్వారా బాగా అవగాహన చేసుకొంటారు. అయితే అదే సమయములో, వారికి అమూర్త భావనలను అర్థం చేసుకోవడములో సాయం అవసరం.
- పిల్లలు సమస్యలు సాధించడానికి, ముఖ్యముగా నిజ జీవితములో ఎదురయ్యే సమస్యలు సాధించడానికి అవకాశాలు కల్పించాలి. ఈ సమస్యల సాధనకై వారు ఒకటి కన్న ఎక్కువ విధానాలు కనిపెట్టేలా ఉత్సాహపరచాలి.
- గణితములో ఆటలు, చిక్కు ప్రశ్నలు మరియు గణిత సమస్యలతో ఉన్న కథలు మొదలైనవి పిల్లలు గణితాన్ని నిత్య జీవితానికి అన్వయించుకోవడములో ఉపయోగపడతాయి. ఇవి ఉపాధ్యాయుని ప్రమేయం ఎక్కువగా కాకుండా పిల్లలు గణిత సామర్థ్యాలను పెంపొందించడంలో సహకరిస్తాయి.
- ప్రాథమిక తరగతులలో గణిత విద్యా ప్రణాళిక సంఖ్యలు, సంఖ్యా వ్యవస్థ, వివిధ ఆకారాలు, స్థానం, పరిధి, వైశాల్యం మొదలయిన భావనలు, కొలతలు, సమాచారాన్ని సరిగా ఉపయోగించడం మొదలైన వాటి చుట్టూ తిరుగుతుంది. ఇందులో పిల్లలు, ఆవర్తన క్రమాలను గుర్తించడం, వారు అంకగణిత ప్రయోగము నుండి బీజ గణిత ప్రయోగము వైపు మారుటకు ఉపయోగపడుతుంది.

**ఉన్నత పాఠశాల స్థాయి గణితము :**

- నైపుణ్యములు నేర్చుకోవాలి. భావనలు అందుకోవాలి (ఇది చాలా మంది గణిత శాస్త్రవేత్తలు, ముఖ్యముగా పి.కె.శ్రీనివాసన్ చెప్పిన విషయం.

- ఈ స్థాయిలో గణితము ఒక విద్యా విషయంగా (academic discipline) ఉంటుంది. ప్రాథమిక స్థాయిలో గణిత విద్య గణిత తార్కిక విధానాల కన్నా పిల్లల మనోవైజ్ఞానిక సిద్ధాంతములపైన ఎక్కువగా ఆధారపడి నడుస్తుంది. కాని ఉన్నత పాఠశాల స్థాయిలో పిల్లలు గణితములోని తార్కిక వ్యవస్థను గ్రహిస్తారు. తార్కిక విధానాలు, ఋజువు చేయటానికి సంబంధించిన భావనలు ఈ స్థాయిలో అతి ముఖ్యం.
- జ్యామితి, త్రికోణమితి ద్వారా విద్యార్థులు తార్కిక వ్యవస్థను బాగా అర్థం చేసుకొంటారు. సంఖ్యా సిద్ధాంతం (ఉదా : భాజనీయతా సూత్రాలు, ధన పూర్ణ సంఖ్యల ధర్మాలు) కూడా దీనికి దోహదపడుతుంది.
- ఇంతకు ముందే పరిచయం చేసిన బీజగణితం ఈ స్థాయిలో మరింత కొనసాగించబడుతుంది. బీజగణిత సామర్థ్యం, మిగతా బోధనాంశాలతో అన్వయం మాత్రమేకాక, గణిత శాస్త్రంలో పురోభివృద్ధి సాధించడానికి కూడా ఉపయోగపడుతుంది. త్రికోణమితి, జ్యామితీలలోని సైద్ధాంతిక ఋజువులు బీజగణితం యొక్క ఉపయోగాన్ని తెలియజేస్తాయి. ఇక్కడ ముఖ్యమైన విషయం ఏమిటంటే విద్యార్థులు తాము ఏమైతే బీజగణితం ద్వారా ఏమిసాధించారో దానిని జ్యామితీయంగా చూడగల్గాలి.
- గణిత నమూనా (mathematical modeling), సమాచార విశ్లేషణ (data analysis) మరియు వ్యక్తీకరణ (Interpretation) విద్యార్థులలో ఉన్నతమైన గణిత సాక్షరతను (mathematical literacy) స్థాపిస్తాయి.
- ప్రయోగాలుచేయడం, అన్వేషణ చేయడం అనేవి గణితములో చాలా విలువైనవి. ఈ మధ్యకాలములో గణిత ప్రయోగశాలలు అక్కడక్కడా వెలుస్తున్నాయి. భవిష్యత్తులో మరిన్ని వస్తాయి. గణితములో ప్రయోగాత్మక కృత్యాలు విద్యార్థులకు తాము అమూర్త భావనలతో చేస్తున్నదేమిటో చూడటానికి ఉపయోగపడుతుంది.
- విద్యార్థి గణితములో తనకున్న సామర్థ్యాలన్నింటిని సమీకరించుకొని సమస్యా సాధనకు ఉపక్రమించాలి. ఇది జరగాలంటే బీజగణితం, త్రికోణమితి, జ్యామితి, క్షేత్రమితి మొదలయిన అనేక గణిత విభాగాలకు సంబంధించిన అంశాలలో ఒకటికన్న ఎక్కువ వాటిని జోడించిన సమస్యలను విద్యార్థులకివ్వాలి.

***పాఠశాలలో గణితము యొక్క సంకుచితమైన ఉద్దేశ్యం (Narrowarin) ఏమిటంటే విద్యార్థులు సంఖ్యలు, సంఖ్యలతో గణిత ప్రక్రియలు, కొలతలు, దశాంశాలు, శాతాలు మొదలయిన సంఖ్యా పరిజ్ఞానాన్ని పెంపొందిచుకోవాలి. దాని ఉన్నత ఉద్దేశ్యం ఏమిటంటే, విద్యార్థులు గణితపరముగా ఆలోచించి, చింతన చేయడానికి అవసరమైన వనరులను పెంపొందించడం, వారు తాము ఊహించిన విషయాల నుండి (assumptions) తార్కిక నిర్ణయాలు (Logical ConclusionS) వరకు అన్వేషణ కొనసాగించగలిగేలా చేయటం మరియు అమూర్త భావనలను అర్థము చేసుకొని సమర్థవంతముగా వాడగల్గడం.***

***– జాతీయ విద్యా ప్రణాళిక చట్టం – 2005***

# 5. గణిత సిలబస్ - ప్రాథమిక స్థాయి - విద్యార్థుల సాధన ప్రమాణాలు

## (A) సిలబస్ 1 నుండి 5 తరగతులు

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| **రేఖాగణితం (10 గంటలు)**<br>**ఆకారాలు & ఆకృతులు అవగాహన**<br>• క్షేత్రమితికి సంబంధించిన పదజాలం (పైన, కింద, మీద, లోపల, బయట, ఉపరితలం, అడుగు భాగం, సమీపము, దూరముగా, ముదు, వెనుక) ఉపయోగిస్తారు మరియు అభివృద్ధిపరుస్తారు.<br>• మన చుట్టూ ఉన్న ఘనాకృతులు.<br>– మన పరిసరాలలో లభ్యమయ్యే గుళకరాళ్ళు, పెట్టెలు, బంతులు, శంఖువు, గొట్టములు మొదలైన వస్తువులను సేకరిస్తారు.<br>– ముఖములు, అంచులు, ఆకారములు మరియు మూలలు ఆధారముగా | **రేఖాగణితం (13 గంటలు)**<br>**ఆకారములు మరియు ఆకృతుల అవగాహన**<br>• త్రిమితీయ మరియు ద్విమితీయ ఆకృతులు.<br>• పరిసరములలోనున్న ఆకృతులను పరిశీలించి వారిలోనున్న జ్యామితీయ వైఖరులను అభివృద్ధిపరుస్తారు.<br>• త్రిమితీయ ఆకృతులయిన ఘనము, దీర్ఘఘనం, స్థూపము, శంఖువు మరియు గోళములను గుర్తిస్తారు.<br>• త్రిమితీయ ఆకృతుల యొక్క ముఖాలను ద్విమితీయ ఆకారములగా చిత్రీకరిస్తారు.<br>• ద్విమితీయ ఆకృతులను పరిశీలిస్తారు మరియు గుర్తిస్తారు. | **ఆకారాలు, ఆకృతులు**<br>• తెలిసిన (సరళ) వస్తువులను పలువైపుల నుండి పరిశీలించినపుడు (పై నుండి, ముందు నుండి, ప్రక్కనుండి) కనిపించే వస్తు దృశ్యం ఊహించిగియుట వానిలోని తలాలను గుర్తించుట.<br>• దీర్ఘ ఘన జాలంలో దాగి యున్న ఆకారాన్ని పరిశీలించుట.<br>• వివిధ ఆకారాలను ఉపయోగించి ఆకారాలను తయారుచేయుట.<br>• కాగితాలను కత్తిరించి, మలచడం ద్వారా వివిద రకాల ఆకారాలను తయారుచేయుట. వాటిలో దాగియున్న ఆకారాలను అర్థం చేసుకొనుట. | **ఆకారాలు, ఆకృతులు**<br>**అవగాహన (16 గం॥ లు)**<br>**ఆకారాలు – ఆకృతులు అవగాహన**<br>• వివిధ వస్తువులలో ఉన్న 3D ఆకారాలను గుర్తించడం (ఆకారాల యొక్క పేర్లు ఉపయోగించకుండా)<br>• 3D ఆకారాల యొక్క అంచులు మరియు మూలలను గుర్తించడం.<br>• దొర్లే (roll) మరియు కదిలించబడే (slide) స్వభావం ఆధారంగా 3D ఆకారాలను వేరు చేయడం.<br>• సరళమైన వస్తువులను తలాలు ప్రక్క నుండి, పై నుండి, ముందు నుండి చూస్తే ఎలా కనిపిస్తాయో గుర్తించడం. | **ఆకారాలు, ఆకృతులు**<br>**అవగాహన (16 గం॥ లు)**<br>**ఆకారాలు – ఆకృతులు అవగాహన**<br>• పటాలలో ఉన్న దారులు, వివిధ మార్గాలను గుర్తించడం మరియు అవగాహన చేసుకోవడం.<br>• ప్రముఖమైన స్థావరాలను సాధారణ పటం ద్వారా చూపడం.<br>• ఘనాల యొక్క వలలను గుర్తించడం.<br>• ఒక ఆకారం ద్వారా వివిధ ఆకారాలను తయారుచేయడం (టాన్‌గ్రామ్)<br>• డాట్‌షీట్‌పై వివిధ 2D ఆకారాలను గీయడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| సేకరించిన వస్తువులను వర్గీకరిస్తారు. వాటి ధర్మాలను వివరిస్తారు.<br>- దొర్లించడం మరియు జారడము వంటి చలనములపై వస్తువుల ఆకృతుల పాక్షిక, సంపూర్ణ వక్రతల ప్రభావమును పరిశీలిస్తారు.<br>- ద్విమితీయ ఆకృతులను వేరుపరుస్తారు.<br>- ఆకారాల క్రమాలు<br>- జారడం, దొర్లడం మధ్య తేడాలను గుర్తించడం. | • ద్విమితీయ ఆకృతుల యొక్క ధర్మాలను వివరిస్తారు.<br>• మడవడం, తీగలు నుపయోగించి, స్కేలు సహాయము సరళరేఖలు గీయడం చేస్తారు.<br>• సమాంతరంగా, నిట్టనిలువుగా (లంబముగా) మరియు వాలుతలముగా రేఖలను గీయగల్గుతారు.<br>• స్కేలు సహాయముతో సరళరేఖలను గీస్తారు.<br>• సరళరేఖలు మరియు వక్రరేఖల మధ్య వ్యత్యాసమును గుర్తిస్తారు.<br>• వస్తువుల యొక్క నీడల ఆధారముగా వాటిని గుర్తించడం చేస్తారు. | • ద్విమితీయ ఆకారాలను (చతురస్రం, దీర్ఘ చతురస్రం, త్రిభుజం, వృత్తం) గుర్తించుట.<br>• సరళరేఖలను, వక్రరేఖలను ఉపయోగించి వివిధ ఆకారాలు తయారుచేయుట.<br>• ఇచ్చిన ఆకారంలో రాతి పలకలను నేలపై పరచుట.<br>• ఖాళీ లేకుండా రాతి పలకలను నేలపై పరిచగలిగే, పరచలేని ఆకారాల బేధాన్ని గుర్తించుట.<br>• వివిధ రకాల వస్తువులను ఉపయోగించి వాటి అంచులవెంబడి గీయడం ద్వారా వివిధ ఆకారాలైన వృత్తము, దీర్ఘచతురస్రం, చతురస్రంలను గీయుట. | • దీర్ఘఘనం మరియు ఘనాకారంలో ఉన్న పెట్టెల యొక్క వల రూపాలను గుర్తించడం.<br>• దీర్ఘచతురస్రం, చతురస్రం, త్రిభుజం మరియు వృత్తము లాంటి 2D ఆకారాలను పేర్లతో గుర్తించడం.<br>• వివిధ వస్తువులలో ఉన్న 2D ఆకారాలను గుర్తించడం.<br>• తెలిసిన 2D ఆకారాలను ఉపయోగించుకొని బొమ్మలు తయారుచేయడం.<br>• డాటెడ్ బోర్డుపై వివిధ రకాల ఆకారాలను తయారుచేయడం.<br>• చుట్టు కొలతను అవగాహన చేసుకొని దానిని కనుక్కోవడం.<br>• పరావర్తనం (reflection), పేపర్ కటింగ్, కాగితాలను మడవడం ద్వారా "సౌష్ఠవం" అనే భావనను అవగాహన చేసుకోవడం. | • పేర్చబడిన అమరికలను పొడిగించడం, నూతన అమరికలను చేయడం.<br>• ముఖ్యమైన 3D వస్తువులను సౌష్ఠవాక్షము ద్వారా 2D ఆకారాలగా వ్యక్తీకరించడం.<br>• ముఖ్యమైన 2D ఆకారాల భ్రమణాలను గుర్తించి వ్యక్తపర్చడం.<br>• మన పరిసరాలలో ఉన్న కోణాలను గుర్తించడం.<br>• లంబకోణాలను గుర్తించడం.<br>• లంబకోణము కన్న ఎక్కువ, తక్కువగా ఉన్న కోణాలను గుర్తించడం.<br>• లంబ కోణాలు, లంబకోణాలకన్న తక్కువ మరియు ఎక్కువ ఉండే కోణాలను గీయడం.<br>• వృత్తము యొక్క కేంద్రము మరియు వ్యాసార్థాలను గుర్తించడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| **సంఖ్యలు (46 గంటలు)**<br>• సంఖ్యలలో తెలుపడం, లెక్కించడం మరియు సంఖ్యల ప్రక్రియలు (1-9) మరియు 0.<br>• వస్తువులను పరిశీలించడము మరియు సముదాయములుగా ఏర్పరచడం.<br>• వస్తు సముదాయమును ఏక-ఏక సంబంధం మరియు జతపరచడము ద్వారా అమర్చడం.<br>• కారణాలు చెప్పడం మరియు వ్యక్తపరచడం.<br>• 1-5 అంకెలను పరిచయము చేయడం.<br>• ఇచ్చిన సముదాయములోని వస్తువులను లెక్కించడం.<br>• ఇచ్చిన అంకె ఆధారముగా వస్తువులను సేకరించడం.<br>**కారణాలు వ్యక్తపరచడం**<br>• 6-9 అంకెలను పరిచయము చేయడం. | **సంఖ్యలు (46 గంటలు)**<br>• 99 వరకు సంఖ్యలను రాయడం, చదవడం.<br>• వస్తువులను, పదులు, ఒకట్లుగా విభజించడం, లెక్కించడం.<br>• స్థాన విలువ ఆధారముగా సంఖ్యలను విస్తరించడం.<br>• స్థాన విలువ ఆధారముగా సంఖ్యలను పోల్చడం.<br>• భిన్న పద్ధతులలో లెక్కించడం<br>- ఏ సంఖ్యనుండైనా ప్రారంభించడం<br>- సమూహములను లెక్కించడం<br>• 100 వరకు సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమములో అమర్చడం.<br>• రెండంకెల గరిష్ట, కనిష్ట సంఖ్యలను ఏర్పరచడం (అంకెలను పునరావృతం చేసి, పునరావృతం చేయకుండా)<br>• సంఖ్యా రేఖపై ఒక వస్తువు యొక్క స్థానమును గుర్తించడం | **సంఖ్యలు**<br>• 3-అంకెల సంఖ్యలను చదువుట మరియు రాయుట.<br>• 3-అంకెల సంఖ్యలలో అంకెల స్థానవిలువలను అర్థం చేసుకొనుట (అవగాహన చేసుకొనుట).<br>• సంఖ్యలను విస్తరణ రూపంలో రాయుట.<br>• వివిధ పద్ధతులలో వస్తువులను లెక్కించుట (ఏసంఖ్యనైనా మొదలుకొని).<br>• సంఖ్యలను పోల్చుట.<br>• ఇచ్చిన అంకెలను ఉపయోగించి గరిష్ట మరియు కనిష్ట సంఖ్యలను తయారుచేయుట.<br>**సంకలనం, వ్యవకలనం మరియు సంకలన, వ్యవకలనాలను ఉపయోగించుట**<br>• సమూహాలు చేయకుండా మరియు సమూహాలుగా చేసి సంఖ్యలను నిలువు పద్ధతిలో కూడుట మరియు తీసివేయుట. | **సంఖ్యలు (40 గం॥ లు)**<br>**1000 వరకు సంఖ్యలు**<br>• రాత సమస్యలు / సందర్భోచిత ఉదాహరణల ద్వారా 2,3 అంకెల సంఖ్యలను చదవడం, రాయడం మరియు పోల్చడం.<br>• 2, 3 అంకెల సంఖ్యలను సంఖ్యారేఖపై అంచనావేయడం.<br>• ఖాళీగా ఉన్న సంఖ్యారేఖపై 2 అంకెల సంఖ్యలను కూడడం మరియు తీసివేయడం.<br>• రాత సమస్యలను తయారుచేయడం.<br>**గుణకారం**<br>• రాత సమస్యలు / సందర్భోచిత ఉదాహరణల ద్వారా 1 మరియు 2 అంకెల సంఖ్యలను 1 మరియు 2 అంకెల సంఖ్యలచే నిలువ వరస పద్ధతిలో మరియు విభాజక న్యాయ పద్ధతిలో గుణించడం. (grouping, array's, at the rate కు సంబంధించిన రాత సమస్యలు).<br>• 10 మరియు 100 చే గుణకారం. | **సంఖ్యలు (40 గం॥ లు)**<br>**10000ల వరకు గల సంఖ్యలు**<br>• రాత సమస్యలు / సహజ సన్నివేశాల ద్వారా 3 మరియు 4 అంకెల సంఖ్యలను చదవడం, రాయడం మరియు పోల్చగలగడం.<br>• 3, 4 అంకెల సంఖ్యల యొక్క స్థానవిలువలను అవగాహన చేసుకోవడం.<br>• స్థాన విలువల ఆధారంగా సంఖ్యలను విస్తరించి రాయడం.<br>• ఇవ్వబడిన 4 అంకెలను ఉపయోగించి వివిధ సంఖ్యలను తయారుచేయడం.<br>• 100 మరియు 1000లతో స్కిప్ కౌంటింగ్ చేయడం.<br>**కూడిక మరియు తీసివేతలు**<br>• 9999 వరకు గల కూడిక, తీసివేతలు చేయడంలో రాత సమస్యలు / సహజ సన్నివేశాలు ఉపయోగించడం.<br>• 3, 4, అంకెల సంఖ్యల మొత్తాలను మరియు భేదాలను అంచనా వేయడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| • సొంత సంఖ్యల చార్టు తయారు చేయడం.<br>• 1 నుండి 9 వరకు అంకెలను గుర్తించడము మరియు పలకడం.<br>• లెక్కించుటకు, పోల్చుటకు 1 నుండి 9 వరకు అంకెలనుపయోగించడం. పోల్చడంలో కారణాలు చెప్పడం<br>• 1 నుండి 9 వరకు అంకెలను రాయడం, చదవడం.<br>• వాస్తవిక వస్తువులను, చిత్రాలను కూడిక, తీసివేతలను చేయడం (9 నకు మించకూడదు) భేదం 1 కంటే తక్కువ ఉండకూడదు.<br>• '+' మరియు '–' గుర్తులను ఉపయోగించి కూడికలు, తీసివేతలు చేయడం.<br>**కూడికలు, తసివేతలు చేయడం**<br>• తీసివేత ప్రక్రియ ద్వారా '0' ను పరిచయం చేయడం.<br>**10–20 వరకు నున్న సంఖ్యలు**<br>• 10ను పరిచయము చేయడం. | **కూడికలు, తసివేతలు**<br>• పదులు, ఒకట్లు ఆధారముగా రెండంకెల సంఖ్యలను కూడడం, తీసివేయడం.<br>• సంఖ్య నుండి '0'ను తీసివేడము మరియు '0'ను ఆ సంఖ్యకు కూడడం.<br>• స్థిత్యంతర లేదా వినిమయ న్యాయమును పరిక్రియల ద్వారా పరిశీలించడం.<br>• పటములు, పదసమస్యల ద్వారా కూడికలు, తీసివేతల సమస్యలను సాధిచడం.<br>• కూడికలు, తీసివేతలకు సంబంధించిన నిత్యజీవిత సంఘటనలను మౌఖికముగా ఉపయోగించి తర్ఫీదునివ్వడం.<br>• స్థాన విలువల ఆధారముగా కూడికలు, తీసివేతల సమస్యల సమాధానములను అంచనా వెయ్యడం. | • సంకలన మరియు వ్యవకలన ప్రక్రియలో స్థాన విలువలను వినియోగించుట.<br>• సమాంతర సంకలన, వ్యవకలనాలు చేయుట.<br>• చిత్రాలు మరియు కథలలోని సందర్భాలలో సంకలన, వ్యవకలన సమస్యలను సాధించుట.<br>• సంకలన మరియు వ్యవకలన ప్రక్రియల కొరకు నూతన సమస్యలను తయారుచేయుట.<br>• ఇచ్చిన రెండు సంఖ్యల మొత్తము మరియు భేధాలను అంచనావేయుట.<br>• ఒక అంకె సంఖ్యలు మరియు రెండు అంకెల సంఖ్యలను మొత్తం మరియు భేధాలను మౌఖికంగా తెలుపుట.<br>• మౌఖికంగా రెండు అంకెల సంఖ్యలకు రెండు రెట్లు చెప్పుట (ఫలితం 2 అంకెల సంఖ్యలను మించకుండా) | • రాత సమస్యలను తయారు చేయడం.<br>• 2 × 1, 2 × 2, 3 × 1 ల లబ్ధాన్ని అంచనా వేయడం.<br>**భాగాహారం**<br>• రాత సమస్యలు / సందర్భోచిత ఉదాహరణల ద్వారా 2 మరియు 3 అంకెల సంఖ్యలను 1 మరియు 2 అంకెల సంఖ్యలచే భాగాహారం శేషం లేకుండా, శేషం వచ్చేది (grouping మరియు sharing ద్వారా).<br>• 2 మరియు 3 అంకెల సంఖ్యలను ఒక అంకె సంఖ్యచే భాగించగా వచ్చే శేషాన్ని అంచనావేయడం.<br>• రాత సమస్యలను తయారుచేయడం.<br>• 2 మరియు 1 అంకె సంఖ్యల ద్వారా గుణకారం మరియు భాగాహారంల మధ్య సంబంధాన్ని ఏర్పరచడం.<br>**భిన్నాలు**<br>• మొత్తములో పావు, నగము ముప్పావులను గుర్తించడం. | • రాత సమస్యలను తయారు చేయడం.<br>• సంకలనంలోని స్థిత్యంతర ధర్మాన్ని అభినందించడం.<br>• కూడిక మరియు తీసివేతల మధ్య సంబంధాన్ని అవగాహన చేసుకోవడం.<br>**గుణకారం**<br>• రాత సమస్యలలో, నిజజీవిత సమస్యలలోని 2, 3 అంకెల సంఖ్యలను 1 లేదా 2 అంకెల సంఖ్యచే గుణకారం చేయు సందర్భాలలో ప్రామాణిక పద్ధతి మరియు విభాగ న్యాయ పద్ధతిని ఉపయోగించడం (Arre'y product, - Rate porduct and Grouping - Cartesian product మొ॥గు రాత సమస్యలు).<br>• 10000 మరియు 1000 లచే గుణకారం చేయడం.<br>• రాత సమస్యలను తయారుచేయడం.<br>• 2 × 1, 2 × 2, 3 × 1, 3 × 2ల లబ్ధాన్ని అంచనా వేయడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| • 10 నుండి 20 వరకు సంఖ్యలను క్రమములో చెప్పడం.<br>• 10 నుండి 20 వరకు నున్న సంఖ్యలనుపయోగించి వస్తువులను లెక్కించడం.<br>• సముదాయమును 10 యొక్క గుణిజములుగా మిగిలిన వాటి అంకెలను విడదీయడం.<br>• 'పదులు', 'ఒకట్లు' పదజాలమును అభివృద్ధిపరచడం.<br>• 'పదులు', 'ఒకట్ల'ను చిత్ర రూపములో చూపడం.<br>• ఇచ్చిన సంఖ్యలో పదులు, ఒకట్లను లెక్కించడం.<br>• 10 నుండి 19 వరకు సంఖ్యలను రాయడం.<br>• 20 వరకు నున్న సంఖ్యలను పోల్చడం.<br>**కూడిక, తీసివేత (20 వరకు)**<br>• 20 వరకు సంఖ్యల కూడిక, తీసివేత | **గుణకారము, భాగాహారము సన్నద్ధత**<br>• సమానముగా పంచడము మరియు పునరావృత సంకలనము అనే భావనలను పరిచయము చేయడం.<br>• సమాన సమూహాలు చేయడంపై కృత్యాలు.<br>• భాగహార సత్యములను పరిచయం చేయడం (రెండంకెల సంఖ్యలను ఒక అంకెతో భాగహారము చేయడం) | **గుణకారం**<br>• గుణకార ప్రక్రియ యొక్క అర్థాన్ని వివరించుట (పునరావృత సంకలనం).<br>• గుణకార గుర్తును గుర్తించుట మరియు వినియోగించుట.<br>• 2, 3, 4, 5 మరియు 10 యొక్క గుణకార పట్టికలను తయారుచేయుట.<br>• వివిధ సందర్భాలలో గుణకార ప్రక్రియను వినియోగించుట.<br>• 6, 7, 8, 9 గుణకార పట్టికలను తయారుచేయుట.<br>• రెండంకెల సంఖ్యలను, ఒక అంకె సంఖ్యతో గుణించుట.<br>1) ప్రామాణిక పద్ధతి ద్వారా<br>2) లాటిస్ పద్ధతి ద్వారా<br>**భాగహారం**<br>• సమాన సమూహాలుగా చేయడం మరియు పంచుకోవడం ద్వారా "భాగహారం" ప్రక్రియ అర్థాన్ని వివరించుట. | • వివిధ రకాల భిన్నాలు $\frac{1}{2}$, $\frac{1}{4}$ మరియు $\frac{3}{4}$ లను గుర్తించడం.<br>• $\frac{1}{2}$, $\frac{1}{4}$ మరియు $\frac{3}{4}$ ల అర్థాన్ని వివరించడం.<br>• సజాతి భిన్నాల యొక్క కూడిక, తీసివేతను మరియు పోల్చడాన్ని తెలుసుకొంటాడు.<br>**అమరికలు (3 గం॥లు)**<br>• కూడిక, తీసివేత, గుణకారం, భాగాహారం లకు సంబంధించిన అమరికలను కొనసాగించడం. | **భాగహారం**<br>• రాత సమస్యలు / సందర్భోచిత ఉదాహరణల ద్వారా 2 మరియు 3 అంకెల సంఖ్యలను 1 మరియు 2 అంకెల సంఖ్యలచే భాగహారం శేషం లేకుండా, శేషం వచ్చే విధంగా (Grouping మరియు sharing ద్వారా) చేయడం.<br>• 10చే భాగించగా వచ్చే అమరికలను అవగాహన చేసుకోవడం.<br>• ప్రామాణిక పద్ధతి ద్వారా 2, 3 అంకెల సంఖ్యలను 1 మరియు 2 అంకెల సంఖ్యలచేత; 4 అంకెల సంఖ్యలను 1 అంకె సంఖ్య చేత భాగహారం చేయడం.<br>• రాత సమస్యలు తయారుచేయడం.<br>• సరి మరియు బేసి సంఖ్యలు.<br>• 2, 5 మరియు 10ల భాజనీయతను అంచనావేయడం.<br>• భాగహారంలో – భాగఫలాన్ని అంచనావేయడం.<br>• 2, 3 అంకెల సంఖ్యలను ఉపయోగించి గుణకారము – భాగహారముల మధ్య గల సంబంధాన్ని వివరించడం, వ్యక్తపరచడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| **21-99 వరకు సంఖ్యలు**<br>• 21-99 వరకు సంఖ్యలను రాయడం.<br>• సముదాయములను పదులు, ఒకట్లుగా ప్రాతినిధ్యపరచడం. | | • గుణకారం మరియు భాగహారంల మధ్య సంబంధాన్ని ఏర్పరుచుట.<br>• భాగహారం చేయుట (రెండంకెల సంఖ్యను, ఒక అంకె సంఖ్యతో)<br>1) పునరావృత వ్యవకలనం ద్వార<br>2) సమూహాల ద్వార<br>3) గుణకార పట్టికల ద్వార | | **భిన్నాలు**<br>• ఒక వస్తువు లేదా ఒక సమూహం లోని భాగాలను గుర్తించడం.<br>• భిన్నాలను కొలతలకు అన్వయించడం.<br>• $\frac{1}{2}, \frac{2}{4}, \frac{3}{6}$ మరియు $\frac{4}{8}$లను సమాన భిన్నాలుగా గుర్తించడం.<br>• సజాతి మరియు విజాతి భిన్నాలను పోల్చడం (క.సా.గు. లేకుండా)<br>• సజాతి భిన్నాలను కూడడం, తీసివేయడం.<br>**అమరికలు (3 గం॥లు)**<br>• చతురస్రం, త్రిభుజం ఆకారంలో అమర్చగల అమరికలు సంఖ్యలను గుర్తించడం.<br>• గుణకారం, భాగహారాలతో కూడి ఉన్న అమరికలను గుర్తించడం.<br>• వర్గ సంఖ్యల వరుసలలోని మధ్య గల సంఖ్యలు.<br>• 9 యొక్క గుణిజాలలో ఉన్న అమరికలను గుర్తించడి. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| **కొలతలు (13 గం॥ లు)**<br>**(పొడవు, బరువు, పరిమాణం)**<br>• దూరము, దగ్గర; పొడవు, పొట్టి; ఎక్కువ, తక్కువ, మందము, సన్నని మున్నగు వాటి మధ్య వ్యత్యాసములను గుర్తిస్తారు.<br>• పొడవుల ఆధారముగా వస్తువులను పోల్చడం.<br>• అప్రామాణిక కొలతు ద్వారా చిన్న చిన్న పొడవులను కొలవడం (మూర మొదలునవి)<br>**బరువు**<br>• బరువైన, తేలికైన వస్తువులను పోల్చడం. | **కొలతలు (13 గం॥ లు)**<br>**(పొడవు, బరువు, పరిమాణం)**<br>• చిన్న చిన్న పొడవులను అప్రమాణిక కొలతలు ఉదాహరణకు అడుగును ఉపయోగించి కొలవడం.<br>**బరువు**<br>• అప్రమాణిక కొలతలనుపయోగించి రెండు వస్తువుల యొక్క బరువులను సరిపోల్చడం.<br>• సామాన్య త్రాసు యొక్క ఆవశ్యకతను ప్రశంసించడం.<br>• సామాన్య త్రాసునుపయోగించి ఇచ్చిన వస్తువుల యొక్క బరువులను పోల్చడం. | **కొలతలు (పొడవు, బరువు, పరిమాణం)**<br>**పొడవు**<br>• ప్రామాణిక కొలత అవసరాన్ని గ్రహించుట.<br>• "సెం.మీ." ప్రామాణిక కొలతలను ఉపయోగించి పొడవులను కొలచుట.<br>• ఇచ్చిన వస్తువు పొడవును అంచనా వేయుట మరియు కొలిచి సరిచూచుకొనుట.<br>• స్కేలును ఉపయోగించుట.<br>**బరువు**<br>• బరువు 1 కేజీ తూనికరాయిని ఉపయోగించి వస్తువుల బరువులను తూయుట.<br>• బరువుల యొక్క "నిత్యత్వధర్మాన్ని" గ్రహించుట. (వేరువేరు ఆకారాలలో ఉండి ఒకే బరువు ఉండే వస్తువుల బొమ్మలు మట్టితో తయారు చేయుట.) | **కొలతలు (21 గం॥ లు)**<br>**పొడవు**<br>• మీటర్ మరియు సెంటీమీటర్ పొడవులను గుర్తించడం.<br>• మీటర్ మరియు సెంటీమీటర్ల మధ్య సంబంధాన్ని ఏర్పర్చడం.<br>• మీటర్‌ను సెంటీమీటర్‌లోకి మార్చడం.<br>• పొడవులను మీటర్‌లోకి మార్చడం.<br>• ఇచ్చిన వస్తువుల యొక్క పొడవులను మరియు ఇచ్చిన ప్రదేశాల మధ్య దూరాన్ని అంచనావేయడం.<br>• మీటర్‌లు మరియు సెంటీమీటర్లలో ఉన్న రాత లెక్కలను సాధించడం.<br>**బరువు**<br>• కి.గ్రా మరియు గ్రాములలో ఉన్న వాస్తవ బరువులను మరియు ఉత్పాదిత బరువులను అవగాహన చేసుకోవడం.<br>• కి.గ్రా. లకు మరియు గ్రాముల మధ్య సంబంధాన్ని ఏర్పరచడం. | **కొలతలు (21 గం॥ లు)**<br>• "అడుగు" భావనను అవగాహన చేసుకోవడం మరియు "అడుగు" కు "అంగుళం"కు గల సంబంధాన్ని అర్థం చేసుకోవడం.<br>• "క్వింటల్" భావనను అవగాహన చేసుకోవడమే కాకుండా "కిలోగ్రాం" మరియు క్వింటాల్‌కు మధ్యగల సంబంధాన్ని వివరించడం.<br>• కిలోమీటరులను మీటర్లలోనికి; మీటర్లను సెంటీమీటర్లలోనికి; లీటర్లను మిల్లీలీటర్లలోకి; కిలో గ్రాములను గ్రాములలోనికి; క్వింటాళ్ళను కిలోగ్రాములలోనికి మార్చడం.<br>• పైన తెలిపిన ప్రమాణాలలోగల పొడవు, బరువు మరియు పరిమాణంలకు సంబంధించిన సమస్యలను సాధించడం.<br>• పొడవు, బరువు మరియు పరిమాణాలను అంచనావేయడం.<br>• వైశాల్య భావనను అవగాహన చేసుకోవడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| | | **పాత్ర పరిమాణము**<br>• పాత్రల పరిమాణాలను లీటర్లలో కొలవ గలుగుట మరియు పోల్చుట.<br>• పరిమాణాల పరంగా వేరువేరుగా వున్న పాత్రలలోని ద్రవాల ఘనపరిమాణాలు సమానంగా ఉన్నప్పుడు వాటి స్థాయి వేరువేరుగా ఉంటుందని గుర్తించుట. పరిమాణాల యొక్క నిత్యత్వధర్మాన్ని గ్రహించుట. | • వస్తువుల యొక్క బరువులను అంచనావేసి, వాటి వాస్తవ బరువులతో సరిచూసుకోవడం.<br>• బరువుల యొక్క conservations ను అభినందిస్తాడు.<br>**పరిమాణం**<br>• పరిమాణంను లీటర్ మరియు మిల్లీలీటర్‌లలో అవగాహన చేసుకోవడం.<br>• లీటర్ మరియు మిల్లీలీటర్‌ల మధ్య సంబంధాన్ని గుర్తిస్తాడు.<br>• ప్రమాణిక కొలతల సాధనాల ద్వారా ఇచ్చిన ద్రవాల పరిమాణాన్ని కొలవడం.<br>• ఇచ్చిన ద్రవాల యొక్క పరిమాణాన్ని అంచనావేసి వాటి వాస్తవ పరిమాణంతో సరి చూసుకోవడం.<br>• లీటర్లు, మిల్లీలీటర్లలలో ఉన్న పరిమాణంనకు సంబంధించిన సమస్యలను సాధించడం. | • వైశాల్యమును ఊహించి చెప్పడం.<br>• చుట్టుకొలతను లెక్కించడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| **కాలం**<br>• ముందు, వెనుక సమయములలో జరిగే ఈవెంట్స్‌ను పోల్చడం.<br>• స్కూలు సెలవులలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక సెలవులను గుర్తించడం.<br>• ఒక దినములో జరిగే సంఘటనలను కాలానుగుణముగా అమర్చడం. | **కాలం**<br>• సంవత్సరములోని నెలలు మరియు వారములోని దినమును గూర్చి పరిచయం చేయడం.<br>• దీర్ఘకాలిక సమయములో జరిగిన సంఘటనలు తేది ఆధారముగా అమర్చడం. | **కాలం**<br>• గడియారాన్ని చూచి గంటల్లో సమయాన్ని గుర్తించుట, చెప్పుట.<br>• క్యాలెండర్‌ను చూచి అందులో ప్రత్యేకమైన రోజును, తేదిని గుర్తించుట.<br>• ఒక రోజులో జరిగే ఘటనలను కాలక్రమంగా వివరించుట. | **కాలం**<br>• నిమిషాలు, గంటలు, రోజులు మరియు నెలలు పదాల మధ్య ఉండే వ్యత్యాసాలను గుర్తించి అభినందిస్తాడు.<br>• క్యాలెండర్‌ను చూసి ఒక వారంలోని రోజులను, ఒక నెలలో ఉన్న వారాలను, ఒక సంవత్సరంలోని నెలలను గుర్తిస్తారు.<br>• ఏ సంత్సరంలో ఫిబ్రవరి నెలలో ఎక్కువ రోజులు ఉన్నాయో దానిని లీపు సంవత్సరం అని, లీపు సంవత్సరం ప్రతి నాలుగు సంవత్సరాలకు ఒకసారి వస్తుంది అని అవగాహన చేసుకోవడం.<br>• కేలండర్‌లోని తేదీలను వాటికి సంబంధించిన రోజులకు మధ్య సంబంధం ఏర్పరచడం.<br>• గడియారంలోని సమయాన్ని గంటలు, నిముషాలలో చదవడం.<br>• సమస్యలను సాధించడం. | **కాలం**<br>• సెకనులు, నిమిషాలు, గంటలు, రోజులు, నెలలు, మరియు సంవత్సరాలలోని వ్యత్యాసాలను గుర్తించడం, ప్రశంసించడం.<br>• సెకండ్లను నిమిషాలలోకి మరియు నిమిషాలను గంటలలోకి పరస్పర మార్పిడి చేయడం.<br>• AM మరియు PM పదాలను ఉపయోగిస్తూ సమయాన్ని వ్యక్తీకరించడం.<br>• 24 గంటల గడియారాన్ని అవగాహన చేసుకోవడం మరియు దానిని 12 గంటల గడియారంతో పరస్పర మార్పిడి చేయడం.<br>• "తేది"ని చదవడం.<br>• సంవత్సరాలలోని కాలభ్రమణాన్ని (జనవరి – డిశంబర్ – జనవరి – డిశంబర్) ప్రశంసించడం. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| **దైనందిన గణితం (3 గం॥)**<br>**(ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం)**<br>• సామాన్యముగా మనం వాడే కరెన్సీ నోట్లను మరియు నాణెములను గుర్తిస్తారు.<br>• చిన్న మొత్తాలను ఒక్క దగ్గరకు చేరుస్తారు. | **దైనందిన గణితం (3 గం॥)**<br>**(ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం)**<br>• కరెన్సీ నోట్లను, నాణెములను గుర్తింపచేయడం.<br>• 10 రూపాయలు లేదా 50 రూపాలయిలను మించకుండా ద్రవ్యమును జతపరచడము.<br>• మౌఖికంగా ద్రవ్యంలను కూడడము, తీసివేయడం.<br>• 3 లేదా నాలుగు నోట్లు / నాణెములనుపయోగించి దినచర్యలను చేయడం. | **నిత్య జీవితంలో గణితం**<br>**(ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం మరియు సమయం)**<br>• ద్రవ్యం వివరాలను సమూహాలుచేసి, సమూహాలు చేయకుండా కూడుట మరియు తీసివేయుట.<br>• దుకాణాలలో ధరల పట్టికలను ఉపయోగించి బిల్లులను తయారుచేయుట (రూ. 999 వరకు).<br>• ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం మరియు సమయంలకు సంబంధించిన నిత్య జీవిత సమస్యలను సాధించుట. | **నిత్య జీవితంలో గణితం (5 గం॥)**<br>**(ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం, అంతరాళం)**<br>• ఒకటి కంటె ఎక్కువ ప్రక్రియలు లేదా ఒకటి కంటే ఎక్కువ భావనలు లేదా బహుళ సోపానాలకు సంబంధించిన రాత సమస్యలు / సందర్భోచిత ఉదాహరణ సమస్యలు సాధించడం.<br>• నిత్య జీవితంలోని ఎదురయ్యే సందర్భాలకు సమాధానాలు అంచనా వేయగలుగుతాడు. | **నిత్య జీవితంలో గణితం**<br>**(5 గం॥)**<br>**(ద్రవ్యము, పొడవు, బరువు, పరిమాణం, వైశాల్యం)**<br>• ఒకటి కంటే ఎక్కువ గణిత పరిక్రియలను లేదా ఒకటి కంటే ఎక్కువ భావనలను కలిగి ఉన్న రాత సమస్యలు.<br>• దైనందిన జీవితంలో అంచనా వేయడం. |
| **దత్తాంశ నిర్వహణ (6 గంటలు)**<br>• దత్తాంశ సేకరణ.<br>• పట్టికలో దత్తాంశమును రికార్డు చేయడం.<br>• దత్తాంశము ఆధారముగా విశ్లేషణ చేయడం. | **దత్తాంశ నిర్వహణ (6 గంటలు)**<br>• దత్తాంశ సేకరణ<br>• దత్తాంశమును పట్టికలో పొందుపరచడం.<br>• దత్తాంశ విశ్లేషణ. | **దత్తాంశ నిర్వహణ**<br>• గణన చిహ్నాలను ఉపయోగించి దత్తాంశాన్ని నమోదు చేయుట.<br>• దత్తాంశాన్ని సేకరించి, దానిని తగిన స్కేలు మరియు యూనిట్‌లను ఉపయోగించి పటచిత్రముల ద్వారా చూపుట. | **దత్తాంశ నిర్వహణ**<br>• చిత్రపటాల ఆధారంగా ఇచ్చిన దత్తాంశాన్ని విశ్లేషించడం.<br>• బాక్స్ చార్ట్ (Best graph) ఆధారంగా ఇచ్చిన దత్తాంశాన్ని విశ్లేషించడం.<br>• ఇచ్చిన దత్తాంశాన్ని గణన చిహ్నాల నుపయోగించి చూపడం. | **దత్తాంశ నిర్వహణ (6 గంటలు)**<br>• పట చిత్రాలను చదవడం.<br>• పట చిత్రాలకు స్కేలు యొక్క ఆవశ్యకతను అర్థం చేసుకోవడం.<br>• కమ్మీ చిత్రాలను చదవగలగడం.<br>• గణన చిహ్నాలనుపయోగించి దత్తాంశ నిర్వహణ. |

| 1వ తరగతి | 2వ తరగతి | 3వ తరగతి | 4వ తరగతి | 5వ తరగతి |
|---|---|---|---|---|
| | | • ఉపాధ్యాయుడితో చర్చించి ఇచ్చిన దత్తాంశాన్ని చదివి ఫలితాలను చెప్పుట. | | |
| **అమరికలు (10 గం॥లు)**<br>• చేతి వ్రేళ్ళనుపయోగించి మన చుట్టూ ఉన్న చిన్న అమరికలను, వాటి క్రమమును తెలియపరచడం.<br>• మన చుట్టూ ఉన్న అమరికలను విద్యార్థులచే గుర్తింపచేయడం. | **అమరికలు (10 గం॥లు)**<br>• ఆకారములు, సంఖ్యల యొక్క అమరికలను పరిశీలించడం.<br>• సంఖ్యలను భిన్న మార్గములుగా విభజించి అమరికలను ఏర్పరచడం.<br>• కూరగాయలు, ఆకులు, వేలిముద్రలనువయోగించి అమరికలను తయారుచేయడం.<br>• సాధారణ సౌష్ఠవ ఆకారాలను గుర్తించడం మరియు క్రమాలను గుర్తించడం.<br>• సరళరేఖలు మరియు ఇతర జ్యామితీయ ఆకృతులను ఉపయోగించి క్రమాలను రూపొందించడం.<br>• పరిసరాలలోని క్రమాలను గుర్తించడం.<br>• కాగితపు మడతలు, కత్తిరింపుల ద్వారా సౌష్ఠవాన్ని చూపడం.<br>• అద్దమును ఉపయోగించి సౌష్ఠవ చిత్రములను పూర్తిచేయడం. | **అమరికలు**<br>• సాధారణ సౌష్ఠవ ఆకారాలను గుర్తించుట మరియు అమరికలను గుర్తించుట.<br>• సరళరేఖలు మరియు ఇతర జ్యామితీయ ఆకారాల ద్వారా అమరికలను, రూపాలను తయారుచేయుట.<br>• ఒక సంఖ్యను వివిధ రకాలుగా (2 భాగాలుగా మాత్రమే) విభజించుట.<br>• చుట్టుప్రక్కలలోని వస్తువులలో అమరికలను గుర్తించుట.<br>• 2, 5 మరియు 10 గుణకార పట్టికలలోని అమరికలను గుర్తించుట. | **అమరికలు (3 గం॥లు)**<br>• వివిధ సందర్భాలలో కనబడే అమరికలను గుర్తించడం, వాటిని కొనసాగించడం. | **అమరికలు (3 గం॥లు)**<br>• భ్రమణం మరియు అంతరముల ఆధారంగా కనిపించే అమరికలను గుర్తించడం, పొడిగించడం మరియు నూతనంగా ఏర్పర్చడం.<br>• అమరికలలో ఉన్న ఒక యూనిట్ లేదా బ్లాక్‌ను గుర్తించడం. |

## (B) ప్రాథమిక స్థాయిలో విద్యా ప్రమాణాల సాధనకు సూచికలు

- --

- నిర్ణీత సమయంలో నిర్ణయించిన గణిత విషయం / భావనకు సంబంధించి పిల్లలు ఏమి తెలుసుకోవాలి? వారు ఏమేమి చేయగలగాలో వీటి ద్వారా ఏమి నైపుణ్యాలు సాధించాలో స్పష్టంగా తెలిపే ప్రవచనమే విద్యాప్రమాణం.

| కంటెంట్ | సమస్యాసాధన | కారణములు చెప్పడం సాధించడం / నిరూపణ చేయడం | వ్యక్తపరచడం | సంధానం | దృశ్యీకరణ / ప్రాతినిధ్యపరచడం |
|---|---|---|---|---|---|
| గణిత అంశములు | a) సమస్యలలో రకములు : సమస్యలను, ఫజిల్స్, పదసమస్యలు, చిత్ర / పటసమస్యలు, సాధనా సమస్యలు, దత్తాంశమును చదవడం, పట్టికలు, గ్రాఫులు మొదలగునవిగా ఉంటాయి.<br>• సమస్యను చదవడం<br>• దత్తాంశములోని అన్ని అంశములను గుర్తించడం<br>• సమస్యాసాధనకు అవసరమయ్యే దత్తాంశ అంశములను గుర్తించడం<br>• సమస్యలో ఇమిడియున్న భావనను అర్థం చేసుకోవడం<br>• సాధనాక్రమమును ఎంపిక చేసుకోవడం<br>• సమస్యను సాధించడం<br>b) క్లిష్టత<br>• సంధానములు ఏర్పరచడం<br>• సోపానముల సంఖ్య<br>• పరిక్రియల సంఖ్య<br>• సాధనా స్వభావం | • గణిత సామాన్యీకరణములను అర్థం చేసుకోవడం<br>• సమస్యా సాధనను పరిశీలించడం<br>• తార్కిక చింతను అభివృద్ధిపరచడం<br>• ఆగమన, నిగమన తార్కికతను ఉపయోగించడం | • గణిత భావనలను రాయడం, చదవగలగడం<br>$3 + 4 = 7$<br>$3 \times 4 = 12$<br>3/4<br>• గణిత వాక్యములను తయారు చేయుడం<br>• గణిత భావనలను సొంత వాక్యములలో రాయడం<br>• గణిత తార్కికతను వివరించడం<br>• సంఖ్యల కూడిక మరియు తీసివేతలను వివరించడం | • గణితములోని వివిధ పరిక్రియలను అనుసంధానముచేయడం<br>• నిత్యజీవిత సంఘుకులతో అనుసంధానం చేయడం<br>• గటాల భావనలకు మధ్య అంతః సంబంధమును ఏర్పరచడం | • సంఖ్యారేఖ, దిమ్మ చిత్రములు, పట చిత్రములు, ద్విమితీయ, త్రియితీయ చిత్రాలను ప్రాతినిధ్య పరచడం<br>• పట్టికలను, సంఖ్యారేఖ, పటములను నిర్మించడం మొదలగునవి |

## (C) తరగతి వారీగా విద్యాప్రమాణాలు - అభ్యసన సూచికలు

### 1వ తరగతి

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| జ్యామితీ ఆకారాలు - ఆకృతులు | • పైన - కింద, లోపల - బయట, పెద్ద - చిన్న, ఎక్కువ - తక్కువ, దూరం - దగ్గర, ఎక్కువలోతు - తక్కువలోతు, ముందు - తరువాత మొదలగు భావనలకు చెందిన పదజాల వినియోగం, వాటి మధ్య సంబంధాలను వృద్ధిపరచడం. | • పిల్లలు లక్షణాల ఆధారంగా ద్విమితీయ ఆకారాలను వేరుపరచగలుగుతారు.<br>• ఆకారాలను పేర్చడం (అంచులు, ముఖాలు, మదలగునవి పరిశీలించేలా) | • పిల్లలు ద్విమితీయ, త్రిమితీయ ఆకారాలను పోలుస్తారు. (గణిత పదజాలం అవసరం లేకుండా) కారణాలు తెలుపుతారు.<br>• ఆకారాలను పరిశీలించి ఏ వస్తువులు దొర్లుతాయి? ఏవి జారుతాయో? వివరించగలుగుతారు. | • వస్తువులను పరిశీలించి వాటి గురించి మాట్లాడగలుగుతారు.<br>• కింద-పైన, లోపల - బయట, పెద్ద - చిన్న, ఎక్కువ - తక్కువ, దూరం-దగ్గర, ముందు-తరువాత మొదలగు పదజాలాన్ని అవసరమైన సందర్భాలలో వినియోగించగలుగుతారు. | • వివిధ ఆకారాలను అవగాహన చేసుకోవడంలో 3D-2D ఆకారాల మధ్య సంబంధాలను ఏర్పరుస్తారు. | • వివిధ 2D ఆకారాలను గీస్తారు.<br>• ఇచ్చిన బొమ్మలోని వివిధ ఆకారాలను వివిధ రంగులతో చూపిస్తారు. |
| సంఖ్యలు | • సంఖ్యా భావనను వృద్ధిపరచడం.<br>• 1-9 వరకు మరియు '0'తో కూడిన సంఖ్యలను లెక్కించడం, వీటితో కూడిన ప్రక్రియలను చేయడగలగడం.<br>• 10-100 (పదులలో) వరకు సంఖ్యల పరిచయం. | • 1-9 వరకు మరియు 10-20 వరకు సంఖ్యలను, వస్తువులను ఉపయోంచి గ్రూపులలో లెక్కించడం ద్వారా తెలుసుకుంటారు.<br>• వస్తువులను లెక్కించి వాటి సంఖ్య ఆధారంగా ఆరోహణ మరియు అవరోహణ క్రమంలో అమర్చగలుగుతారు. | • వస్తువులను లెక్కించడం ద్వారా 1-20 వరకకు సంఖ్యలను పోల్చగలుగుతారు.<br>• సమాన సంఖ్యలో వస్తువులను గుర్తించగలుగుతారు.<br>• సంఖ్యలను (1-20 వరకు) వస్తువులను | • 1-9 వరకు, 10-20 వరకు, 10-100 వరకు పదులలో మరియు 21-99 వరకు సంఖ్యలను చదవగలుగుతారు, రాయగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్యల ఆధారంగా తరువాత, | • సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమంలో అమర్చేటప్పుడు ఒక సంఖ్య విలువను మరొక సంఖ్య విలువతో సంధానపరుస్తారు. | • 1-9 వరకు 10-20 వరకు, 21-99 వరకు మరియు 10-100 (పదులలో) వరకు గల సంఖ్యలను గోళీలు, గింజలు, రాళ్ళు, పూసలు మొదలగు వాటిని ఉపయోగించి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • 21–99 వరకు సంఖ్యలను తెలుసుకోవడం.<br>• 20 వరకు సంఖ్యలను కూడడం, తీసివేయడం. | • వస్తువులనుపయోగించి మొత్తం 9కి మించకుండా, భేదం 1కి తగ్గకుండా కూడిక, తీసివేత ప్రక్రియలు చేయగల్గుతారు.<br>• ఇచ్చిన సంఖ్యలో ఒకట్లను, పదులను లెక్కించగలుగుతారు.<br>• 20 వరకుగల సంఖ్యలను (నిలువు వరుసలు, అడ్డువరుసల్లో) కూడగలుగుతారు.<br>• 20 వరకు గల సంఖ్యలను 20కి మించకుండా (నిలువు మరియు అడ్డువరుసల్లో) తీసివేతలు చేయగలుగుతారు. | లెక్కించడం ద్వారా పోల్చి తగిన కారణాలు చెప్పగగుతారు. నిర్ధారణలు చేయగలుగుతారు.<br>• సంఖ్యలను కూడడం ద్వారా వచ్చిన ఫలితాలను సరిచూడగలుగుతారు, తగిన కారణాలు చెప్పగలుగుతారు.<br>• సంఖ్యల తీసివేతలలోని ఫలితాలను సరిచూడగలుగుతారు, తగిన కారణాలు చెప్పగలుగుతారు. | ముందు, మధ్య సంఖ్యలను చెప్పగలుగుతారు.<br>• '1' కన్నా ముందు '0' అనే సంఖ్య ఉందని చెప్పగలుగుతారు.<br>• "ఒకట్లు", "పదులు" పదజాలాన్ని పెంపొందించుకుంటారు.<br>• +, – గుర్తులను ఉపయోగించగలుగుతారు మరియు కూడిక, తీసివేతల సందర్భాలను గణిత భాషలో రాయగలుగుతారు. అదే విధంగా గణిత భాషలో ఉన్న వాటిని సొంతమాటలలో చెప్పగలుగుతారు. | • కూడిక, తీసివేత భావనల అవగాహనలో సంఖ్యా భావనను సంధానపరుచుకుంటారు.<br>• కూడిక, తీసివేత భావనలను నిజ జీవితంలో అవసరమైన సందర్భాలలో వినియోగించగలుగుతారు. | • బొమ్మల ద్వారా ఒకట్లు, పదుల సమూహాలను గీసి చూపగలుగుతారు.<br>• సంఖ్యల కూడిక, తీసివేతలను పూసలు, పుల్లల కట్టలతో చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| నిత్యజీవితంలో గణితం | • ద్రవ్యం (కరెన్సీ నోట్లు మరియు నాణెములు) | • కరెన్సీనోట్లు, నాణాలను గుర్తించగలుగుతారు మరియు వాటి విలువను అవగాహన చేసుకోగలుగుతారు. <br> • ఇచ్చిన ద్రవ్యమునకు సమాన విలువ ఉండే విధంగా తక్కువ విలువలు కలిగిన నాణాలు, నోట్లు సమూహంగా అమర్చగలరు. | • కరెన్సీనోట్లు, నాణాల విలువల ఆధారంగా వాటిని పోల్చగలుగుతారు. వేరుచేయగలుగుతారు. | • ఇచ్చిన కరెన్సీ నోటు, నాణాల విలువలను చెప్పగలుగుతారు. (5, 10, 20, 50 రూపాయల నోట్లు, 1, 2, 5, రూపాయిలు మరియు 50 పైసల నాణాలు) | • ద్రవ్యంను గురించిన అవగాహన మరియు వినియోగం నందు సంఖ్యాభావనను సంధానపరుచుకుంటారు. | • ఇచ్చిన ద్రవ్యం యొక్క విలువను కరెన్సీనోట్లు, నాణాల ద్వారా చూపగలుగుతారు. |
| క్షేత్రగణితం (కొలతలు) | • పొడవు, బరువు, పరిమాణం, సమయం | • పొడవుల ఆధారంగా ఇచ్చిన వస్తువులను వర్గీకరించగలుగుతారు. <br> • చిన్న చిన్న పొడవులను (అప్రమాణ కొలతలు జాన, మూర, బెత్తలలో) కొలవగలుగుతారు. <br> • రోజులోని వివిధ సమయాలను గుర్తించ గలుగుతారు. (ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం, రాత్రి) | • ఇచ్చిన వస్తువుల పొడవులను పోల్చగలుగుతారు, సరిచూడగలుగుతారు. <br> • బరువులను పోల్చడం ద్వారా తేలికైన వస్తువులు, బరువైన వస్తువులను గుర్తించగలుగుతారు. <br> • వస్తువుల / పాత్రల పరిమాణాలను పోల్చడం (ఎక్కువ, తక్కువ) చేయగలుగుతారు. | • వస్తువుల పొడవులు, బరువులు, పరిమాణాలను అంచనావేసి చెప్పగలుగుతారు. <br> • 'ఉదయం', 'మధ్యాహ్నం', 'సాయంత్రం' మొదలగు పదజాలాన్ని ఉపయోగించి 'సమయం'ను చెప్పగలుగుతారు. | • పొడవు, బరువు పరిమాణం, సమయం భావనలను నిత్యజీవితంలో ఉపయోగించగలుగుతారు. | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | | • ఏయే సమయాలలో ఏయే పనులు చేస్తారో చెప్పగలుగుతారు. (ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం)<br>• ఆయా సమయాలలో ఏమేమి చేయాలో చెప్పగలుగుతారు. | | |
| దత్తాంశ నిర్వహణ | • సమాచార సేకరణ.<br>• సమాచార నమోదు.<br>• నిర్ణయాలు, విశ్లేషణలు చేయడం. | • పరిసరాల నుండి కావలసిన సమాచారాన్ని సేకరించి దాని ఆధారంగా తగిన నిర్ణయాలు రాయగలుగుతారు. | • సేకరించిన సమాచారాన్ని విశ్లేషించగలుగుతారు. | • సేకరించిన సమాచారం గురించి వివరించగలుగుతారు. | | • సేకరించిన సమాచారాన్ని ఇచ్చిన స్థలంలో (పట్టికలో) నమెదు చేయగలుగుతారు. |
| అమరికలు | • పరిసరాలలోని వివిధ ఆకారాలలోని అమరికలు కనుగొనడం మరియు సంఖ్యలలోని అమరికలను కనుగొనడం (అవగాహన చేసుకోవడం) | • ఆకారాలలోని అమరికలను కనుగొనగలుగుతారు. అదే విధంగా సంఖ్యలలోని అమరికలను కనుగొనగలుగుతారు.<br>• ఇచ్చిన అమరికలోని క్రమాలను పూర్తిచేయగలుగుతారు. | • అమరికలను గుర్తించి వాటిలోని క్రమాలకు తగిన కారణాలు తెలుపగలుగుతారు. | • ఇచ్చిన అమరికను గురించి వివరించగలుగుతారు. | | |

**2వ తరగతి** **విద్యా ప్రమాణాలు - అభ్యసన సూచికలు**

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| జ్యామితీ ఆకారాలు - ఆకృతులు | • 3D ఆకారాల ద్వారా 2D ఆకారాలపై అవగాహన.<br>• 2D ఆకారాలను చుక్కల కాగితంపై గీయడం. | • ఇచ్చిన పటాలను / బొమ్మలను పరిశీలించి ఒకే విధమయిన ఆకారాలను ఒకే రంగు ద్వారా చూపుతూ ఆ ఆకారాలు ఎన్ని ఉన్నవో, లెక్కించగలుగుతారు. | • ఇచ్చిన ఆకారాలలో వేరుగా ఉన్నదానిని గుర్తించగలుగుతారు. కారణాలు తెలుపగలగుతారు.<br>• ఇచ్చిన బొమ్మలో వివిధ ఆకారాలను గుర్తించగలుగుతారు.<br>• పటములు / చిత్రములతో కూడి ఉన్న సామాన్య అమరికలలోని క్రమాలను గుర్తించగలుగుతారు మరియు కొనసాగించగలుగుతారు. | • పరిసరాలలోని వస్తువులను పరిశీలించి వాటిలోని 3D మరియు 2D ఆకారాల గురించి మాట్లాడగలుగుతారు. | • 2D ఆకారాల భావనలను పరిసరాలలోని వస్తువుల ఆకారాలలో సంధానపరచగలుగుతారు. | • చుక్కల కాగితం (Dot sheet) పై వివిధ ఆకారాలను గీయగలుగుతారు.<br>• నిజజీవితంలో గమనించిన వస్తువులను జ్యామితీయ ఆకారాల ద్వారా చూపగలుగుతారు. |
| సంఖ్యలు | • 999 వరకు సంఖ్యలను చదవగలగడం, రాయగలగడం, విస్తరణ రూపంలో రాయగలగడం, ఆరోహణ, అవరోహణ క్రమంలో రాయగలగడం, స్థాన విలువలు చెప్పగలగడం. | • ఇచ్చిన మూడంకెల సంఖ్యలలో స్థానవిలువలు, సహజ విలువలు చెప్పగలుగుతారు.<br>• మూడంకెల సంఖ్యలను చదవగలుగుతారు, రాయగలుగుతారు. | • ఇచ్చిన సంఖ్యలను ఉపయోగించి మూడంకెల సంఖ్యలను రాయగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్యలలోని క్రమాలను అవగాహన చేసుకొని వాటిని పూర్తిచేయగలుగుతారు. | • మూడంకెల సంఖ్యలను అక్షరాలలో రాయగలుగుతారు మరియు అక్షరాలలోనున్న దానిని సంఖ్యా రూపంలో రాయగలుగుతారు. | • గుణకారంలో ఆవర్తన, సంకలనంను, భాగహారంలో ఆవర్తన వ్యవకలనం భావనలను సంధానం చేయగలుగుతారు. | • కరెన్సీ నోట్లు, నాణాలు పరిశీలించి వాటి విలువలను సరిపడు సంఖ్య ద్వారా చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • రెండంకెల సంఖ్యలను కూడగలగడం, తీసివేయగలగడం, (స్థాన మార్పిడితో ఉన్నవి.)<br>• ఆవర్తన సంకలనం ద్వారా గుణకార భావన అవగాహన, ఆరవ్తన సంకలన విధానంలో 1–9 వరకు ఎక్కాలు రాయగలగడం, రెండంకెల సంఖ్యను ఒక అంకెచే గుణకారం చేయడం.<br>• భాగహార భావనను అవగాహన చేసుకోవడం, '÷' గుర్తును గుర్తించగలగడం, వస్తువులను సమానంగా పంచగలగడం. | • ఇచ్చిన మూడంకెల సంఖ్యను విస్తరణ రూపంలోనూ – సూక్ష్మ రూపంలో రాయగలుగుతారు.<br>• ఇచ్చిన మూడంకెల సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమంలో రాయగలగుతారు.<br>• రెండంకెల సంఖ్యల స్థాన మార్పిడి కూడికలు (విస్తరణ రూపం ద్వారా మరియు సూక్ష్మరూపం ద్వారా) చేయగలుగుతారు.<br>• రెండంకెల సంఖ్యల స్థానమార్పిడితో ఉన్న తీసివేతలు (సమూహాలను విడగొట్టడం, తిరిగి ఏర్పరచడం ద్వారా) చేయగలుగుతారు. | • ఇచ్చిన రెండు సంఖ్యల మొత్తంను మరొక రెండు సంఖ్యల మొత్తంను పోల్చగలుగుతారు, వాటి మధ్య భేదమును గుర్తించగలుగుతారు.<br>• రెండంకెల సంఖ్యల కూడికలు, తీసివేతలలోని ఫలితాలను అంచనావేయగలుగుతారు. సరిచూడగలుగుతారు. పై సమస్యా సాధనలో తప్పులను గుర్తించి దోషాలు సవరించగలుగుతారు. | • ఇచ్చిన మూడంకెల సంఖ్యలను పోల్చి వాటిని <, >, = గుర్తులను ఉపయోగించి రాయగలుగుతారు.<br>• ఇచ్చిన సందర్భాలకు మరియు పదసమస్యలను +, –, ×, ÷ గుర్తులను ఉపయోగించి రాయగలుగుతారు.<br>• కూడిక, తీసివేత, గుణకారం, భాగహారం సమస్యల సాధనలోని సోపానాలను వివరించగలుగుతారు. ఎక్కాలు ఎలా రూపొందిస్తున్నారో వివరిస్తారు. | | • ఇచ్చిన మూడంకెల సంఖ్యలను కరెన్సీనోట్లు, నాణాలను ఉపయోగించి చూపగలుగుతారు.<br>• కూడిక, తీసివేత, గుణకారం, భాగహారాలను సంఖ్యారేఖపై చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • సమాన సంఖ్యలో వస్తువులన్న సమూహాలను కూడడం (ఆవర్తన సంకలనం) ద్వారా గుణకారం చేయగలుగుతారు. 1-9 వరకు ఎక్కాలు రాయగలుగుతారు. రెండంకెల సంఖ్యను ఒక అంకె సంఖ్యచే గుణకారం చేయగలుగుతారు.<br>• వస్తువులను సమానంగా పంచడం ద్వారా భాగహార సమస్యలు (రెండంకెల సంఖ్యను ఒక సంఖ్యచే భాగించడం) సాధించగలుగుతారు. | | | | |
| నిత్యజీవితంలో గణితం | • కరెన్సీ నోట్లు, నాణేలను గుర్తించడం.<br>• ₹50లకు మించకుండా ఇచ్చిన ద్రవ్యమునకు సరిపడా చిల్లరను (చిన్న విలువలుగల ద్రవ్యము) అమర్చగలగడం. | • కరెన్సీనోట్లు, నాణాలను గుర్తించగలుగుతారు.<br>• ఇచ్చిన కరెన్సీ నోట్లు, నాణేలను కలిపి మొత్తం విలువను రాయగలుగుతారు. | • ఇచ్చిన ద్రవ్యమునకు సరిపడ చిల్లరను వివిధ పద్ధతుల్లో ఇవ్వగలగుతారు. | | • కరెన్సీ విలువను చెప్పడంలో సంఖ్య భావనను సంధానం చేసుకోగలుగుతారు. | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • ఇచ్చిన (చిన్న విలువలు గల ద్రవ్యము) 3 లేదా 4 కరెన్సీనోట్లు మరియు నాణేలను కూడగలగడం, తీసివేయగలగడం. | | | | | • వస్తువు ధరకు సరిపడ విలువగల కరెన్సీని ఇవ్వగలుగుతారు. |
| కొలతలు (పొడవు, బరువు, పరిమాణం) | • పొడవులు, దూరాలను అప్రామాణిక కొలతలను ఉపయోగించి కొలవగలగడం.<br>• అప్రామాణిక కొలతలనుపయోగించడం ద్వారా వస్తువులను పోల్చగలగడం.<br>• సామాన్య త్రాసును ఉపయోగించి వస్తువుల బరువులను కనుగొనడం ద్వారా ఆ వస్తువులను పోల్చగలగడం. | • పూలదండ పొడవు, బల్ల పొడవు, వెడల్పులు, గది పొడవు, వెడల్పులు అప్రామాణిక కొలతలు (మూర, జాన, బెత్త అడుగు) ఉపయోగించి కొలువగలుగుతారు. | • పొడవులను, బరువులను, పరిమాణంను అంచనావేయగలరు, పోల్చగలరు.<br>• ఏ వస్తువు ఎక్కువ లేదా తక్కువ బరువు ఉంటుందో సహేతుక కారణాలతో అంచనావేయడం. | | • బరువులు ఘనపరిమాణాల మధ్య సంబంధాలను అనుసంధిస్తారు. | • వస్తువు పరిమాణంలో యూనిట్ వస్తువుల చొప్పున దృశ్యీకరణం చేసి మొత్తం బరువును అంచనావేయాలి. |
| సమయం | • రోజులు, వారం, నెల, సంవత్సరంల గురించి తెలుసుకోవడం – అవగాహన. | • ఒక వారంలో ఎన్ని రోజులో, ఒక సంవత్సరానికి ఎన్ని నెలలో చెప్పగలుగుతారు. | | • ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం ఏయే సమయాల్లో ఏమి చేస్తారో చెప్పగలుగుతారు. | • రోజువారీ జీవితంలో ఏ పనులు ఎక్కువ సమయం, పనులకు తక్కువ సమయం | • క్యాలండర్‌ను పరిశీలించి నెలలు, వారాలు గుర్తించి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • తేది / రోజులో సంభవించే సంఘటనల క్రమమును అవగాహన చేసుకోవడం. | | | | పడుతుందో చెప్పగలుగుతారు. దీనిలో 'సమయం' భావనలను సంధానం చేయగలుగుతారు. | |
| దత్తాంశ నిర్వహణ | • సమాచారాన్ని సేకరించడం, నమోదుచేయడం, నిర్ధారణలు, విశ్లేషణలు చేయడం. | • పరిసరాల నుండి సమాచారాన్ని సేకరించి దాని ద్వారా నిర్ధారణలు చేయగలుగుతారు. | • ఇచ్చిన సమాచారాన్ని విశ్లేషించగలుగుతారు. కారణాలు తెలుపగలుగుతారు. | • పట్టికలోని సమాచారాన్ని / సేకరించిన సమాచారాన్ని గురించి వివరించగలుగుతారు. | | • ఇచ్చిన సమాచారాన్ని పట్టికలో నమోదుచేస్తారు. |
| అమరికలు | • ఆకారాలు మరియు సంఖ్యలలో ఉన్న అమరికలను పరిశీలించడం, కొనసాగించడం.<br>• చేతివేళ్ళు, ఆకులు, కూరగాయలు మరియు క్రమ ఆకారాలలో నూతన అమరికలను రూపొందించగలగడం. | | • ఆకారాలు మరియు సంఖ్యలలో ఉన్న అమరికల మధ్య సంబంధాలు ఏర్పరచగలుగుతారు.<br>• అమరికలను తార్కిక ఆలోచనలో కొనసాగించగలుగుతారు. | | | |

3వ తరగతి

## విద్యా ప్రమాణాలు - అభ్యసన సూచికలు

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| ఆకారాలు<br>ఆకృతులు<br>అమరికలు | | • ఆకారాల ధర్మాలను బట్టి వస్తువులను వేరువేరుగా చేయుట.<br>• వివిధ వైపుల నుండి వస్తువులను చూసి గుర్తించుట.<br>• సాధారణ ద్విమితీయ ఆకారాలైన చతురస్రం, త్రిభుజం మరియు వృత్తంలను గుర్తించుట.<br>• ఖాళీ లేకుండా నేలపై రాతి పలకలను పరిచే ఆకారాలను, ఖాళీ లేకుండా పరచలేని ఆకారాలని గుర్తించుట.<br>• వృత్తాలు, చతురస్రాలు, దీర్ఘ చతురస్రాలు గీయడానికి వివిధ వస్తువులను గుర్తించుట. | • సాధారణ చిత్రాలు, బొమ్మల లోని జ్యామితీయ ఆకారాలు పరిశీలించి వివరించుట.<br>• దీర్ఘ ఘనాకార వస్తువుల లోని వివిధ ఆకారాలను గమనించుట. దీర్ఘ ఘనాకారాలను గుర్తించుట.<br>• నేలపై వృత్తాకార పలకలను, చతురస్ర, దీర్ఘచతురస్ర, త్రిభుజాకార పలకలను పరచడంలోని బేధాలను గుర్తిస్తారు.<br>• ఒక పూర్తి వస్తువులో రెండు సగాలు ఉన్నాయో లేదో గుర్తిస్తారు. | | | • గ్రిడ్ కాగితం పై ద్విమితీయ ఆకారాలను గీయగల్గుట.<br>• ఒక వస్తువును రెండు సగములగా విభజించి అది రెండు సగముల మొత్తంగా చూపగల్గుట.<br>• ఒక చిత్రం లో వివిధ జ్యామితీయ ఆకారాలు గుర్తించి వాటికి వివిధ రంగులను వేయుట. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| సంఖ్యలు, చతుర్విధ ప్రక్రియలు (సంకలనం, వ్యవకలనం, గుణకారం, భాగహారం) | | • వందలు, పదులు, ఒకట్లు సమూహాలలో ఇచ్చిన సంఖ్యనుండి లెక్కించుట.<br>• 999 వరకు సంఖ్యల క్రమాన్ని పూర్తి చేసి రాయుట.<br>• చేర్చడం, కలపడం ప్రక్రియల ద్వారా రెండు సంఖ్యల మొత్తాన్ని కనగొనుట. సమూహాలు చేసి, సమూహాలు చేయకుండా రెండు సంఖ్యల మొత్తాన్ని కనుగొనుట. (999 వరకు)<br>• సంకలన, వ్యవకలనాలను అవగాహన చేసుకొని వాటిని వివరించుట. అడ్డంగా, నిలువుగా మూడంకెల సంఖ్యవరకు కూడి లేదా తీసివేసి చూపించుట.<br>• రెండంకెల సంఖ్యలను ఒక అంకె సంఖ్యతో గుణించ గలుగుట. | • 50 వరకు గల వస్తువులను సమూహాలలో అంచనా వేయగల్గుట.<br>• 999 వరకు సంఖ్యలను వాటి స్థానవిలువల ఆధారంగా పోల్చుట.<br>• ఇచ్చిన సంఖ్యలను ఆరోహణ, అవరోహణ క్రమంలో రాయుట.<br>• ఇచ్చిన అంకెలు పునరావృతం చేస్తూ, పునరావృతం కాకుండా అతిపెద్ద, అతిచిన్న రెండంకెల, మూడంకెల సంఖ్యలను రాయుట.<br>• సంకలన, వ్యవకలన ప్రక్రియల సమస్యల ఫలితాలకు సరైన కారణం చెప్పగలుగుట. తర్కం చెప్పగలుగుట.<br>• 50 వరకు సంకలన, వ్యవకలనాలను ఉపయోగించి | • 3 అంకెల సంఖ్యలను చదవగల్గుట మరియు రాయగల్గుట.<br>• >, <, = గుర్తులను ఉపయోగించి 3 అంకెల సంఖ్యలను పోల్చుట.<br>• దగ్గరి 10కి, దగ్గరి 100కి సంఖ్యలను సవరించుట. | • సంకలన, వ్యవకలన గుణాకార భావనలను నిత్యజీవితంలో వినియోగించుట.<br>• 3 అంకెల సంఖ్యలను వినియోగిస్తాడు. (పాఠశాల విద్యార్థుల సంఖ్య, వస్తువుల కొనుగోలు, కూలీల కూలీ చెల్లింపు మొదలైన విషయాలలో) | • ఘనాలు, ఘనాల బ్లాక్ ద్వారా 999 వరకు సంఖ్యలను చూపడం. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • భాగహారానికి సంబంధించిన సమస్యలను సాధించుట (భాజకము ఒక అంకె సంఖ్య మరియు శేషం లేకుండా) | సంఖ్యాక్రమాలను తయారు చేయుట.<br>• సంకలన, వ్యవకలన గుణాకార సమస్యలలోని తప్పులను గుర్తించుట. | | | |
| నిత్య జీవితంలో గణితం (ద్రవ్యం, పొడవు బరువు, పరిమాణం, కాలం) | | • కూడడం, తీసివేయడం, సమస్యలను సమూహాలు చేయకుండా రాయడం, చెప్పడం.<br>• ధరల పట్టికలను, బిల్లులను తయారు చేయుట. | | | • ద్రవ్యం, పొడవు, బరువు, పరిమాణం మరియు కాలానికి సంబంధించిన నిత్యజీవిత సమస్యలను సాధించగలుగుట. | |
| కొలతలు (పొడవు, బరువు పరిమాణము) | | • పొడవు, బరువు మరియు పరిమాణాలను తగిన ప్రామాణిక కొలతలలో కొలవగలుగుట. | • టేబుల్, నల్లబల్ల మొ॥న వస్తువుల పొడవులను సెం.మీ.లలో మరియు వివిధ వస్తువుల బరువులను కి.గ్రా.లలో ద్రవాల పరిమాణాన్ని లీటర్లలో అంచనా వేయుట. | • పొడవు, బరువు మరియు పరిమాణాలకు ప్రామాణిక కొలతలు అవసరమని గుర్తించుట.<br>• పొడవును సెం.మీ., బరువును కి.గ్రా. మరియు పరిమాణాన్ని లీటర్లలో తెలుపుట. | | |
| దత్తాంశ నిర్వహణ | | • పట్టిక రూపంలో తెలుపుటకు దత్తాంశాన్ని సేకరించును. | | • దత్తాంశ ఫలితాన్ని వ్యాఖ్యానించును. | | • పట్టిక రూపంలో, పట చిత్ర రూపంలో దత్తాంశాన్ని చూపించును. |

**4వ తరగతి** **విద్యా ప్రమాణాలు - అభ్యసన సూచికలు**

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| జ్యామితీ ఆకారాలు - ఆకృతులు | • ఆకారాలు, ఆకృతులు మొదలగు వాటిపై అవగాహన. | • పిల్లలు పరిసరాలలోని వస్తువుల నుండి 3D (త్రిమితీయ) ఆకారాలను గుర్తించగలుగుతారు.<br>• 3D ఆకారాలలో అంచులు, మూలలు, గుర్తించగలుగుతారు.<br>• ప్రక్క నుండి చూడడం, పై నుండి ముందు నుండి చూడడం ద్వారా 3D వస్తువులను గుర్తించగలుగుతారు.<br>• దీర్ఘఘనం, ఘనం ఆకారంగల పెట్టెల వల రూపములను గుర్తించగలుగుతారు.<br>• త్రిమితీయ (3D) వస్తువుల నుండి 2D (ద్విమితీయ) ఆకారాలను గుర్తించగలుగుతారు. | • ఏ వస్తువులు జారుతాయి? ఏవి దొర్లుతాయి? వీటి ఆధారంగా 3D ఆకారాలను వర్గీకరించగలుగుతారు.<br>• ఇచ్చిన అమరికలలోని క్రమాలకు కారణాలు తెలుపగలుగుతారు. | • త్రిమితీయ (3D) ఆకారాలుగల వస్తువుల లక్షణాలను వివరించగలుగుతారు.<br>• ఇచ్చిన అమరికల గురించి వివరించగలుగుతారు.<br>• త్రిమితీయ ఆకారాలుగల వస్తువులకు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు. (ఉదా : దీర్ఘఘనం, ఘనం) | | • తెలిసిన ద్విమితీయ ఆకారాల ద్వారా ఒక పటం / చిత్రం తయారుచేయగలగుతారు.<br>• చుక్కల కాగితంను ఉపయోగించి ఆకారాలను తయారుచేయగలరు.<br>• పరావర్తిత కాగితంను కత్తిరించడం ద్వారా, కాగితమును మడవడం ద్వారా సౌష్టవరేఖలను చూపగలుగుతారు.<br>• దీర్ఘఘనం, ఘనంలకు వల రూపాలను గీయగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • ద్విమితీయ ఆకారాల చుట్టుకొలత భావనను అవగాహన పరుచుకొని సమస్యలను సాధించగలుగుతారు. | | | | |
| సంఖ్యలు | • 1000 వరకు సంఖ్యలు | • రెండంకెలు, మూడంకెలగల సంఖ్యలకు సంబంధించిన పద సమస్యలు సాధించగలుగుతారు.<br>• రెండంకెలు, మూడంకెలుగల సంఖ్యలను స్థానవిలువలనుపయోగించి విస్తరించగలుగుతారు. | • రెండంకెలు, మూడంకెలు గల సంఖ్యలను పోల్చగలుగుతారు. కారణాలు చెప్పగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్యలకు ఆరోహణ, అవరోహణ క్రమంలో అమర్చగలుగుతారు. | • రెండంకెలు, మూడంకెలు గల సంఖ్యలను చదవగలరు, రాయగలరు. | | • రెండంకెలు, మూడంకెలు గల సంఖ్యలను సంఖ్యారేఖపై చూపగలుగుతారు.<br>• రెండంకెలు, మూడంకెలు గల సంఖ్యలను వస్తువుల ద్వారా, చిత్రముల ద్వారా కరెన్సీనోట్లు ద్వారా చూపగలుగుతారు. |
| | • కూడిక మరియు తీసివేత | • వివిధ చిత్రములలో / వివిధ సందర్భములలో / సంఖ్యా రూపంలో / రాతరూపంలో ఉన్నటువంటి 999 వరకు గల సంఖ్యల కూడిక, తీసివేత సమస్యలు సాధించగలుగుతారు. | • ఇచ్చిన (రెండంకెలు, మూడంకెలు గలవి) సంఖ్యలయొక్క మొత్తమును, భేదమును అంచనా వేయగలుగుతారు. కారణాలు తెలుపగలుగుతారు. | • కూడిక, తీసివేతలకు సంబంధించిన సూచన సమస్యలను రూపొందించగలుగుతారు.<br>• ఇచ్చిన కూడిక, తీసివేతలకు సంబంధించిన | • కూడిక మరియు సంకలనం (రెండింటిలో)తో కూడిన సమస్యలు సాధించగలుగుతారు. | • ఇచ్చిన సంఖ్యల కూడిక, తీసివేతలను సంఖ్యారేఖపై చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • కూడిక, తీసివేత సమస్యలు (నిలువు వరుసలు మరియు అడ్డువరుసలలో) వివిధ పద్ధతుల్లో సాధించగలుగుతారు. | | సందర్భాలను గణిత భాషలో గుర్తులనుపయోగించి రాయగలుగుతారు. | | |
| | • గుణకారము | • ఒక అంకె మరియు రెండంకెల సంఖ్యలను ఒక అంకె మరియు రెండంకెల సంఖ్యలచే గుణకారంనకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• గుణకార సమస్యలను (సాధారణపద్ధతి, విస్తరణ పద్ధతి ద్వారా) వివిధ పద్ధతులలో సాధించగలుగుతారు.<br>• రెండంకెలు, మూడంకెల సంఖ్యలను 10చే 100చే గుణించగలుగుతారు. | • ఇచ్చిన సంఖ్యల గుణకారం యొక్క ఫలితాలను అంచనా వేయగలుగుతారు మరియు కారణాలు తెలుపగలుగుతారు. | • ఇచ్చిన సందర్భం / సమస్యను గణిత భాషలో గణిత గుర్తులు ఉపయోగించి రాయగలుగుతారు.<br>• గుణకారంనకు సంబంధించిన నూతన సమస్యలు రూపొందించగలుగుతారు. | • వివిధ భావనలు, ప్రక్రియలను ఉపయోగించి గుణకారంనకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | |

| | • పూర్ణ సంఖ్యలు | • పూర్ణసంఖ్యల సంకలన, వ్యవకలన, గుణకార సమస్యలను సాధించును. | • పూర్ణ సంఖ్యలను పోల్చును. పూర్ణ సంఖ్యలను క్రమంలో ఉంచును.<br>• N మరియు W మధ్య తేడాలను చెప్పును. | • పూర్ణసంఖ్యల సమితి ఆవశ్యకతను అవగాహన చేసుకొనును. | • N, W మరియు Zల అనుసంధానమును కనుగొనును. | • పూర్ణ సంఖ్యలను సంఖ్యారేఖపై గుర్తించును.<br>• సంకలనం, వ్యవకలనం, గుణకారాలను సంఖ్యారేఖపై చూపును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్శీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • భిన్నాలు | • సజాతి, విజాతి, భిన్నాల కూడికలు, తీసివేతలు చేయును (చిన్న లెక్కలు).<br>• భిన్నాలను దశాంశ భిన్నాలను పరస్పరం మార్పిడి చేయును.<br>• దశాంశములతో సంకలన, వ్యవకలనాలతో సంకలన, వ్యవకనాలతో కూడిన పద సమస్యలను సాధించును. (మితి, ద్రవ్యరాశి ద్రవ్యము మరియు ఉష్ణోగ్రత). | | | • భిన్నాలు, దశాంశములు, దశాంశ భిన్నముల మధ్య సంధానాలు. | |
| బీజగణితం | • బీజగణిత పరిచయం | • చరరాశి విలువను ప్రతిక్షేపించడం ద్వారా సమాసముల విలువలను కనుగొనును. (ఒకే ప్రక్రియతో కూడిన సరళ సమాసములు). | • ఇచ్చిన క్రమాలను సాధారణీకరించి బీజీయ సమాసంగా వ్యక్తపరచును. | • నిత్య జీవిత సందర్భాలను (సరళమైన) బీజీయ సమాస రూపంలోనూ, బీజీయ సమాసాలను నిత్య జీవిత సమస్యల రూపంలోను వ్యక్తపరచును. | • రాశుల విలువ తెలియనప్పుడు బీజీయ సమాసాల వినియోగాన్ని అవగాహన చేసుకొనును.<br>• తేలిక సందర్భాల ద్వారా సంఖ్యా వ్యవస్థను, బీజీయ వ్యవస్థను పరస్పరం సంధానించును. | • సరి, బేసి సంఖ్యల సాధారణ రూపాలను 2n, 2n+1 లుగా తెల్పును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| అంకగణితం | • నిష్పత్తి - అనుపాతము | • విలోమ నిష్పత్తులను కనుగొనును.<br>• ఏకవస్తు మార్గముపై పద సమస్యలను సాధించును. | • ఇచ్చిన నిష్పత్తులను పోల్చును.<br>• నిష్పత్తుల అనుపాత ధర్మాన్ని సరిచూచును.<br>• నిష్పత్తులను కనుగొనుటలో రాశులు ఒకే ప్రమాణంలో ఎందుకు ఉండాలో వివరించును. | • నిష్పత్తులను సంజ్ఞారూపంలో వ్రాయును మరియు వాటి సమ భిన్నాలను వ్రాయును. | • అనుపాత ధర్మాన్ని అనుసరించి కాలము పని, కాలము-దూరము, వ్రాయటం, చదవడం మధ్యగల సంబంధాలను పరిశీలించును.<br>• నిత్యజీవిత సమస్యలలో నిష్పత్తి - అనుపాతముల వినియోగాన్ని అవగాహన చేసుకొనును. | |
| రేఖాగణితం | • ప్రాథమిక జ్యామితి భావనలు | | • ప్రాథమిక జ్యామితి ఆకారం తేడాలను (త్రిభుజం, వృత్తం, చతుర్భుజం) చెప్పును.<br>• త్రిభుజం, చతుర్భుజాలను పోల్చును, తేడాలు చెప్పును. | • పరిసరాల నుండి ప్రాథమిక జ్యామితీయ ఆకారాలకు ఉదాహరణలు ఇచ్చును. | • పరిసరాల నుండి జ్యామితీయ ఆకారాలను దృగ్గోచరం చేయును.<br>• వృత్తం యొక్క వివిధ భాగాల మధ్యగల పరస్పరసంబంధాన్ని అవగాహనచేసుకొనను. (వృత్తం, అర్థ వృత్తం, సెక్టర్, వ్యాసం, వ్యాసార్థం, జ్యా మొ॥నవి). | • ప్రాథమిక జ్యామితీయ ఆకారాలను పటరూపంలో ప్రదర్శించును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • రేఖలు, కోణముల కొలతలు | • నిచ్చిన రేఖాఖండంను కొలుచును. | • రేఖా ఖండాల పొడవులను అంచనా వేయును, సరిచూచును.<br>• ఇచ్చిన కోణాలను వర్గీకరించును<br>• ఇచ్చిన రేఖల జతను ఖండన రేఖలుగా, లంబ రేఖలుగా విభజించును.<br>• కోణాలను పోల్చును<br>• అంచనా ద్వారా కోణాల కొలతలను సవరించును | • పరిసరాలలో ప్రాథమిక ఆకారాల వినియోగాన్ని, కొలతలను కనుగొనును. | • ఇచ్చిన కొలతతో రేఖాఖండాన్ని గీయును.<br>• పరికరాల ద్వారా ఇచ్చిన కోణాలను గీయును. | |
| | • సౌష్ఠవము | • ద్విమితీయ ఆకృతుల సౌష్ఠవాలను కనుగొనును. | • సౌష్ఠవ, అసౌష్ఠవ ఆకారాల మధ్య తేడాలను వివరించును.<br>• ఇచ్చిన ద్విమితీయ ఆకారపు పరావర్తన సౌష్ఠవాన్ని వివరించును. | • ద్విమితీయ పటాలో పరావర్తన సౌష్ఠవాన్ని వాటి సౌష్ఠవ అక్షాలతో వివరించును. | • పరిసరాలలో పరావర్తన సౌష్ఠవాన్ని గుర్తించును, పరిశీలించును.<br>• ప్రకృతిలోని పరావర్తన సౌష్ఠవాన్ని అభినందించును | • ఇచ్చిన ద్విమితీయ పటాలలోని సౌష్ఠవ అక్షాలను గీయును. |
| | • ప్రాయోగిక జ్యామితి | | • ఇచ్చిన రేఖల జతలు లంబాలో కాదో అంచనా వేయును.<br>• ఇచ్చిన రేఖ, కోణ సమద్విఖండన రేఉఖ అగునో కాదో అంచనా వేయును. | | | • రేఖాఖండం, వృత్తం, లంబ సమద్విఖండన రేఖ, కోణం మరియు కోణ సమద్విఖండన రేఖలను గీయును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • త్రిమితీయ, ద్విమితీయ ఆకారాల అవగాహన - గుర్తించడం | | • క్రమబహుభుజి, సాధారణ బహుజిల మధ్య భేదాలను వివరించును. ఇచ్చిన బహుభుజి క్రమమో కాదో కారణాలు చెప్పును.<br>• త్రిమితీయ ఆకృతుల ముఖాలు, అంచులు శీర్షాల పరంగా వర్గీకరించును. (సమఘనం, దీర్ఘ ఘనం, స్థూపం, గోళం, శంఖువు పట్టకం, పిరమిడ్) | | • బహుభుజులకు, వాటి పేర్లకు మధ్య సంబంధాలను నెలకొల్పును.<br>• పరిసరాలలో క్రమబహుభుజి ఆకారాల ముఖాలు గల వస్తువులను పరిశీలించును.<br>• పరిసరాలలో నున్న ఘనాలను వాటి పేర్లతో గుర్తించును.<br>• సమ ఘనం, దీర్ఘ ఘనం మరియు స్థూపాలను వాటి వలన చిత్రాల మధ్య సంబంధాన్ని అవగాహన చేసుకొనును. | • క్రమబహుభుజులను గీయడానికి సరియైన వస్తువులను ఎన్నుకొనును. తన ఎంపికకు కారణాలు చెప్పును.<br>• త్రిమితీయ ఆకృతులను ద్విమితీయ పటాలుగా కాగితంపై ప్రదర్శించును. |
| క్షేత్రగణితం | • చుట్టుకొలత భావన మరియు వైశాల్యం పరిచయం | • చతురస్ర మరియు దీర్ఘ చతురస్ర చుట్టుకొలతల వైశాల్యాల సమస్యలను సాధించును. | • ఒక పటం యొక్క చుట్టుకొలత, వైశాల్యాల తేడాను వివరించును.<br>• ఇచ్చిన పటం యొక్క చుట్టుకొలతను కనుగొనును. | • చతురస్ర, దీర్ఘచుతరస్రం, చట్టుకొలత మరియు వైశాల్యాలకు సూత్రాలను వివరించును. | • వైశాల్యాల ప్రమాణాలు మరియు మధ్య సంబంధాన్ని నెలకొల్పును. | • బహుభుజి వైశాల్యాన్ని షేడ్ చేయుట ద్వారా సూచించును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| క్షేత్రగణితం | | • పద సమస్యలను సాధించును. | • ఒకే వైశాల్యం కలిగి వేరు వేరు చుట్టుకొలత కలిగిన చతురస్రాలకు, దీర్ఘ చతురస్రాలకు ఉదాహరణలిచ్చును.<br>• ఇచ్చిన పటాలలో ఒకే చుట్టుకొలత కలిగిన పటాలను గుర్తించును.<br>• చుట్టుకొలత వైశాల్యాలను కనుగొనుటలో దోషాలను గుర్తించి సవరించును. | | | |
| సాంఖ్యకశాస్త్రం | • దత్తాంశ నిర్వహణ | • అవర్గీకృత దత్తాంశాన్ని వర్గీకృత దత్తాంశంగా నిర్మించును. | • పట్టికలోని సమాచారాన్ని పదాలలో వివరించును. | • దిమ్మె చిత్రాల, పటచిత్రాల గుణ-దోషాలను పోల్చును, వివరించును. | • నిత్యజీవితంలో దిమ్మె చిత్రాల, పట చిత్రాల వినియోగాన్ని అవగాహన చేసుకొనును. (సం॥ల వారీ జనాభా, వార్షిక ఆదాయ - వ్యయాల పట్టిక, వ్యవసాయ ఉత్పత్తులు మొ॥నవి). | • దత్తాంశాన్ని గణన చిహ్నాల ద్వారా సూచించును.<br>దత్తాంశాన్ని పట్టికల ద్వారా సూచించును.<br>దత్తాంశాన్ని పట చిత్రాలు, దిమ్మెచిత్రాలలో సూచించును. |

**7వ తరగతి** **విద్యా ప్రమాణాలు - అభ్యసన సూచికలు**

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| సంఖ్యా వ్యవస్థ | • పూర్ణ సంఖ్యలు | • పూర్ణసంఖ్యలపై చతుర్విధ ప్రక్రియలకు సంబంధించిన సమస్యలను సాధించును.<br>• పూర్ణసంఖ్యలపై పద సమస్యలనుసాధించును. | • సున్నతో భాగాహారం ఎందుకు అర్థరహితమో వివరించును.<br>• పూర్ణసంఖ్యలను, సహజ సంఖ్యలతో పోల్చును, తేడాలు చెప్పును.<br>• సంఖ్యాధర్మాలైన సంవృత సహచర, స్థిత్యంతర మొదలైన వాటికి ఉదాహరణలు, ప్రత్యుదాహరణలు ఇచ్చును. | • పూర్ణసంఖ్యల ధర్మాలను సాధారణ రూపంలో వ్యక్తపరచును.<br>• ఋణ గుర్తును వివిధ సందర్భాలలో వినియోగించును. | • నిత్య జీవిత సందర్భాలలో పూర్ణ సంఖ్యల వినియోగాన్ని కనుగొంటారు.<br>• N, W మరియు Z ల మధ్య సంబంధాన్ని అవగాహన చేసుకొనును. | • పూర్ణసంఖ్యలను సంఖ్యా రేఖపై సూచించును. |
| | • భిన్నాలు మరియు అకరణీయ సంఖ్యలు | • భిన్నాలపై చతుర్విధ ప్రకియలకు సంబంధించిన సమస్యలను సాధించును.<br>• అకరణీయ సంఖ్యలపై చతుర్విధ (ప్రాథమిక) ప్రక్రియలకు సంబంధించిన పద సమస్యలను సాధించును. | • అకరణీయ సంఖ్యల, భిన్నాల తేడాలు చెప్పును.<br>• అకరణీయ సంఖ్యలలో సాంద్రత ధర్మాన్ని సమర్థించును. | • అకరణీయ సంఖ్యల అవశ్యకతను వ్యక్తపరచును.<br>• అకరణీయ సంఖ్యల ధర్మాలను సాధారణ రూపంలో వ్యక్తపరచును. | • భిన్నాలు, అకరణీయ సంఖ్యలు, దశాంశ సంఖ్యల మధ్యగల సహసంబంధ వినియోగాన్ని కనుగొనును. | • అకరణీయ సంఖ్యలను సంఖ్యారేఖ పై సూచించును<br>• అకరణీయ సంఖ్యలను దశాంశ రూపంలో సూచించును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • దశాంశ సంఖ్యలకు సంబంధించి అన్ని ప్రక్రియల పై గల సమస్యలను సాధించును.<br>• ప్రమాణాల పరస్పర మార్పిడి చేస్తారు. | | | | |
| బీజగణితం | • ఘాతాలు – ఘాతాంకాలు | • పెద్ద సంఖ్యలను ప్రధాన కారణాంక విభజన చేసి ఘాత రూపంలో వ్రాయును. | • సంఖ్యా అమరికలు, క్రమాలు, పరిశీలనల ద్వారా ఘాతాంక న్యాయాలను సాధారణీకరించును. | • $a^x ; x \in z$ ను అవగాహన చేసుకొనును.<br>• పెద్ద సంఖ్యల వినియోగంలో ఘాతాంక రూపాలను వాడును. | • పెద్ద సంఖ్యలను ఘాతరూపంలో వ్రాయుట నందు ప్రధాన కారణాంకాల విభజనను వినియోగించును. | • పెద్ద సంఖ్యలను ప్రామాణిక రూపంలో వ్యక్తపరచును. |
| | • బీజీయ సమాసాలు<br>• సామాన్య సమీకరణాలు | • బీజీయ సమాసాల పరిమాణమును కనుగొనును.<br>• పూర్ణాంకాలు గుణకాలుగా గల బీజీయ సమాసాల సంకలన, వ్యవకలనాలను చేయును.<br>• ఏకచరరాశి సామాన్య సమీకరణాలకు సంబంధించిన పదసమస్యలను (కేవలం +, –) సాధించును. | • ఏకచరరాశి లేదా రెండు చరరాశుల బీజీయ సమాసాలను క్రమాలను అనుసరించి తయారు చేయును. | • ఏకచరరాశి మరియు రెండు చరరాశులు గల ఏక, ద్వి, మరియు త్రి పరిమాణ బీజీయ సమాసాల సాధారణ రూపాలను వ్రాయును.<br>• నిత్యజీవిత సమస్యలను సామాన్య సమీకరణాల రూపంలోనికి (ఏకచరరాశి గల) మార్చును. | • బీజీయ సమాసాల సంకలన వ్యవకలనాలలో సంవృత, సహచర మరియు స్థిత్యంతర ధర్మాలను వినియోగించును.<br>• నిత్యజీవిత సమస్యల సాధనలో సామాన్య సమీకరణాల సాధనను వినియోగించును. | • బీజీయ సమాసాలను ప్రామాణిక రూపంలో సూచించును. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| అంకగణితం | • నిష్పత్తి – ఉపయోగాలు | • ఏకవస్తుమార్గం గల పదసమస్యలను సాధించును.<br>• శాతాల భావనలు గల పద సమస్యలను సాధించును.<br>• కాల పరిధి పూర్తి సం॥లలో తెల్పబడిన బారు వడ్డీ పదసమస్యలను సాధించును | • శాతాల రూపంలోనికి మారే దశాంశాలను మరియు దశాంశాల రూపంలోనికి మారే శాతాలను పోల్చును.<br>• నిష్పత్తి, అనుపాతాల సామాన్య ధర్మాలను సూత్రీకరించును. | • భిన్నాలను శాతరూపంలో మరియు దశాంశ రూపంలో వ్యక్తపరచును. వాని వినియోగాన్ని వివరించును. | • లాభ–నష్టాల భావనలను నిజ జీవిత సమస్యల సాధనలో వినియోగించును.<br>• శాతాల సమస్యల సాధనలు అవగాహన చేసుకొని నిజజీవితంలో వినియోగించును. | • భిన్నాలు, దశాంశాలను శాతాలలోనికి, శాతాలను భిన్న మరియు దశాంశ రూపాలలోనికి పరస్పరం మార్పు చేయును. |
| ద్విమితీయ, త్రిమితియ ఆకారాల అవగాహన రేఖాగణితం | • రేఖలు – కోణాలు<br>• త్రిభుజాల ధర్మాలు<br>• త్రిభుజాల సర్వసమానత్వము<br>• త్రిభుజ నిర్మాణాలు<br>• చతుర్భుజాలు<br>• సౌష్ఠం<br>• ద్విమితీయ – త్రిమితీయ ఆకారాల అవగాహన | • ఇచ్చిన కొలతలతో త్రిభుజ నిర్మాణము సాధ్యమవునో కాదో కనుగొందురు.<br>• బాహ్యకోణము మరియు ఇతర కోణములలోని ఇవ్వని కోణములను కనుగొంటారు.<br>• త్రిభుజాల సర్వసమానత్వ ధర్మములనుపయోగించి ఇచ్చిన త్రిభుజములలోని సర్వసమాన త్రిభుజాలను గుర్తిస్తారు. | • ఇచ్చిన కోణములలో కోణీయ జతలలోని భేదాలను వివరిస్తారు.<br>• సమాంతర రేఖల ధర్మాలనుపయోగించి ఇచ్చిన రేఖలు సమాంతర రేఖలు అని సరిచూస్తారు.<br>• పేపర్ ఫోల్డింగ్ పద్ధతి నుపయోగించి, సమాంతర రేఖల ధర్మాలనుపయోగించి త్రిభుజములోని కోణాల మొత్తం ధర్మానికి | • కోణీయ జతలకు ఉదాహరణలిస్తారు.<br>• భుజాలు, కోణాలు ఆధారముగా త్రిభుజములలోని రకములను వివరిస్తారు.<br>• త్రిభుజ బాహ్య కోణధర్మమును వివరిస్తారు.<br>• ద్విమితీయ ఆకృతుల సర్వసమానత్వమును ప్రశంసిస్తారు. | • తన పరిసరాలలోని సమాంతరతను పరిశీలిస్తారు.<br>• త్రిభుజ భావనలను ఉపయోగిస్తారు.<br>• చతుర్భుజాన్ని నిర్వచించడానికి ప్రయత్నిస్తారు.<br>• చతుర్భుజాలను ధర్మాలు మరియు అంతర్గత సంబంధాల | • కోణమును సూచించే విధానమును నేర్చుకుంటారు.<br>• సర్వసమాన త్రిభుజాలను గుర్తులతో సూచిస్తారు.<br>• త్రిమితీయ, ఆకృతులను ద్విమితీయ ఆకృతులుగా గీయగలరు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • ఇచ్చిన కొలతలతో త్రిభుజాన్ని నిర్మిస్తారు.<br>• కోణధర్మాలనుపయోగించి ఇచ్చిన సమస్యలను సాధిస్తారు.<br>• ఇచ్చిన పటమును భ్రమణం చేసి కోణ సౌష్ఠవతను పరిశీలిస్తారు.<br>• త్రిమితీయ ఆకృతుల (ఘనం, దీర్ఘఘనం, శంఖువు, స్థూపం) యొక్క అంచులు, ముఖాలు, శీర్షాలు వలల ఆకృతులను లెక్కిస్తాడు. మరియు గుర్తిస్తారు. | నిరూపణలనిస్తాడు మరియు సరిచూస్తారు.<br>• బాహ్యకోణము అంతరాభిముఖ కోణముల మధ్య సంబంధమును కనుగొంటారు.<br>• కుంభాకార, పుటాకార చతుర్భుజాలను వర్గీకరిస్తారు.<br>• చతుర్భుజ కోణాల మొత్తమునకు సంబంధించిన ధర్మాన్ని పరిశీలించి వివరిస్తారు.<br>• పటములు, వస్తువులనుపయోగించి రేఖీయ పరావర్తన సౌష్ఠవములను పరిశీలిస్తారు.<br>• త్రిమితీయాకృతులు యొక్క అంచులు, శీర్షాలు, ముఖాలకు ఊహా చిత్రాలు గీస్తారు. | • త్రిభుజము, చతుర్భుజముల మధ్య అంతర్ సంబంధమును వివరిస్తారు.<br>• చతుర్భుజ ధర్మాల ఆధారముగా వాటి రకాలను వివరిస్తారు.<br>• పరావర్తన సౌష్ఠమునకు ఉదాహరణలిస్తారు. | ఆధారముగా వర్గీకరిస్తారు. | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| క్షేత్రగణితం | • చుట్టుకొలత - వైశాల్యాలు | • చతురస్రం, దీర్ఘచతురస్రం సమాంతర చతుర్భుజం, త్రిభుజం యొక్క వైశాల్యము, పరిధిలపై సమస్యలను సాధిస్తారు. | • చతురస్రం, దీర్ఘచతురస్రం సమాంతర చతుర్భుజం, త్రిభుజముల మధ్య సంబంధములను గుర్తించి త్రిభుజ వైశాల్యమును కనుక్కొంటారు. <br> • త్రిభుజ వైశాల్యము నుపయోగించి సమచతుర్భుజము యొక్క వైశాల్యమును కనుగొని అవగాహనచేసుకొంటారు. | • ప్రామాణిక కొలత సహాయముతో భావనను వివరిస్తారు. | • వైశాల్యము, పరిధి భావనలను నిత్య జీవిత సమస్య సాధనలకు ఉపయోగిస్తారు. <br> • దీర్ఘచతురస్రం, బాట వైశాల్యము భావనకు అన్వయిస్తారు. <br> • దీర్ఘచతురస్రాకార, బాట వైశాల్యములను కనుగొంటారు. | |
| దత్తాంశ నిర్వహణ | • సమాచార సేకరణ <br> • అంకమధ్యమం, మధ్యగతం, బాహుళకం <br> • దిమ్మ చిత్రాలు, వృత్త చిత్రాలు | • అవర్గీకృత దత్తాంశమును, వర్గీకృత దత్తాంశముగా వ్రాస్తారు. <br> • అవర్గీకృత దత్తాంశమునకు, అంకమధ్యం, మధ్యగతం, బాహుళకం కనుగొంటారు. | • అవర్గీకృత దత్తాంశము యొక్క సగటు, మధ్యగతం, బాహుళకమును అవగాహన చేసుకొంటారు. | • అవర్గీకృత దత్తాంశము యొక్క సగటు, మధ్యగతం, బాహుళకములను వివరిస్తారు. | • నిత్యజీవితములో సగటు, మధ్యగతము, బాహుళకముల ఉపయోగములను అవగాహన చేసుకొందురు. <br> • నిత్యజీవితంలో దిమ్మచిత్రాలు వృత్తచిత్రాలు, వృత్తచిత్రాల ఉపయోగమును అవగాహన చేసుకొందురు. (బడ్జెట్, జనాభా, పంటల ఉత్పత్తి) | • అవర్గీకృత దత్తాంశమునకు సగటు, మధ్యగతం, బాహుళకంను సూచిస్తారు. <br> • ఇచ్చిన దత్తాంశమును దిమ్మచిత్రాలు, వృత్తచిత్రాల ద్వారా సూచిస్తారు. |

## విద్యా ప్రమాణాలు – అభ్యసన సూచికలు

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| సంఖ్యా వ్యవస్థ | • సంఖ్యలతో ఆడుకొందాం<br>• అకరణీయ సంఖ్యలు<br>• వర్గ సంఖ్యలు<br>• ఘన సంఖ్యలు<br>• వర్గమూలాలు<br>• ఘనమూలాలు | • విద్యార్థులు 2 మరియు 3 అంకెల సంఖ్యలను 'విస్తరణ రూపం'లో రాయగలుగుతారు.<br>• విద్యార్థులు 'సంఖ్యా పజిల్స్‌ను సాధించగల్గుతారు.<br>• ఇచ్చిన సంఖ్య యొక్క గుణిజములను, కారణాంకములను కనుగొనగలుగుతారు.<br>• 2 లేదా 3 అంకెల సంఖ్యలకు సంబంధించిన సమస్యలను (2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11) సంఖ్యల భాజనీయతా సూత్రములనుపయోగించి సాధిస్తారు.<br>• అకరణీయ సంఖ్యలకు సంబంధించిన (పద / సంఖ్యా) సమస్యలను సాధించగల్గుతారు. | • 2 మరియు 3 అంకెల సంఖ్యలను అవగాహన చేసుకొని వాటి యొక్క సాధారణ రూపంను రాయగలుగుతారు.<br>• భాగహార సమస్యలను సాధించునప్పుడు పిల్లలు చేసే తప్పులను ఫలితములను భాజనీయతా సూత్రములనుపయోగించి సరిచూసుకోగలుగుతారు.<br>• అకరణీయ సంఖ్యా ధర్మములను అవగాహన చేసుకోగలుగుతారు మరియు సరిచూడగలుగుతారు.<br>• రెండు అకరణీయ సంఖ్యల మధ్య అనంతమైన అకరణీయ సంఖ్యలుంటాయని అవగాహన చేసుకోగలుగుతారు. | • 2, 3, 4, 5, 6, 7, 8, 9, 10, 11 యొక్క భాజనీయతా సూత్రాలను వివరించగలుగుతారు.<br>• అకరణీయ సంఖ్యలను దశాంశ భిన్నములుగా, దశాంశ భిన్నములను అకరణీయ సంఖ్యలుగా మార్చగలుగుతారు.<br>• వర్గ సంఖ్యలు, ఘన సంఖ్యలు మరియు పైథాగరస్ త్రికములను వివరించగలుగుతారు.<br>• ఘన సంఖ్యలు, వర్గ సంఖ్యలను ఘాతరూపంలో వ్యక్తపరచగలుగుతారు.<br>• వర్గ మూలాలు, ఘన మూలాలు ఆవశ్యకమైన గుర్తులను ఉపయోగించి రాయగలుగుతారు. | • వివిధ భావనలు, వివిధ ప్రక్రియలలో కూడిఉన్న పజిల్స్‌ను సాధించగలుగుతారు.<br>• వివిధ భావనలు, వివిధ ప్రక్రియలలో ఉన్న అకరణీయ సంఖ్యలకు చెందిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్యల వర్గమూలాలు వరుస బేసి సంఖ్యలు తీసివేయడం ద్వారా లేదా ప్రధాన కారణాంక విభజన ద్వారా భాగహార పద్ధతి ద్వారా కనుగొనగలుగుతారు. | • సంఖ్యారేఖపై అకరణీయ సంఖ్యలను సూచించగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • ఆవర్తిత, అంతములేని దశాంశ భిన్నములకు సంబంధించిన సమస్యలను సాధించగలుగుతారు. (విపర్యంగానూ)<br>• రెండు సంఖ్యల మధ్యలో ఉండే పరిపూర్ణ వర్గ సంఖ్యలను కనుగొనగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్య యొక్క వర్గమూలమును కనుగొనగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్య యొక్క ఘనమూలమును కనుగొనగలుగుతారు. | • ఇచ్చిన సంఖ్యలలో ఏవి పరిపూర్ణ వర్గసంఖ్యలో ఊహించి తగిన కారణములు చెప్పగలుగుతారు.<br>• వర్గ సంఖ్యల ధర్మాలను అవగాహన చేసుకొని సరిచూడగలుగుతారు.<br>• వర్గ సంఖ్యలలోని అమరికను గుర్తించగలుగుతారు మరియు విస్తరించగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్యలు పైథాగరస్ త్రికములు అవునో? కాదో? పరిశీలించగలుగుతారు.<br>• పరిపూర్ణ వర్గ సంఖ్యలు కాని సంఖ్యల యొక్క వర్గమూలములను అంచనావేయగలుగుతారు.<br>• ఇచ్చిన సంఖ్య పరిపూర్ణ ఘనసంఖ్యలా. కావా? గుర్తించగలుగుతారు. | | • వరుస బేసి సంఖ్యల సంకలనం ద్వారా ఘనమూలములు కనుగొనగలరు. | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | • పరిపూర్ణ ఘన సంఖ్యల అమరికను అవగాహన చేసుకొని వాటిని ఇతర సంఖ్యలకు సాధారణీకరణం చేయుటకు ఉపయోగిస్తారు.<br>• ఇచ్చిన సంఖ్య యొక్క ఘనమూలమును అంచనావేయగల్గుతారు. | | | |
| బీజగణితం | • ఘాతాలు మరియు ఘాతాంకాలు<br>• బీజీయ సమాసాలు<br>• ఏకచరరాశిలో రేఖీయ సమీకరణాలు<br>• కారణాంక విభజన | • ఘాతాంకాల నియమాలను ఉపయోగించి సమస్యలు సాధించగలుగుతారు.<br>• బీజీయ సమాసాల సంకలనం, వ్యవకలనంనకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• బీజీయ సమాసాల (ఏకపది-ఏకపది, ఏకపది-ద్విపది, ద్విపది-ద్విపది) గుణకారంనకు చెందిన సమస్యలు సాధించగలుగుతారు. | • ఘాతాంక న్యాయాలను అవగాహన చేసుకొని సరిచూడగలుగుతారు.<br>• ఘాత రూపంలోని సంఖ్యలను సూక్ష్మ రూపంలో మార్చి తగిన కారణములను తెలుపగలుగుతారు.<br>• ఒకే భూమి కలిగిన వివిధ ఘాతరూపంలోని సంఖ్యలను ఘాతాంక భావనలుపయోగించి (పెద్దది, చిన్నది) పోల్చగలుగుతారు. | • "ఘాతాంకం", "భూమి" మొదలగు పదాల గురించి వివరించగలుగుతారు.<br>• ఇచ్చిన ఘాతం యొక్క భూమి, ఘాతాంకాలను చెప్పగలుగుతారు.<br>• చాలా చిన్న (సూక్ష్మ) విలువలు కలిగిన సంఖ్యలను ఋణ ఘాతాంకాల నుపయోగించి చెప్పగలుగుతారు.<br>• సంఖ్యల సాధారణ రూపం నుండి ఘాతాంక | • బీజీయ సమాసాలతో, వివిధ భావనలు, వివిధ ప్రక్రియలు కలిగి ఉన్న ఘాతాంకాలకు చెందిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• జ్యామితీయ భావనలు ఉపయోగించి బీజీయ న్యాయాలు సరిచూడగలుగుతారు.<br>• బీజగణిత భావనలు, అంకగణిత భావనలు, | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • బీజీయ న్యాయాలు ఉపయోగించి సమస్యలు సాధించగలుగుతారు.<br>• ఒకవైపు మరియు రెండువైపుల చరరాశి కలిగి ఉన్నటువంటి బీజీయ సమీకరణాలను సాధంచగలుగుతారు.<br>• సమీకరణ సామాన్య రూపంను రేఖీయ సమీకరణ రూపంలోకి మార్చి దాని ఆధారంగా సమస్యలు సాధించగలుగుతారు. | • బీజీయ సమాసాలలో సజాతి / విజాతి పదాలను వేరుచేయ గలుగుతారు.<br>• బీజీయ సమాసాలకు చెందిన సమస్యల సాధనలోని ఫలితాలను అంచనావేసి తగిన కారణములు తెలుపగలుగుతారు.<br>• బీజీయ న్యాయాలను సరిచూడగలుగుతారు. | రూపంలోకి, ఘాతాంక రూపంలోనున్న సంఖ్యలను సాధారణ రూపంలోకి మార్చగలుగుతారు.<br>• బీజీయ న్యాయాలను రాయగలుగుతారు. వాటిని గురించి వివరించగలుగుతారు.<br>• ఏక చరరాశిలో రేఖీయ సమీకరణాలకు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు. | జ్యామితీయ భావనలు ఉపయోగించి రేఖీయ సమీకరణాలకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | |
| అంకగణితం | • అనుపాతమును ఉపయోగించి రాశులను పోల్చడం.<br>• అనులోమ మరియు విలోమ అనుపాతం - అవగాహన | • ఇచ్చిన నిష్పత్తులకు బహుళ నిష్పత్తిని కనుగొనగలుగుతారు.<br>• బహుళ నిష్పత్తికి సంబంధించిన పద సమస్యల సాధించగలుగుతారు.<br>• లాభనష్టములు, శాతము, శాతంలో పెరుగుదల / | • ఇచ్చిన సందర్భము లేదా సమస్య నుండి శాతము, లాభనష్టములు, డిస్కౌంట్‌లను అంచనావేయగలుగుతారు. తగిన కారణములు తెలుపగలుగుతారు. | • బహుళ నిష్పత్తికి సంబంధించి నిత్యజీవిత ఉదాహరణల ఇవ్వగలుగుతారు.<br>• శాతం, లాభము, నష్టము, డిస్కౌంటు, సాధారణవడ్డీ, చక్రవడ్డీల గురించి సూత్రరూపంలో తెలిపి వివరించగలుగుతారు. | • శాతము, లాభము, నష్టము, డిస్కౌంటు, పన్ను మొదలగు వివిధ భావనల యొక్క అనువర్తనాలతో నున్న సమస్యలను సాధించగలుగుతారు. | • - |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | తగ్గుదల, రుసుము (డిస్కౌంట్) లకు సంబంధించిన సమస్యలను సాధించగలుగుతారు.<br>• సాధారణ వడ్డీ మరియు చక్రవడ్డీలకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• అనులోమానుపాతం మరియు విలోమానుపాతంనకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• కాలం-పని; కాలం-దూరంనకు సంబంధించిన సమస్యలను సాధించగలుగుతారు. | • సాధారణ వడ్డీకి, చక్రవడ్డీకి మధ్య గల భేదమును అవగాహన చేసుకొంటారు.<br>• కాలం-పని; కాలం-దూరం / సంబంధించిన అనులోమ / విలోమ అనుపాతాలకు చెందిన సమస్యల సాధనలో సోపానాలకు, ఫలితాలకు తగిన కారణములు తెలుపగలరు. | • ఇచ్చిన భావనలకు (నిష్పత్తులు, అనుపాతం మొదలగునవి) సంబంధించిన నూతన సమస్యలు రూపొందించగలుగుతారు. | • అనులోమ, విలోమానుపాతం (Mixed problems) లకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | |
| జ్యామితి (రేఖాగణితం) | • చతుర్భుజ నిర్మాణాలు - అవగాహన<br>• త్రిమితీయ, ద్విమితీయ ఆకారాలు - గీయడం - అవగాహన | • ఇచ్చిన త్రిమితీయ ఆకారాల అంచులు, ముఖాలు, శీర్షాలు గుర్తించగలుగుతారు. | • ఇచ్చిన కొలతలకు చతుర్భుజం నిర్మించగలరో? లేదో? కారణాలు తెలుపగలరు. | • చతుర్భుజాల ధర్మాలను వివరించగలుగుతారు.<br>• చతుర్భుజ నిర్మాణాల నిర్మాణంలోని సోపానాలు వివరించగలుగుతారు. | • చతుర్భుజాల నిర్మాణంలో త్రిభుజ భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు. | • ఇచ్చిన కొలతల ఆధారంగా చతుర్భుజాలను నిర్మించి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • జ్యామితీయ ఆకారాలు / పటాలు అన్వేషణ - అవగాహన | • త్రిమితీయ ఆకారాలకు (వైశాల్యం, కొలతలు మొ॥నవి) సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• చుక్కల కాగితం (ఐసోమెట్రిక్) పై ఇచ్చిన త్రిమితీయ ఆకారంలోని ప్రమాణఘనాలను గుర్తించి లెక్కించగలుగుతారు. | • ఇచ్చిన త్రిమితీయ ఆకారాలకు సంబంధించిన ద్విమితీయ వలరూపాలు (Nets) ఎన్నుకొని తగిన కారణాలు తెలుపగలుగుతారు. | • అంచులు, ముఖాలు మొదలగు వాటి ఆధారంగా త్రిమితీయ ఆకారాలను గురించి వివరించగలుగుతారు.<br>• త్రిమితీయ ఆకారాలు గల వస్తువులకు (ఘనం, దీర్ఘఘనం, బహుభుజ మొదలగునవి) ఉదాహరణలు ఇవ్వగలుగుతారు.<br>• బహుభుజికి యూలర్ సూత్రమును వివరించగలుగుతారు. | • త్రిమితీయ ఆకారాలకు సంబంధించిన వివిధ భావనలతో (చతురస్రం, వృత్తం, త్రిభుజాల వైశాల్యాలు, చుట్టుకొలతలు మొ॥) కూడి సమస్యలు సాధించగలుగుతారు. | • చుక్కల కాగితం (2D isometric dot paper) పై త్రిమితీయ ఆకారాలను గీయగలుగుతారు.<br>• ఇచ్చిన త్రిమితీయ ఆకారానికి తగిన ద్విమితీయ (Net shape) ఆకారాన్ని గీయగలుగుతారు. |
| | | • త్రిభుజాల సరూపకత, సర్వసమానత్వమునకు సంబంధించిన పదసమస్యలను సాధించగలుగుతారు. | • త్రిభుజాలలో సర్వసమానతను గుర్తించి తగిన కారణములు తెలుపగలుగుతారు.<br>• ఇచ్చిన పటముల సరూపతను పరీక్షించగలుగుతారు. | • ఇచ్చిన రెండు పటముల సర్వసమానత్వమును, ఇచ్చిన రెండు పటముల సరూపకతను గురించి వివరించగలుగుతారు.<br>• ఇచ్చిన పటం యొక్క సరూప విస్తరణ నిర్మాణం గురించి వివరించగలుగుతారు. | • వివిధ జ్యామితీయ భావనలుపయోగించి ఎత్తు, దూరాలకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | • ఇచ్చిన పటం యొక్క సరూప విస్తరణ పటాన్ని గ్రాపు కాగితంపై ప్రాతినిధ్యపరుచ గలుగుతారు.<br>• ఇచ్చిన పటానికి సరూప విస్తరణ రూపాన్ని నిర్మించ గలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | • సరూపకత, సర్వసమానత్వముల మధ్య తేడాలను తెలుపగలుగుతారు. | • సౌష్టవ రేఖల గురించి వివరించి, ఉదాహరణలు (ఒకటి కంటే ఎక్కువ సౌష్టవ రేఖలు ఉన్నవి) ఇవ్వగలుగుతారు.<br>• రేఖీయ, భ్రమణ, బిందు సౌష్టవతను గురించి వివరించగలుగుతారు. | | • ఇచ్చిన పటానికి సౌష్టవ రేఖలు గీయగలుగుతారు. |
| క్షేత్రగణితం | • సమతల పటాల వైశాల్యం – అవగాహన.<br>• ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణాలు – (ఘనం, దీర్ఘఘనం) అవగాహన. | • చతుర్భుజాల (సమలంబ చతుర్భుజం, సమచతుర్భుజం, సమాంతర చతుర్భుజం, వృత్తం, వృత్తాకారబాట, అర్ధవృత్తం, సెక్టార్‌ల వైశాల్యం, పొడవులకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• దీర్ఘఘనం, ఘనం మొదలగువాటికి సంబంధించిన ఉపరితలవైశాల్యాలు, ఘనపరిమాణాలు సమస్యలు సాధించుట | • ఇచ్చిన చతుర్భుజం రెండు సర్వసమాన త్రిభుజాలుగా విభజించబడుతుందా? లేదా? గుర్తించి తగిన కారణములను తెలుపగలుగుతారు.<br>• ప్రక్కతల వైశాల్యం, సంపూర్ణతల వైశాల్యంల మధ్య సంబంధాన్ని గుర్తించగలుగుతారు.<br>• దీర్ఘఘనం మరియు ఘనంల యొక్క సంపూర్ణతలవైశాల్యం, ప్రక్కతల వైశాల్యంలలోని తేడాలు, పోలికలు | • వివిధ చతుర్భుజాల (సమలంబ చతుర్భుజం, సమచతుర్భుజం, సమాంతర చతుర్భుజం, వృత్తం, సెక్టార్, త్రిభుజం, చతురస్రం, దీర్ఘ చతురస్రం మొ॥వి) వైశాల్యాల సూత్రాలు తెలిపి వివరించగలుగుతారు.<br>• దీర్ఘఘనం, ఘనంలకు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు.<br>• దీర్ఘఘనం, ఘనముల సంపూర్ణతల వైశాల్యం, | • వివిధ బీజగణిత, అంకగణిత, రేఖాగణిత భావనలతో, వివిధ ప్రక్రియలను ఉపయోగించి సమతల పటాల వైశాల్యములకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• దీర్ఘఘనం, ఘనంల యొక్క ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణములకు సంబంధించిన | • చతురస్రం, దీర్ఘ చతురస్రం, సమచతుర్భుజం, సమలంబ చతుర్భుజం మొదలగు వాటిని గ్రాఫ్‌కాగితంపై గీసి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | ద్వారా కనుగొనగలుగుతారు. | అదేవిధంగా పైవాటి ఘనపరిమాణాల మధ్య తేడాలు, పోలికలు, సంబంధాలు తెలుపగలుగుతారు. | ప్రక్కతల వైశాల్యం, ఘనపరిమాణముల సూత్రములు తెలిపి వివరించగలుగుతారు. | సమస్యల సాధనలో బీజగణిత, రేఖాగణిత భావనలు మరియు వివిధ ప్రక్రియలను ఉపయోగించుకో గలుగుతారు. | |
| దత్తాంశ నిర్వహణ | • పౌనఃపుణ్య విభాజన పట్టికలు<br>• రేఖా చిత్రములు (గ్రాఫులు) అవగాహన | • అవర్గీకృత దత్తాంశం యొక్క అంకగణిత మధ్యమం, మధ్యగతం మరియు బాహుళకమును కనుగొనుటకు సంబంధించిన సమస్యలను సాధించగలగుతారు.<br>• విచలన పద్ధతిలో అంకమధ్యమమును కనుగొనగలుగుతారు.<br>• సమాచార విశ్లేషణ ద్వారా నిర్ధారణలు చేయగలగడం, ఇచ్చిన సమాచారానికి - వర్గీకృత పఃనఃపున్య విభాజనం పట్టికను నిర్మించగలుగుతారు. | • అవర్గీకృత దత్తాంశంనకు సంబంధించిన అంకగణిత మధ్యమం, మధ్యగతంను అంచనావేయగలుగుతారు, సరిచూడగలుగుతారు.<br>• సమాచారాన్ని విశ్లేషించి తగిన వివరణలు రాయగలుగుతారు. | • అంకగణిత మధ్యమం, మధ్యగతం, బాహుళకం మొదలగు పదాలను వివరించగలుగుతారు, వాటికి సూత్రాలను తెలిపి వివరించగలుగుతారు. వాటి లాభాలను, నష్టాలను వివరించగలుగుతారు.<br>• వర్గీకృత దత్తాంశం యొక్క ఆవశ్యకత, పరిధిని గురించి వివరించగలుగుతారు. | • అవర్గీకృత, వర్గీకృత దత్తాంశం యొక్క అంకగణిత మధ్యమం, మధ్యగతం, బాహుళకంలకు సంబంధించిన సమస్యల సాధనలో వివిధ అంకగణిత, బీజగణిత భావనలను ఉపయోగించుకో గలుగతారు.<br>• సమస్యాసాధనల్లో అంకమధ్యమం, మధ్యగతం, బాహుళకంల మధ్య సంబంధాలనేర్పరచి ఉపయుపయోగించ గలుగుతారు. | • ఇచ్చిన దత్తాంశమునకు పౌనఃపున్య విభాజన పట్టికలు తయారు చేయగలుగుతారు.<br>• సంచితపౌనఃపున్య పట్టికలు తయారు చేయగలుగుతారు.<br>• సోపాన రేఖా చిత్రాలు, పౌనఃపున్య బహుభుజినిర్మాణం, పౌనఃపున్యవక్రములు, సంచిత పౌనఃపున్య వక్రములు మొ॥నవి వాటి ద్వారా ఇచ్చిన దత్తాంశమును ప్రాతినిధ్యపరచ గలుగుతారు. |

**9వ తరగతి** **విద్యా ప్రమాణాలు – అభ్యసన సూచికలు**

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| సంఖ్యావ్యవస్థ | • వాస్తవ సంఖ్యలు | • విద్యార్థులు ఇచ్చిన రెండు ఆకరణీయల మధ్యనున్న అకరణీయ సంఖ్యలను కనుగొంటారు.<br>• వాస్తవ సంఖ్యలకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు. (సంయుగ్మకరణి లేదా అకరణీయ కారణాంకమును ఉపయోగించి ఇచ్చిన వాస్తవ సంఖ్య యొక్క హారమును అకరణీయం చేయుట. | • ఇచ్చిన సంఖ్యలు (కరణీయ / అకరణీయ)ను పోల్చి దానికి గల కారణములను వివరిస్తారు.<br>• కరణీయ, అకరణీయ సంఖ్యలను వేరుపర్చగల్గుతారు. | • అకరణీయ సంఖ్యలను దశాంశ రూపంములో మార్చుతారు / వ్యక్తపరుస్తారు.<br>• కరణీయ / అకరణీయ సంఖ్యలు / కరణులకు చెందిన ఉదాహరణిలిస్తారు. | | • సంచిక ఆవర్ధనము నుపయోగించి సంఖ్యారేఖపై ఆవృత, అనావృత దశాంశ భిన్నములను ప్రాతినిధ్యపరుస్తారు.<br>• కరణీయ / అకరణీయ సంఖ్యలను సంఖ్యారేఖపై గుర్తించగలుగుతారు. |
| బీజగణితం | • బీజీయసమాసాలు<br>• రెండు చరరాశులలో ఏకఘాత సమీకరణములు | • బహుపదులకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు. (చరరాశి విలువను కనుగొనడం, బహుపదుల శూన్యవిలువలను కనుగొనడం, బహుపదుల భాగాహారం కారణాంక విభజన. | • వివిధ బహుపదులను వర్గీకరణ చేయడం (ఏకపదులు, ద్విపది) మరియు ఉదాహరణలివ్వడం.<br>• శేష సిద్ధాంతం, కారణాంక సిద్ధాంతము నుపయోగించి బహుపదుల | • బీజీయ సమాసములోని పదముల సంఖ్య ఆధారముగా ఏకపది, ద్విపదులుగా వ్యక్తపరిచి వాటిని వివరించడం మరియు ఉదాహరణలివ్వడం.<br>• శేష సిద్ధాంతం, కారణాంక సిద్ధాంతమును వివరించడం. | • రేఖీయ సమీకరణములను ఉపయోగించి దైనందిన కార్యక్రమాలకు సంబంధించిన సమస్యలను సాధించడం. (బీజగణిత, అంకగణిత భావనలనుపయోగించి) | • గ్రాఫు కాగితముపై రెండు చరరాశులలో ఉన్న లేక ఘాత సమీకరణములను ప్రాతినిధ్యపరచడం మరియు ఆ గ్రాఫును చదవడం.<br>• x–అక్షమునకు, y–అక్షమునకు |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • శేష సిద్ధాంతం, కారణాంక సిద్ధాంతము నుపయోగించి బహుపదులకు సంబంధించిన సమస్యలను సాధించడం.<br>• రెండు చరరాశులలో యున్న ఏకఘాత సమీరణములకు సంబంధించిన సమస్యలను సాధించడం. | భాగాహారమును కారణాంకములుగా రాయడంను పరిశీలించడము.<br>• బీజీయ సర్వసమీకరణములను పరిశీలించడం.<br>• ఇచ్చిన రేఖీయ సమీకరణముల సాధనలను పరిశీలించడం. | • రెండు చరరాశులలో యున్న ఏకఘాత సమీకరణములను గుర్తించి, వివరించడం.<br>• దైనందిన కృత్యములను రేఖీయ సమీకరణ రూపములో వ్యక్తపరచడం. | | సమాంతరముగా యున్న రేఖలను సూచించు రేఖీయ సమీకరణములను గీయడం |
| నిరూక రేఖా గణితం | • నిరూపక వ్యవస్థ<br>• నిరూపక తలముపై బిందువులను గుర్తించడం | | • నిరూపక తలములోని బంధువుల స్థానములను సరిచూడడం. | • నిరూపకములోని బిందువు యొక్క ప్రథమ నిరూపకం, ద్వితీయ నిరూపకమును గుర్తించడము x–నిరూపకము, y–నిరూపకమును చెప్పడం.<br>• హాందలీకరణమును ఉపయోగించి బిందువును వ్యక్తీకరించడం (i.e. : (x, y)) | • నిరూపకతలములో ఇచ్చిన వివిధ బిందువులను కలిపి ఏర్పడిన జ్యామితీయ పటముల యొక్క వైశాల్యములను కనుగొనడం (గ్రాఫు కాగితమును ఉపయోగించి) | • నిరూపకతలములో ఇచ్చిన బిందువును గుర్తించాలి. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| రేఖాగణితం | • రేఖాగణిత మూలాలు<br>• సరళరేఖలు మరియు కోణములు<br>• త్రిభుజములు<br>• చతుర్భుజములు<br>• వైశాల్యములు<br>• వృత్తములు<br>• జ్యామితీయ నిర్మాణములు | • రేఖీయ ద్వయంనకు సంబంధించిన సమస్యలను సాధించడం. | • సిద్ధాంతములను నిరూపణచేయడం (ఏ రెండు విభక్త సరళరేఖలు ఒకటి కంటే ఎక్కువ ఉమ్మడి బిందువును కల్గి యుండదు.<br>• ఇచ్చిన పరిస్థితులకు అనుగుణముగా స్వీకతములను రాసి, పరిశీలించడం.<br>• ఖండనరేఖలు, మిళితరేఖలను భేదీకరించడం.<br>• సరళరేఖ, తిర్యగ్రేఖలనుపయోగించి సిద్ధాంతములను నిరూపణచేయడం. (త్రిభుజములో మూడు కోణముల మొత్తము $180^0$)<br>• జ్యామితీయ నిర్మాణములను నిర్మించేటప్పుడు సోపాన క్రమమునకు అవసరమైన కారణములు చెప్పడం. | • నిత్యజీవిత సంఘటనలు, అనుభవాల ద్వారా స్వీకృతములను చెప్పడం.<br>• యూక్లీడియన్ రేఖాగణితమును, స్వీకృతములను ప్రశంసించడం.<br>• ఖండన రేఖలను, అఖండిత రేఖలను గుర్తించడము, వాటిని వివరించగల్గడం.<br>• కోణములలోని రకములను గుర్తించి, వాటిని గురించి వివరించడం.<br>• రేఖీయ ద్వయంను గూర్చి వివరించడం.<br>• జ్యామితీయ నిర్మాణములలోని సోపాన క్రమమును వివరించడం. | • బీజగణిత, అంకగణిత ఆధారిత కోణములకు సంబంధించిన సమస్యలను సాధించడం.<br>• తిర్యగ్రేఖకు సంబంధించిన వివిధ సమస్యలను సాధించడం. | • ఇచ్చిన కొలతలతో జ్యామితీయ నిర్మాణములు చేయడం. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • త్రిభిజ సర్వసమానత్వమునకు సంబంధించిన సమస్యలను సాధిస్తాడు.<br><br>• సమాంతర చతుర్భుజమునకు సంబంధించిన సమస్యలను సాధిస్తాడు. | • త్రిభుజ సర్వసమానత్వమునకు మరియు త్రిభుజమునకు సంబంధించిన అసమీకరణములకు సరియైన కారణములు చెపుతాడు.<br><br>• త్రిభుజ సర్వ సమానత్వమునకు సంబంధించిన సిద్ధాంతములను ఋతువుచేస్తాడు.<br><br>• సర్వసమానత్వ నియమాలు (SAS, ASA, SSS, AAS, RHS మొ॥)ను సరిచూస్తాడు.<br><br>• సమాంతర చతుర్భుజములోని కోణములను కనుగొని వాటికి సరియైన కారణములను తెలుపుతాడు. | • త్రిభుజాల సర్వ సమానత్వమును త్రిభుజ సర్వ సమానత్వ నియమాలను వివరిస్తాడు.<br><br>• సమాంతర చతుర్భుజ ధర్మాలను వివరిస్తాడు. | • సర్వసమానత్వ నియమాలను జ్యామితీయ సమతల పటాలకు అనువర్తింపజేస్తాడు. | • ఒక జ్యామితీయ పటము యొక్క భుజాల మధ్య బిందువులను కలుపగా ఏర్పడు నూతన పటమును ప్రాతినిధ్యపరుస్తాడు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • త్రిభుజవైశాల్యములు, చతుర్భుజ వైశాల్యములకు సంబంధించిన సమస్యలను సాధిస్తాడు. | • త్రిభుజమునకు సంబంధించిన త్రిభుజ మధ్యబిందువు సిద్ధాంతము, సమాంతర చతుర్భుజమునకు సంబంధించిన ప్రవచనములను రాసి వాటిని సరిచూస్తాడు.<br>• సిద్ధాంతములను (ఒకే భూమి, ఒకే సమాంతర రేఖల మధ్య నున్న సమాంతర చతుర్భుజ వైశాల్యములు సమానం) మొ॥<br>ఋజువు చేసి, పరిశీలిస్తాడు. | • సర్వ సమానత్వమునకు, సరూపతకు మధ్యగల భేదములను వివరిస్తాడు. | | • ఇచ్చిన కాలములతో త్రిభుజ పరివృత్తమును నిర్మిస్తాడు. |
| | | • వృత్తముపై ఒక బిందువు వద్ద వృత్త చాపము చేయుకోణములకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు.<br>• వృత్తములో అధిక చాపం, అల్పచాపము చేయుకోణములకు | • వృత్తముపై ఒక బిందువు వద్ద వృత్త జ్యా చేయుకోణములకు సంబంధించిన సిద్ధాంతములను ఋజువుచేస్తాడు.<br>• అధికచాపము, అల్పచాపము, వృత్తజ్యా | • తను గమనించిన, నేర్చుకొన్న గణిత అంశములను గణిత పరిభాషలో వ్యక్తీకరిస్తాడు. | • వృత్తచాపము చేయు కోణములను వృత్యజ్యా చేయు కోణములతో అనుసంధాన పరుస్తాడు. | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | సంబంధించిన సమస్యలను సాధిస్తాడు.<br>• చక్రీయ చతుర్భుజములోని కోణములకు సంబంధించిన సమస్యలను సాధిస్తాడు. | చేయు కోణములు, చక్రీయ చతుర్భుజవలలోని కోణములను గూర్చి సరియైన కారణములను తెలియజేస్తాడు. | • నిర్మాణ క్రమములోని సోపానములను వివరిస్తాడు.<br>a) ఒక రేఖా ఖండము యొక్క లంబ సమద్విఖండన రేఖ<br>a) ఇచ్చిన కోణము యొక్క కోణ సమద్విఖండనరేఖ<br>a) మరియు త్రిభుజము | • సమస్యాసాధనలో అతడు గమనించిన అంశాల సాధారణీకరణమును వివిధ సందర్భాలలో ఏర్పడు కోణములకు అనుసంధానము చేస్తాడు. | • a) ఇచ్చిన రేఖా ఖండము యొక్క లంబ సమద్విఖండన రేఖ మరియు<br>b) ఇచ్చిన కోణము యొక్క కోణ సమద్విఖండన రేఖను నిర్మిస్తాడు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| క్షేత్రమితి | • ఉపరితల వైశాల్యం మరియు ఘనపరిమాణం | • ఘనం, దీర్ఘఘనం, పట్టకం, స్థూపం, శంఖువు, గోళం, అర్ధగోళం మరియు క్రమ వృత్తాకార స్థూపం / శంఖువు యొక్క సంపూర్ణతల వైశాల్యము, ఘనపరిమాణములకు సంబంధంచిన సమస్యా సాధన చేయడం. | • ఘనం, దర్ఘీఘనం, పట్టకం, స్థూపం, శంఖువు, గోళము, అర్ధగోళము మరియు క్రమ వృత్తాకార స్థూపం యొక్క సంపూర్ణతల వైశాల్యము, ఘనపరిమాణములను పోల్చడం. | • ఘనం, దీర్ఘఘనం, పట్టకం, స్థూపం, శంఖువు, గోళం, అర్ధగోళము, క్రమవృత్తాకార స్థూపము యొక్క సంపూర్ణతలవైశాల్యం, ఘనపరిమాణముల సూత్రములను వివరించడం.<br>• ఇచ్చిన జ్యామితీయ పటాల సంపూర్ణతల వైశాల్యం మరియు ఘన పరిమాణముల మధ్య సంబంధమును వివరించడం. | • అంకగణిత, బీజగణిత అంశములకు సంబంధించినన జ్ఞానము, పరిక్రియల పై ఆధారపడి యున్న ఘనం, దీనిర్ఘఘనం, పట్టకం, స్థూపం, శంఖువు, గోళం, అర్ధగోళము, క్రమవృత్తాకార స్థూపం యొక్క వైశాల్యము, ఘనపరిమాణమునకు సంబంధించిన సమస్యలను సాధించడం.<br>• ఘనము, దీర్ఘఘనము, పట్టకం, స్థూపం, శంఖువు, గోళము యొక్క వైశాల్యం, ఘనపరిమాణముల మధ్య | • ద్విమితీయ ఆకారములోయున్న వల ఆకృతులపై త్రిమితీయ పటములు (ఘనము, దీర్ఘఘనం, పట్టకం, స్థూపం, శంఖువు, గోళం మొదలగునవి)ను ప్రాతినిధ్యపరచడం. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | | | సంబంధంలను ఏర్పరచడం, వాటి ఆధారముగా త్రిమితీయ పటముల యొక్క వైశాల్యము, ఘనపరిమాణములను కనుగొనడం. | |
| సాంఖ్యకశాస్త్రము మరియు సంభావ్యత | • సాంఖ్యక శాస్త్రము | • అవర్గీకృత దత్తాంశము యొక్క సగటు, మధ్యగతం మరియు బాహుళకమును లెక్కిస్తాడు.<br>• ఇచ్చిన దత్తాంశము యొక్క సగటును విచలనపద్ధతిలో కనుగొంటారు. | • సగటు, మధ్యగతం, బాహుళకమును అంచనావేసేటప్పుడు అతని నిర్ణయాలకు కారణములను చెప్తాడు.<br>• ఇచ్చిన అవర్గీకృ దత్తాంశము యొక్క సగటు మరియు మధ్యగతంను అంచనావేస్తాడు మరియు సరిచూస్తాడు. | • ఇచ్చిన దత్తాంశము యొక్క సగము, మధ్యగతం మరియు బాహుళకమును కనుగొనే సందర్భములలో ఆ పదల యొక్క అర్థము, వాటిని కనుగొనడానికి అవసరమైన సూత్రములు అందులోని పదముల వివరణను ఇస్తాడు. మరియు సగటు, మధ్యగతం, బాహుళకం యొక్క ఉపయోగములు, నిరుపయోగములను వివరిస్తాడు.<br>• వర్గీకృత దత్తాంశము యొక్క పరిధి మరియు ఆవశ్యకతను వివరిస్తాడు. | • సమస్యా సాధనలో సగటు, మధ్యగతం, బాహుళకములను అనుసంధానము చేస్తాడు.<br>• సగటు, మధ్యగతం, బాహుళకములను కనుగొనే సందర్భములో అవసరమైన అంకగణిత, బీజగణిత భావనలతో అనుసంధానము చేస్తారు. | • ఇచ్చిన దత్తాంశమునకు పౌనఃపున్య విభజన పట్టికలు మరియు సంచిత పౌనఃపున్య పట్టికలను తయారుచేస్తారు.<br>• దత్తాంశంను పౌనఃపున్యపటాలలో ప్రాతినిధ్యపరుస్తారు (పౌనఃపున్య సోపాన చిత్రాలు బహుభుజులు మొ॥నవి) |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • సంభావ్యత | • యాదృచ్ఛిక ప్రయోగములో ఒక ఘటన యొక్క సంభావ్యతనకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు. | • ఒక యాదృచ్ఛిక ప్రయోగంలో ఒక ఘటన యొక్క సంభావ్యతను అంచనావేస్తాడు మరియు దానికి గల కారణములను వివరిస్తాడు.<br>• ఆగమన, నిగమన పద్ధతిలో ఆలోచనపై ఆధారపడి రాయబడిన గణిత వాక్యములను - పరిశీలనను సాధారణీకరణము చేస్తారు.<br>• వివిధ గణిత వాక్యములను, వాటి భావనలను సహేతుకముగా వివరిస్తారు.<br>• గణిత ప్రవచనములను ఋజువుచేస్తారు మరియు సరిచూస్తారు. | • యాదృచ్ఛిక ప్రయోగం, యత్నం, ఘటన వంటి పదాలను వివరిస్తాడు.<br>• సంభావ్యతకు సంబంధించిన వాక్యములను గణిత పరిభాషలో వ్యక్తపరుస్తాడు.<br>• గణిత సాధారణీకరణములను గణిత పరిభాషలో వ్యక్తీకరిస్తారు. | • ముందు తరగతిలో నేర్చుకొన్న అంకగణిత భావనలను సంభావ్యతకు సంబంధించిన సమస్యా సాధనలో, అవగాహన చేసుకోవడములో అనుసంధానము చేస్తాడు.<br>• సాధారణీకరణము లను వివిధ సందర్భాలలో వివిధ భావనలతో అనుసంధానము చేస్తారు. | • యాదృచ్ఛిక ప్రయోగములో వచ్చిన పర్యవసనాలను పట్టిక రూపంలో పొందుపరుస్తాడు. |

## విద్యా ప్రమాణాలు – అభ్యసన సూచికలు

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| సంఖ్యా వ్యవస్థ | • వాస్తవ సంఖ్యలు | • ప్రధాన కారణాంక పద్ధతులనుపయోగించి క.సా.గు., గ.సా.భా.ను కనుగొనే సమస్యా సాధన చేయడం.<br>• అకరణీయ సంఖ్యలు, కరణీయ సంఖ్యలు, సంవర్గమానములకు సంబంధించిన సమస్య సాధన చేస్తారు. | • అంకగణిత ప్రాథమిక సిద్ధాంతమును అవగాహన చేసుకొని, సరిచూచి, ఈ సిద్ధాంతమునకు సంబంధించిన సమస్యలకు కారణములు, నిరూపణలు చేయడము చేస్తారు.<br>• $\sqrt{2}$, $\sqrt{3}$, ..... మున్నగు కరణీయ సంఖ్యల కరణీయతను నిరూపణ చేస్తారు. వాస్తవసంఖ్యలను అర్థాత, అనర్థాత దత్తాంశ భిన్నములుగా వ్యక్తపరచడము – దానికి గల కారణములు చేస్తాడు.<br>• వాస్తవ సంఖ్యల యొక్క ధర్మాలను అవగాహన చేసుకొంటారు మరియు సరిచూస్తారు. | • అంకగణిత ప్రాథమిక సిద్ధాంతమును వివరించి ఉదాహరణలిస్తారు.<br>• భాగాహారము లేకుండా ఇచ్చిన అకరణీయ సంఖ్యలను అర్థాత దశాంశ భిన్నముగా గాని, అనావృత దశాంశ భిన్నముగా వ్యక్తపరుస్తాడు.<br>• ఘాతరూపములో యున్న భావనలను సంవర్గమానములుగా, సంవర్గమానములను ఘాతరూపములో వ్యక్తపరుస్తాడు.<br>• సంవర్గమానము ఆవశ్యకత, సంవర్గమానము యొక్క సూత్రములు, వాటి మధ్యనున్న సంబంధమును వివరిస్తారు. | • వాస్తవ సంఖ్యలలోని వివిధ భావనలను అనుసంధానము చేస్తారు.<br>• సంవర్గమాన సూత్రములలో ఒక దానిని మరో సూత్ర ఉత్పాదనలో అనుసంధానము చేస్తారు.<br>• సంవర్గమాన భావనలను నిత్యజీవిత సంఘటనలతో అనుసంధానము చేస్తారు. | • కరణీయ సంఖ్యలను సంఖ్యారేఖపై ప్రాతినిధ్యపరుస్తారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | • ఆగమన తార్కిక, నిగమన తార్కితను ఆధారముగా చేసుకొని ఏర్పడిన భావనల సాధారణీకరణం చేసి సంవర్గమానము భావనల నియమాలను, సూత్రములను ఋజువుచేస్తారు మరియు సరిచూస్తారు. | | | |
| | • సమితులు | | • ఇచ్చిన ప్రవచనములు సమితులేనా? కావా? అనుదానిని పరిశీలించి సరిచూడ కల్గుతాడు.<br>• సమసమితులు ను గుర్తించి దానికి గల కారణములను తెలియజేస్తాడు.<br>• రెండు వియక్త సమితుల ఛేదనను ఒక శూన్య సమితిగా గుర్తించి వివరణ ఇవ్వగలుగుతాడు. | • సమితుల భావనకు ఉదాహరణలిస్తాడు.<br>• ఇచ్చిన సమితిని సమితి నిర్మాణ రూపము మరియు జాబితారూపములో వ్యక్తపరుస్తాడు.<br>• సమితులను నిర్వచించడానికి, రాయడానికి అవసరమైన గుర్తులను, సంజ్ఞలను గుర్తించి పరిస్థితులకనుగుణముగా వినియోగిస్తాడు.<br>• ఉపసమితుల గూర్చి వివరణ ఇస్తాడు. | • సమితి భావనను నిత్యజీవిత సంఘటనలతో అనుసంధానము చేస్తాడు.<br>• అంకగణిత, బీజగణిత భావనలను సమితి భావనల అనుసంధానపరుస్తాడు. | |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| బీజగణితం | • శ్రేఢులు | • అంకశ్రేఢిలోని కోరిన పదమును కనుగొంటాడు మరియు పదభేదమును లెక్కిస్తాడు.<br>• అంకశ్రేఢిలోని nవ పదమును కనుగొంటాడు మరియు మొదటి n పదముల మొత్తమును కనుగొంటారు.<br>• గుణశ్రేఢిలోని nవ పదమును కనుగొంటాడు. | • అంకశ్రేఢిలోని nవ పదభేదమునకు మరియు గుణశ్రేఢిలోని nవ పదము మరియు సామాన్య నిష్పత్తులకు సాధారణీకరణము చేసి వాటిని సూత్రరూపములో రాయగల్గుతారు.<br>• అంకశ్రేఢిలోని n పదముల మొత్తమునకు సూత్ర ఉత్పాదన చేస్తారు. | • అంకశ్రేఢి, గుణశ్రేఢిలోని పదములను, వాటి సాధారణ రూపమును రాయడం, వివరించడము చేయగల్గుతారు.<br>• అంకశ్రేఢి, గుణశ్రేఢిలోని nవ పదము, n పదాల మొత్తం, సామాన్య నిష్పత్తి, పదభేదములకు సనాత్రములను కనుగొని వివరించగల్గుతారు.<br>• అంకశ్రేఢి, గుణశ్రేఢిలకు ఉదాహరణలిస్తారు. | • అంకశ్రేఢి, గుణశ్రేఢిలోని భావనలను అంకగణిత, బీజగణిత భావనలతో అనుసంధానము చేస్తారు. | |
| | • బహుపదులు | • బహుపది శూన్య విలువ (వర్గబహుపది, ఘనబహుపది)ను కనుగొంటారు.<br>• అకరణీయ పూర్ణాంకింక బహుపదిని విభాజిక క్రమసోపానము ఆధారముగా సాధించవలసిన సమస్యలను సాధిస్తారు. | • బహుపది శూన్య విలువను కనుగొనే విధానము, కారణములు తెలియజేసి సరిచూస్తారు.<br>• బహుపది శూన్య విలువను పరిశీలించి కొని సాధారణకణములు చేస్తారు. | • బహుపది యొక్క పరిమాణమును, శూన్య విలువను వ్యక్తపరుస్తారు.<br>• రేఖీయ, వర్గ, ఘన బహుపదుల యొక్క శూన్య విలువలను వ్యక్తపరుస్తారు. | • బహుపది శూన్యవిలువను, బహుపది పదముల గుణములతో అనుసంధానముచేస్తారు.<br>• సమస్యాసాధనలో బహుపది శూన్యవిలువ అనే భావనను అనుసంధానముచేస్తారు. | • రేఖీయ బహుపదిని గ్రాఫు కాగితముపై ప్రాతినిధ్యపరుస్తారు.<br>• వర్గ, ఘన బహుపదులను గ్రాఫుకాగితముపై ప్రాతినిధ్యపరుస్తారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | • రేఖీయ సమీకరణ ద్వయం | • రేఖీయ సమీకరణ ద్వయంనకు సంబంధించిన సమస్యలను సాధిస్తారు. (బీజగణిత పద్ధతులు, వివర్జిత పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి) <br> • రేఖీయ సమీకరణముపై ఆధారపడియున్న చిన్న సమస్యలను సాధిస్తారు. | • రేఖీయ సమీకరణముల ద్వయంనకు సంబంధించిన సమస్యాసాధనలకు కారణములు తెలియజేసి వివరించగల్గుతారు. <br> • ఇచ్చిన సమీకరణములు సంగత, అసంగత, ఆధారిత సమీకరణములుగా వర్గీకరించి గుర్తించగల్గుతారు. | • విద్యార్థులు వారి నిత్యజీవిత సంఘటనలను, సందర్భములను రేఖీయ సమీకరణ ద్వయంగా వ్యక్తపరుస్తారు. | • సమీకరణములోని గుణకములను, స్వభావమును అనుసంధానము చేయగల్గుతారు. <br> • రేఖీయ సమీకరణముల భావనను, బీజగణిత, అంకగణిత, రేఖాగణిత భావనలతో మరియు నిత్యజీవిత సందర్భములతో అనుసంధానపరుస్తారు. | • రేఖీయ సమీకరణముల ద్వయంను గ్రాఫు కాగితముపై ప్రాతినిధ్య పరిచి గ్రాఫు పద్ధతిలో సాధిస్తారు. |
| | • వర్గ సమీకరణములు | • కారణాంక పద్ధతి, పరిపూర్ణ వర్గముగా మార్చుట అనే పద్ధతులనుపయోగించి వర్గ సమీకరణ సమస్యాసాధనలు చేస్తారు. | • వర్గ సమీకరణము యొక్క సాధనలను కనుగొనే విధానమును వివరించగల్గుతారు. <br> • ఇచ్చిన విలు వర్గ సమీకరణము యొక్క మూలముకాదా? పరిశీలించి దానికిగల కారణములు వివరించ గల్గుతారు మరియు | • విద్యార్థులు వారి నిత్యజీవిత సంఘటనలను, సందర్భములను వర్గ సమీకరణ రూపములో వ్యక్తపరుచగల్గుతారు. <br> • వర్గ సమీకరణ మూలాల స్వభావములును వ్యక్తపరుస్తారు. | • వర్గ సమీకరణములను అంకగణిత భావనలనుపయోగించి సాధించడములో అనుసంధానము చేస్తారు. | • వర్గ సమీకరణము యొక్క రేఖాచిత్రములను గీయగల్గుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | సరిచూడగలుగుతారు. తగిన కారణములు చెప్పగలుగుతారు.<br>• వర్గ సమీకరణము యొక్క మూలాలను అంచనావేయగల్గుతారు. | | | |
| జ్యామితి (రేఖాగణితం) | • సరూప త్రిభుజాలు | • సరూప త్రిభుజాల ధర్మాలు, సిద్ధాంతాలు (థేల్స్ సిద్ధాంతం మొదలగునవి) ఉపయోగించి వాటి ఆధారంగా సమస్యలు సాధించగలుగుతారు.<br>• సరూప త్రిభుజాల వైశాల్యాలు కనుగొనగలుగుతారు.<br>• పైథాగరస్ సిద్ధాంతం ఆధారంగా సమస్యలు సాధించగలుగుతారు. | • త్రిభుజాల సరూపకత ధర్మాల ఆధారంగా సిద్ధాంతాలను నిరూపించగలుగుతారు.<br>• అన్ని సర్వసమానత్వ పటాలు సరూపాలు అవుతాయి. కాని అన్ని సరూప పటాలు సర్వసమానాలు కావు అని నిర్ధారణలు చేయగలుగుతారు.<br>• కొన్ని నియమాలు / కృత్యాలు ద్వారా సిద్ధాంతాలను పరీక్షించి వాటిని నిరూపించి వాటి విపర్యయాలను తెలుపగలుగుతారు. | • సాధారణీకరణల ఆధారంగా ప్రవచనాలను గణిత భాషలో వ్యక్తీకరించగలుగుతారు.<br>• త్రిభుజాల ధర్మాలను వివరించగలుగుతారు.<br>• ఇచ్చిన ప్రవచనాలకు విలోమ, విపర్యయాలను చెప్పగలుగుతారు. | • నిజ జీవితంలోని వివిధ సందర్భాలకు సంబంధించిన సమస్యలసాధనలో వివిధ బీజగణిత భావనలు, జ్యామితీయ భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు. | • ఇచ్చిన కొలతల ఆధారంగా రేఖాఖండం మరియు విభజనను గీసి చూపగలుగుతారు.<br>• ఇచ్చిన కొలతలతో త్రిభుజాన్ని గీసి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | • త్రిభుజాల సరూపకత ధర్మాలకు సంబంధించిన సిద్ధాంలను నిరూపించగలుగుతారు. | | | |
| | • నిరూపక రేఖాగణితం | • నిరూపక తలంలోని రెండు బిందువుల మధ్య దూరాన్ని కనుగొనగలుగుతారు.<br>• నిరూపక తలంలోని బిందువులను కలుపగా ఏర్పడిన జ్యామితీయ పటాల వైశాల్యం, చుట్టుకొలతలను కనుగొనగలుగుతారు.<br>• విభజన సూత్రం (ఒక బిందువు ఇచ్చిన నిష్పత్తిలో రేఖాఖండమును రెండు భాగాలుగా విభజిస్తున్న సందర్భంలో) నకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• రేఖాఖండము యొక్క త్రిధాకరణ బిందువులను కనుగొనగలుగుతారు. | • నిరూపకతలంలోని రెండు బిందువుల స్థానాలను గుర్తించుటలో మరియు వాటి మధ్య దూరాన్ని కనుగొనుటలో తగిన కారణాలను తెలుపగలుగుతారు.<br>• రేఖాఖండము యొక్క విభజన సూత్రాన్ని కొన్ని కృత్యాల ద్వారా సాధారణీకరించగలుగుతారు. దాని నుండి మరికొన్ని సాధారణీకరణల ద్వారా రేఖాఖండం యొక్క మధ్య బిందువును తెలుపగలుగుతారు.<br>• కొన్ని సాధారణీకరణల ద్వారా రేఖ యొక్క వాలును కనుగొని | • నిరూపతలంలోని రెండు బిందువుల మధ్యదూరమునకు సూత్రము తెలిపి వివరించగలుగుతారు. అదేవిధంగా నిరూపకతలంలోని బిందువులను కలుపగా ఏర్పడిన జ్యామితీయ పటాల వైశాల్యం, చుట్టుకొలతల గురించి వివరించగలుగుతారు.<br>• నిరూపక రేఖాగణితంలోని చేసిన నిర్ధారణలు గణితభాషలో వ్యక్తీకరించగలుగుతారు. గణితభాషలోనున్న వాటిని సొంతమాటల్లో వివరించగలుగుతారు. | • నిరూపక రేఖా గణితంలోని చతుర్భుజం, త్రిభుజం, వృత్తం మొదలగు వాటి యొక్క చుట్టుకొలత, వైశాల్యంలకు సంబంధించిన సమస్యల సాధనలో వివిధ బీజగణిత, జ్యామితీయ భావనలను అనుసంధానం చేయగలుగుతారు.<br>• నిరూపక తలంలోని బిందువులను కలుపగా ఏర్పడిన త్రిభుజవైశాల్యంను “హెరాన్ సూత్రము” నుపయోగించి కనుగొనగలుగుతారు. | • ఇచ్చిన బిందువులను నిరూపక తలంలో చూపగలుగుతారు.<br>• నిరూపకతలంలో ఇచ్చిన బిందువులను కలపడం ద్వారా జ్యామితీయ పటాలను గీసి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | • మధ్య బిందువు, గురుత్వ కేంద్రం, రేఖవాలునకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | కారణాలు తెలుపగలుగుతారు. (నిరూపకతలంలోని రేఖ అక్షాలతో చేసే కోణం ఆధారంగా) | | • నిరూపక రేఖాగణితంలో సరళరేఖలు మొదలగు భావనల అవగాహనలో బీజగణితంలోని రేఖీయ సమీకరణ భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు. | |
| | • వృత్త స్పర్శరేఖలు, ఛేదనరేఖలు - అవగాహన (Tamgents, secants of a circle) | • వృత్తానికి గల స్పర్శరేఖ పొడవునకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు.<br>• వృత్త ఖండము యొక్క వైశాల్యంనకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | • వృత్త స్పర్శరేఖ / ఛేదనరేఖలకు సంబంధించిన నిర్ధారణలు చేసి తగిన కారణములను తెలుపగలుగుతారు.<br>• వృత్తము యొక్క స్పర్శరేఖ మరియు ఛేదనరేఖ (Tangents, Secants) మొదలగు వాటి మధ్య తేడాలు, పోలికలను తెలుపగలుగుతారు.<br>• వృత్త స్పర్శరేఖ, ఛేదనరేఖలక సంబంధించిన సిద్ధాంతములను | • వృత్త స్పర్శరేఖ, ఛేదనరేఖలు (Tangents / Secants) గురించి వివరించగలుగుతారు.<br>• సిద్ధాంతములను / ప్రవచనాలను స్వంతమాటల్లో వివరించగలుగుతారు. వాటిని గణిత వాక్యాలుగా చెప్పగలుగుతారు. | • వృత్త స్పర్శరేఖలు, ఛేధన రేఖల అవగాహనలో "జ్యా" భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు.<br>• వృత్త స్పర్శరేఖలు, ఛేదనరేఖలు, వృత్తఖండ వైశాల్యం కనుగొనుటకు సంబంధించిన సమస్యల సాధనలో వివిధ జ్యామితీయ భావనలను | • వృత్త స్పర్శరేఖలను గీచి చూపగలుగుతారు. నిర్మించగలుగుతారు.<br>• వృత్త ఛేతన రేఖలు గీచి చూపగలుగుతారు. నిర్మించగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | నిరూపించగలుగుతారు మరియు వాటికి విపర్యయాలు రాయగలుగుతారు.<br>• వృత్తంలోని అధిక వృత్తఖండ వైశాల్యం, అల్ప వృత్త ఖండ వైశాల్యమునకు మధ్యగల భేదాలను, పోలికలను సాధారణీకరణాల ద్వారా తెలుపగలుగుతారు. | | అనుసంధానం చేయగలుగుతారు. | |
| త్రికోణమితి | • త్రికోణమితీయ నిష్పత్తులు | • త్రికోణమితీయ నిష్పత్తులు $0^0$ నుండి $90^0$ ల వరకు ఉన్న వాటికి సంబంధించిన సమస్యలు సాధించ గలుగుతారు.<br>• త్రికోణమితీయ న్యాయాలకు (trigono-metric identities) సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | • త్రికోణమితీయ నిష్పత్తుల ($0^0$ నుండి $90^0$) విలువలు కనుగొనడంలో, ఇచ్చిన త్రిభుజంలోని భుజం కొలత మొ॥నవి కనుగొనడంలో తగిన కారణాలు తెలుపగలుగుతారు.<br>• త్రికోణమితీయ నిష్పత్తులకు సాధారణీకరణాలు | • ఇచ్చిన త్రిభుజంలోని కర్ణము, ఎదుటి భుజం, ఆసన్నభుజం మొదలగు పదాల గురించి వివరించగలుగుతారు.<br>• Sin, Cos, Tan మొదలగు గణిత పదజాలాన్ని వివరించగలుగుతారు. వాటి ద్వారా చేసిన నిర్ధారణలు మొదలగువాటిని గణిత భాషలో/గణిత వాక్యాలలో వ్యక్తీకరించగలుగుతారు. | • త్రికోణమితీయ నిష్పత్తులకు సంబంధించిన సమస్యల సాధనలో బీజగణిత భావనలను ఉపయోగించ గలుగుతారు. | • త్రికోణమితీయ నిష్పత్తులను పట్టిక రూపంలో ($0^0$ నుండి $90^0$) చూడగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| | | | చేయగలుగుతారు. సరిచూడగలుగుతారు. | • నిత్యజీవిత సమస్యల సాధనలో త్రికోణమితి ఆవశ్యకతను, పరిధిని వివరించగలుగుతారు. | | |
| | • త్రికోణమితీయ అనువర్తనాలు | • త్రికోణమితీయ అనువర్తనాల (ఎత్తులు, దూరాలు)కు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | • సమస్యల సాధనలో "ఊర్ధ్వకోణం", "నిమ్నకోణం"ల మధ్యగల భేదాలను, పోలికలను తెలుపగలుగుతారు. | • "ఊర్ధ్వకోణం", "నిమ్నకోణం"లను వివరించగలుగుతారు. వాటి ద్వారా చేసిన నిర్ధారణలను గణిత భాషలో / గణిత వాక్య రూపంలో వ్యక్తీకరించగలుగుతారు. | • త్రికోణమితీయ అనువర్తనాలకు సంబంధించిన నిత్యజీవితంలో సమస్యలుసాధించడంలో వివిధ బీజగణిత, జ్యామితీ భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు. | • త్రికోణమితికి సంబంధించిన సమస్యల సాధన చేసేటప్పుడు వాటిని పటాల ద్వారా గీచి చూపగలుగుతారు. |
| సంభావ్యత | • ఒకే ఘటన ద్వారా కలుగు సంభావ్యత - అవగాహన | • యాదృ,చ్ఛిక ప్రయోగం (సామాన్య ఘటన)నకు సంబంధించిన సమస్యలను వివిధ పద్ధతుల్లో సాధించగలుగుతారు. | • నిశ్చిత ఘటన, అనిశ్చిత ఘటన (ఒకే సామాన్య ఘటన)లకు చెందినవాటికి ప్రాయోజిక, సైద్ధాంతిక పరంగా గల సంభావ్యతకు సాధారణీకరణలు, నిర్ణారణలు చేయగలుగుతారు. | • సంభావ్యతకు సంబంధించిన పదజాలాన్ని వివరించగలుగుతారు. <br>• సంభావ్యత ఉపయోగాన్ని వ్యక్తపరచగలరు. | • సంభావ్యత అవగాహనలో మరియు సంభావ్యతకు సంబంధించిన సమస్యల సాధనలో వివిధ అంకగణిత పూర్వ భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు. | • యాదృచ్ఛిక ప్రయోగం ద్వారా వచ్చు ఫలితాలను పట్టిక రూపంలో రాసి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు - నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం - దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| గణిత నమూనా విధానాలు (Mathematical modelling) | • గణిత నమూనా విధానాల అవగాహన. | | • గణిత నమూనాలోని సమస్యల సాధనలోని సోపానాలకు తగిన కారణాలు తెలుపగలుగుతారు. | • ముందు తరగతుల్లో ముందు పీరియడ్‌లలో నేర్చుకున్న భావనలకు గణిత నమూనాను ఏర్పరచగలుగుతారు.<br>• గణిత నమూనా విధానాల యొక్క ఆవశ్యత / పరిధిని వ్యక్తపరచగలుగుతారు. | • వివిధ భావనలను గణిత నమూనా విధానాలతో అనుసంధానం చేయగలుగుతారు. | |
| క్షేత్రగణితం | • ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణములు | • ఇచ్చిన ఏవేని (3D) రెండు ఆకారాలచే ఏర్పడిన సంయుక్త ఆకారాల ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణాలకు సంబంధించిన సమస్యలు సాధించగలుగుతారు. | • జ్యామితీయ (3D) ఆకారాల ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణముల సాధారణీకరణముల ద్వారా ఒకదానికొకటి సంంధాలు, నిర్ధారణలు ఏర్పాటుచేస్తూ వాటిచే ఏర్పడిన సంయుక్త ఆకారాల ఉపరితల వైశాల్యాలు, ఘనపరిమాణములను సాధారణీకరించలుగుతారు. తగిన కారణములు తెలుపగలుగుతారు. | • క్షేత్రగణితంలోని వైశాల్యం, ఘన పరిమాణాలు (వివిధ ఆకారాలకు) మొ॥వి వాటిని వివరించగలుగుతారు. | • ఉపరితల వైశాల్యం, ఘనపరిమాణంనకు సంబంధించిన సమస్యల సాధనలో వివిధ జ్యామితీయ, బీజగణిత భావనలను అనుసంధానం చేసుకోగలుగుతారు. | • వివిధ జ్యామితీయ ఆకారాలచే ఏర్పడు సంయుక్త ఆకారాలను పటాలద్వారా గీచి చూపగలుగుతారు. |

| విషయ విభాగం (Area) | కీలక భావనలు (Key conceptes) | సమస్యాసాధన (Problem solving) | కారణాలు – నిరూపణలు (Reasons-Proofs) | వ్యక్తపరచడం (Communication) | అనుసంధానం (Connection) | ప్రాతినిధ్యపరచడం – దృశ్యీకరణ (Representation - Visualisation) |
|---|---|---|---|---|---|---|
| దత్తాంశ నిర్వహణ (సాంఖ్యాక శాస్త్రం) | • అంకమధ్యమం, మధ్యగతం, బాహుళకం | • వర్గీకృత / అవర్గీకృత దత్తాంశమునకు సంబంధించి అంకమధ్యమం, మధ్యగతం, బాహుళకంలను వివిధ పద్ధతులలో కనుగొనుగలుగుతారు. | • ఇచ్చిన అవర్గీకృత దత్తాంశం యొక్క అంకమధ్యమం, మధ్యగతం, బాహుళకంలను అంచనా వేయగలుగుతారు. తగిన కారణాలు తెలుపగలుగుతారు.<br>• తరగతి అంతరాలు, హద్దులు అవధులు మొదలగు వాటి మధ్య సంబంధాలను తెలుపగలుగుతారు. | • అవర్గీకృత దత్తాంశం యొక్క అంకమధ్యమం, మధ్యగతం, బాహుళకం మొదలగు పదజాలాన్ని వివరించగలుగుతారు.<br>• తరగతి మధ్య విలువవలు, అవధులు, హద్దులు మొదలగు వాటి ఉపయోగాన్ని వివరించగలుగుతారు.<br>• వివిధ భావనలను / పదాలను గణిత సూత్ర రూపంలో రాసి వివరించగలుగుతారు. | | • ఇచ్చిన దత్తాంశాన్ని పౌనఃపున్య విభాజన / సంచిత పౌనఃపున్య పట్టికల ద్వారా ప్రాతినిధ్యపరచ గలుగుతారు.<br>• రేఖాచిత్రాల ద్వారా ఇచ్చిన దత్తాంశాన్ని ప్రాతినిధ్యపరచ గలుగుతారు. |

# 7. గణిత విద్యా ప్రణాళిక - అమలు ( I, 2 తరగతులు )

**(బోధనాభ్యసన ప్రక్రియ, బోధనాభ్యసనాసామగ్రి, పాఠ్యపుస్తకములు, ఉపాధ్యాయుని సంసిద్ధత మరియు మూల్యాంకనం)**

**పరిచయము :**

తరగతి గదిలో ప్రతీ విద్యార్థి ముఖ్యుడే. ప్రస్తుత కాల పరిస్థితులలో తరగతి గదిలో కొద్దిమంది విద్యార్థుల ప్రగతిని పరిగణలోనికి తీసుకొని విజయవంతం లేదా ప్రతికూలముగా మొత్తము తరగతి గదిలో అందరు విద్యార్థులు ప్రగతిగా పరిగణించడము జరిగింది. కాని వాస్తవమునకు ఇది సత్యదూరం. ఫలవంతమైన తరగతి గదిలో తరగతి గది వాతావరణం, బోధనాభ్యసన ప్రక్రియ, బోధనాభ్యసనా సామగ్రి, పాఠ్యపుస్తకములు, ఉపాధ్యాయుని సన్నద్ధత మరియు మూల్యాంకనము ప్రముఖ భూమికను పోషిస్తున్నాయి.

విద్యార్థి యొక్క మేధస్సు పాఠశాల ప్రవేశము వాటికి 'ఖాళీగాయన్న పలక' (తబుల్లరస) వంటిది. దానిపై మనకు కావలసినది రాయవచ్చు మరియు చెరిపేయవచ్చు అన్న సత్యదూరము అయిన అపోహలోయున్నాము. కాని విద్యార్థి తరగతి గది ప్రవేశమునకు ముందే చాలా గణిత భావనలను కల్గియుంటారు. అవి అస్పష్టముగా, క్రమబద్ధముగాలేని అమరికలో ఉంటాయి.

**అ) తరగతి గది వాతావరణము – బోధనాభ్యసన కృత్యము / పద్ధతి :**

తరగతి గది వాతావరణము మరియు బోధనాభ్యసన ప్రక్రియలు క్రమపద్ధతిలో నిర్వహించడానికి ఈ కింది సూచించిన విధముగా ఉండాలి.

- తరగతి గదిలో ప్రదర్శించే వివిధ కృత్యములలో స్వేచ్ఛాయుతముగా విద్యార్థులు పాల్గొనేవిధముగా, ఆసక్తిదాయకముగా తరగతి గది వాతావరణముండాలి.
- విద్యార్థులు తరగతి గది యొక్క వరండాలో, చెట్లకింద కూర్చోరాదు. విశాలముగా ఉండి, గాలి, వెలుతురు ధారాళముగా వచ్చే గదులలో పిల్లను కూర్చోబెట్టాలి.
- తరగతి గదిలో భయరహిత వాతావరణం ఉండాలి. దండన, నిషేధించడం, అస్పృశ్యత, నిర్బంధిత మరియు ఒత్తిడి వాతావరణం లేకుండా జాగ్రత్తలను తీసుకోవాలి.
- వ్యక్తిగత కృత్యములు, జట్టుపని, పూర్తి తరగతి కృత్యములలో విద్యార్థులు స్వేచ్ఛగాపాల్గొని నిర్వహించే విధముగా తరగతి గది ఉండాలి.
- విద్యార్థులకు స్వేచ్ఛగా బోధనాభ్యసన ప్రక్రియలో పాల్గొనేందుకు ప్రశ్నించేతత్వమును, చర్చించే తత్వమును విద్యార్థులలో పెంపొందించాలి. దీనికి తరగతి గదిలో అవకాశము ఉండాలి.
- విద్యార్థులు స్థిరంగా ఒకే స్థలంలో కూర్చొనే పద్ధతిని తొలగించాలి.. ఈ విషయములో విద్యార్థులకు వెసులుబాటు ఉండాలి. అర్ధవృత్తాకారములో లేదా వృత్తాకారంలోగాని లేదా ఇతర పద్ధతుల్లో విద్యార్థులు కూర్చొని కృత్యాలు నిర్వహించుకొనే వీలుండాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ పాఠ్యపుస్తకములోని కృత్యాలా ఆధారంగా నిర్వహించాలి. అవసరమైనచో ఉపాధ్యాయుడు అదనపు సమాచారము కోసము 'స్నేహబాల' కార్డులు లేదా ఇతర వనరులను ఉపయోగించవచ్చు.
- బోధనాభ్యసన ప్రక్రియలలో విద్యార్థులను ప్రశ్నించేందుకు, పాల్గొనేందుకు మరియు అవగాహన చేసుకొనేందుకు తగినంత సమయమును ఇవ్వాలి.

- సంఖ్యామానము భోదించేటప్పుడు ముందుగా వస్తువులను లెక్కించడము నేర్పి తరువాత రాయడము, చదవడం నేర్పాలి. ఇది ఒక క్రమపద్ధతిలో నిర్వహించబడాలి.
- ప్రతీ యూనిట్‌ను బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు ముందుగా (పూర్తి తరగతిలో అందరు) విద్యార్థులచే ఆ పాఠ్యాంశములో ఇయ్యబడిన కృత్యములను అవగాహనపరిచి ప్రదర్శింపజేసిన లెక్కలను / సమస్యలను వ్యక్తిగతంగా సాధింపజేయాలి.
- తరగతి గదిలో కృత్యములును నిర్వహించే సమయంలో ఆ కృత్యంలపై విద్యార్థులకు ముందుగా అవగాహన కల్పించాలి. తర్వాత స్నేహబాల కార్డులను కూడా విరివిగా ఉపయోగించి జట్లలో ఆ కార్డులలోని కృత్యాలను నిర్వహించే విధంగా, పిల్లలందరినీ పాల్గొనజేయాలి.
- ఒక యూనిట్ పూర్తి అయిన తరువాత ఉపాధ్యాయుడు విద్యార్థుల యొక్క అవగాహనను అంచనావేయడానికి ఒక ప్రశ్నపత్రమును స్వయంగా తయారుచేయాలి. లేదా స్నేహబాల కార్డులలోని మూల్యాంకన కార్డు ఆధారంగా మూల్యాంకనము చేయాలి. పిల్లల ప్రగతిని అంచనావేయాలి.
- పూసల దండ నాణెములు, కరెన్సీనోటులు, కర్రపుల్లల కట్టలు, మున్నగు బోధనాభ్యసన సామగ్రిని సంఖ్యాభావన మరియు చతుర్విధ ప్రక్రియలు. (కలపడం, తీసివేదయం, గుణకారం, భాగాహారం) మొదలగు వాటిని పిల్లలలో పెంపొందింపజేయడంలో, కృత్యాల నిర్వహణలో తప్పక ఉపయోగించాలి.
- ప్రతిరోజూ గణితమునకు కేటాయించిన 85 నిమిషాలలో మొదటి 45 నిమిషాలు మొత్తము తరగతి గదిలోని విద్యార్థులందరూ కృత్యాధారిత అభ్యసనము చేయాలి. చివరి 40 నిమిషాలు నేర్చుకున్న వాటిపై అభ్యాసం కల్పించాలి. అదేవిధంగా తరగతిలోని మందశీల విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని వారికై ప్రత్యేక అభ్యసన కృత్యాలు నిర్వహించాలి.
- భావనను అవగాహన పరిచన తరువాత నల్లబల్లపై ఒక మాదిరి ప్రశ్నను ఇచ్చి పూర్తి తరగతిలో చర్చింపజేస్తూ నల్లబల్లపై సాదనను అవగాహనపరచాలి.
- రెండవ 40 నిమిషాలలో పాఠ్యపుస్తకంలోని చిన్నచిన్న అభ్యాసాలైన 'ఇవిచేయండి', 'వీటిని ప్రయత్నించండి' మరియు 'చర్చించు, ఆలోచించు'లోని సమస్యలను సాధింపజేయాలి.
- 'ఇవిచేయండి' ని విద్యార్థి స్వయంగా, వ్యక్తిగతముగా చేయాలి.
- 'వీటిని ప్రయత్నించండి' వ్యక్తిగతముగాగాని లేదా జట్టుపనిగా చేయాలి.
- 'చర్చించు మరియు ఆలోచించు' ను జట్టుగా చర్చించి సాధించాలి.
- అభ్యాసములోని సమస్యలను పూర్తి తరగతిలో చర్చింపజేసి వాటిని పిల్లలు స్వంతంగా చేసేలా అవకాశం కల్పించాలి. పిల్లఉ రాసిన వాటిని పరిశీలించాలి. ఏమైనా అనుమానాలు ఉంటే అడిగి తెలుసుకొనేలా ప్రోత్సహించాలి.
- సంఖ్యాభావన మరియు చతుర్విధ ప్రక్రియల అవగాహనకు స్నేహబాల కార్డులలో సూచించిన ఆటలు మరియు పజిల్స్ కూడా తప్పక వినియోగించాలి.
- సంఖ్యలను లెక్కించడం, వాటికి అనుబంధ సంఖ్యలను రాయడంలో గ్రిడ్‌పేపరును ఉపయోగించడం, గళ్ళ చదరాలకు రంగులు వేయడం వంటి వాటిని 1, 2 తరగతుల బోధనాభ్యసన ప్రక్రియలలో తగినంత అవకాశం ఇవ్వాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల సందర్భంగా ఉపాధ్యాయుడు ఉపయోగిస్తున్న భాష పిల్లలకు అర్థమవుతుందా లేదా పరిశీలించాలి. అవసరమైతే ముందుగా పిల్లలు వాడుతున్న భాషనే ఉపయోగించాలి. దీని ద్వారా గణిత పదజాలాన్ని / భాషను పరిచయం చేస్తూ పిల్లలకు అవగాహనపరచాలి.
- విద్యార్థుల యొక్క వ్యక్తిగత భేదములను అనుసరించి 30 నిమిషాలకు తగ్గకుండా బోధనాభ్యసన కృత్యములు నిర్వహించాలి.

## ఆ) బోధనాభ్యసన సామగ్రి :

1వ తరగతి మరియు 2వ తరగతి గణితమును బోధించేటప్పుడు ఈ కింది సూచించిన బోధనాభ్యసన సామగ్రిని ఉపయోగించాలి.

- స్నేహబాల కార్డులు
- పూసల దండ
- గింజలు / గులకరాళ్ళు
- పుల్లలు / కట్టలు
- డమ్మీ కరెన్సీ నోట్లు మరియు నాణెములు
- పాచిక, పరమపద సోపానం ఆట
- పజిల్స్, సంఖ్యాభావన నేర్చుకోవడానికి ఆటలలో ఉపయోగించే కార్డులు
- సంఖ్యా కార్డులు (1-100) (ఫ్లాష్ కార్డులు)
- (1-50) (డాట్ కార్డులు) (చుక్కల కార్డులు) (2 సెట్లు)
- (గళ్ళ కాగితం)
- వివిధ రకాల సంఖ్యా చార్టులు
- రంగు పెన్సిల్స్, రంగు కాగితములు
- బొమ్మల కార్డులు
- న్యూస్ పేపర్లు / మేగజిన్స్
- ప్లాస్టిక్‌తో చేసినవి లేదా చెక్కతో చేసిన ఘనములు (ఒకట్లు, పదులు, వందలు సూచించుటకు)
- కాలండర్
- కొలత పాత్రలు, బరువులు, టేపు, స్కేలు మొదలగునవి
- ద్విమితీయ జ్యామితీయ మోడళ్ళు
- సంఖ్యారిబ్బన్

### ఇ) పాఠ్య పుస్తకములు :

ఈ కింద సూచించిన అంశాలను దృష్టిలో ఉంచుకొని 1 మరియు 2వ తరగతుల పాఠ్యపుస్తకములు ఉండాలి.

- ♦ పాఠ్య పుస్తకము అనేది 1 మరియు 2వ తరగతి స్థాయిలో పాఠ్యపుస్తకము మరియు వర్క్‌పుస్తకముగా ఉండాలి.
- ♦ పాఠ్యపుస్తకమ గణిత బోధనాలక్ష్యాలను మరియు పిల్లఉ సాధించాల్సిన విద్యాప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించబడాలి.
- ♦ పాఠ్యపుస్తకం నాణ్యమైన పేపరుతో, రంగు రంగుల బొమ్మలు చదవడానికి అనువుగా ఉండే ఫాంటుసైజు, నాణ్యమైన ముద్రణతో కూడి యువ గణితజ్ఞులను ఆకర్షింపబడేటట్లు ఉండాలి.
- ♦ పాఠ్యపుస్తకం పిల్లల్ని ఆలోచింపజేసేదిగా ఉంటూ పాఠ్యపుస్తకంలో ఆటలు, పాటలు, రంగులు వేసే కృత్యాలు మొదలగు వాటితో కూడి ఆసక్తి కల్గిస్తూ ఆనందంగా నేర్చుకోవడాన్ని ప్రోత్సహించేలా ఉండాలి.
- ♦ పాఠ్యపుస్తకములో ఇచ్చిన బొమ్మలు పిల్లలు గణిత భావనను అర్థము చేసుకోవడానికి మాత్రమే కాకుండా సూచనలను కృత్యములను అర్థము చేసుకొనే విధముగా ఉండాలి.
- ♦ పాఠ్యపుస్తకము నిజజీవిత సంఘటనలు లేదా కథ లేదా పాట ద్వారా భావనకు అవగాహన చేసుకోవడానికి తద్వారా సమస్యాసాధన మరియు ఇతర గణిత నైపుణ్యములు పెంపొందించుకోవడానికి ఉపయోగపడాలి.
- ♦ పాఠ్యపుస్తకములో ఇచ్చిన బొమ్మలు, కృత్యములు విద్యార్థులను ఆలోచింపజేసేలా ఉండాలి.
- ♦ పిల్లవాడికి అర్థమయ్యే సరళమైన భాషలో ఉండి చాలా బొమ్మలను, కృత్యాలు (లెక్కించుటకు, జతపరచుటకు, సరైనదాన్ని గుర్తించుటకు, భావనల అవగాహనకు, సమస్యాసాధనకు వీలుగా) ఉండాలి.
- ♦ పిల్లలలో తార్కిక ఆలోచనను పెంపొందించుకునే విధంగా పాఠ్యపుస్తకాలు ప్రోత్సహించేలా ఉండాలి.
- ♦ పాఠ్యపుస్తకములో కృత్యములు మరియు అభ్యాసములు, 'తరగతి బయటి వాతావరణము' నుండి నేర్చుకునే సంస్కృతి పెంపొందించాలి.
- ♦ పాఠ్యపుస్తకము విద్యార్థుల యొక్క సహజ ఆసక్తి, గణితభావలను అభివృద్ధిపరిచే విధముగా ఉండాలి.
- ♦ కొంత సమయం తర్వాత మళ్ళీ నేర్చుకొనేలా సర్పిలాకార పద్ధతిలో యూనిట్స్‌ను అమర్చి గణితభావనల అవగాహనను అభివృద్ధిపరచాలి.

### ఈ) ఉపాధ్యాయుని సంసిద్ధత – ప్రగతి సూచికలు :

- ♦ 1 మరియు 2వ తరగతులను భోదించు ఉపాధ్యాయులు వ్యక్తిగత బాధ్యతవహిస్తూ దానికనుగుణంగా స్వయంగా టైంటేబుల్‌ను ఏర్పరుచుకొని భోదించాలి.
- ♦ 85 నిమిషాలలో 45 నిమిషాలు బోధన, కృత్యములకొరకు వెచ్చించాలి. తరువాత 40 నిమిషాలు మందశీల విద్యార్థులపై కేంద్రీకరించి భావనలను అవగాహన పరచాలి. 45 నిమిషాలలో మొదటి 10 నిమిషాలు పూర్వజ్ఞానము కొరకు, 15 నిమిషాలు క్రొత్తగా చెప్పబడిన గణిత భావనలను బోధించుటకు తరువాత 15 నిమిషాలు అభ్యాసములోని సమస్యలను సాధించుటకు మరియు చివరి 5 నిమిషాలు భావనను విస్తృతపరిధి అవగాహన పరిచేందుకు కృషిచేయాలి. దీనికోసం ఉపాధ్యాయుడు ప్రణాళిక రూపొందించుకోవాలి.
- ♦ ఉపాధ్యాయుడు వార్షిక మరియు యూనిట్‌ప్లాన్‌లను తయారుచేసుకొని తదనుగుణముగా బోధనాభ్యసన ప్రక్రియలను నిర్వహించాలి.

- ఒక యూనిట్ / పాఠం బోధించుటకు ముందుగానే ఆ యూనిట్‌లోని భావనల అవగాహనకు ఉపయోగపడే బోధనాభ్యసన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి.
- ఉపాధ్యాయుడు తరగతి గదిలోని విద్యార్థులందరూ ప్రతి యూనిట్ ద్వారా తనకు నిర్దేశించిన విద్యాప్రమాణాలు, నైపుణ్యములు పొందేటట్లు ఉపాధ్యాయుడు బాధ్యతవహించాలి.
- విద్యార్థులందరూ కూడా నిర్దేశించిన సామర్థ్యాలు సాధించారా లేదా తెలుసుకొనుటకు సామర్థ్యాధారిత మూల్యాంకనంను నిర్వహించాలి. ఫలితాలను విశ్లేషించాలి. వెనకబడిన పిల్లలకు ప్రత్యేక బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించు సామర్థ్యాలు సాధించేలా చూడాలి.
- ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వృత్యంతర శిక్షణలో పాల్గొనాలి.
- ఉపాధ్యాయుడు తప్పనిసరిగా అదనపు సమాచారము కోసం, రిఫరెన్సు పుస్తకములను మ్యాగజైన్స్, వ్యాసాలు మొదలగువాటిని మరియు తోటి ఉపాధ్యాయులతో చర్చలద్వారా, internet మొదలగువాటిని సంప్రదించాలి.

## మూల్యాంకనం

మూల్యాంకనము లేదా మదింపు అనేది విద్యార్థి యొక్క అభ్యసన స్థాయిని తెలుసుకొనుటలో ముఖ్యమైన అంశం. గత పది సంవత్సరములుగా రాతపరీక్ష ద్వారా మాత్రమే విద్యార్థి యొక్క జ్ఞానమును అందచనావేస్తున్నాము. ఈ మూల్యాంకనము అంత్యమున మార్కుల చుట్టూ, ర్యాంకులు చుట్టూ మాత్రమే తిరుగుచున్నది. ఇది విద్యార్థులపై వత్తిడి తెస్తున్నది.

కాని నిపుణుల అభిప్రాయము ప్రకాకరము అభ్యసనము కొరకు మదింపు. అభ్యసనము జరుగుతున్న సమయములో నిర్వహించేది మదింపు, అభ్యసనము తరువాత జరిగేది మూల్యాంకనం.

- పై అంశాలను దృష్టిలో ఉంచుకొని 1, 2 తరగతుల స్థాయిలలో మూల్యాంకనం ఏవిధంగా ఉండాలో కింద చర్చించబడినవి.
- విద్యార్థుల యొక్క మూల్యాంకనము నిరంతరముగా ఉండాలి మరియు వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేదిగా ఉండకూడదు.
- మదింపు సమగ్రముగా ఉండాలి. గణిత నిర్ధారిత ప్రమాణాలు సాధించేటట్లుగా ఉండాలి.
- మదింపును రెండు భాగములుగా చేయాలి. అవి 1) ఫార్మేటివ్ (నిర్మాణాత్మకం), 2) సమ్మేటివ్ (సంగ్రహణాత్మకం).
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సమయంలో నిర్మాణాత్మక మూల్యాంకనంలో భాగంగా ఫార్మేట్ పరీక్షలో గణన నైపుణ్యం, పోల్చే నైపుణ్యం, భాషా నైపుణ్యం, కారణములు చెప్పే నైపుణ్యం మొదలగు నైపుణ్యాలు పిల్లలు ఏమేరకు సాధిస్తున్నారో అంచనావేయాలి.
- కూడిక, తీసివేత, గుణకార భావనలకు చెందిన అంశాలలోని తార్కికతను ఏమేరకు అవగాహన చేసుకొన్నారో మూల్యాంకనం చేయాలి.
- సమ్మేటివ్ పరీక్షలో 20% మార్కులు మౌఖిక పరీక్షకు కేటాయించాలి.
- సమ్మేటివ్ పరీక్షలో 50% మార్కులు సమస్యాసాధనకు కేటాయించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనంలో తరగతి గదిలో పిల్లల ప్రతిస్పందనలు, రాతపని, ప్రాజెక్టుపనులు, లఘు పరీక్షల ద్వారా పిల్లల యొక్క అభ్యసనను అంచనావేయాలి.
- ఈ లఘు పరీక్ష (పెన్సిల్ – పేపరు పరీక్ష)లో పిల్లల జ్ఞాపకశక్తిని పరీక్షించడం కాకుండా పిల్లలు భావనలను ఏ విధంగా నేర్చుకొంటున్నారో తెలుసుకోగలగాలి.
- పెన్సిల్ – పేపరు పరీక్షలు పీరియడ్‌కల్‌గా ఉండకూడదు.
- ఉపాధ్యాయుడే స్వయంగా ప్రశ్నపత్రం తయారుచేసుకొని సమ్మేటివ్ పరీక్ష నిర్వహించాలి.

# 8. గణిత విద్యా ప్రణాళిక - అమలు ( 3, 4 మరియు 5 తరగతులు )

**(బోధనాభ్యసన ప్రక్రియ, బోధనాభ్యసనాసామగ్రి, పాఠ్యపుస్తకములు, ఉపాధ్యాయుని సంసిద్ధత మరియు మూల్యాంకనం)**

**పరిచయము :**

తరగతి గదిలో ప్రతీ విద్యార్థి ముఖ్యుడే. ప్రస్తుత కాల పరిస్థితులలో తరగతి గదిలో కొద్దిమంది విద్యార్థుల ప్రగతిని పరిగణలోనికి తీసుకొని విజయవంతం లేదా ప్రతికూలముగా మొత్తము తరగతి గదిలో అందరు విద్యార్థులు ప్రగతిగా పరిగణించడము జరిగింది. కాని వాస్తవమునకు ఇది సత్య దూరం. ఫలవంతమైన తరగతి గదిలో తరగతి గది వాతావరణం, బోధనాభ్యసన ప్రక్రియ, బోధనాభ్యసనా సామగ్రి, పాఠ్యపుస్తకములు, ఉపాధ్యాయుని సన్నద్ధత మరియు మూల్యాంకనము ప్రముఖ భూమికను పోషిస్తున్నాయి.

1 మరియు 2 తరగతులలో విద్యార్థులు, సంఖ్యలు వాటి పరిక్రియలపై ప్రాథమిక జ్ఞానమును నొందుతారు. 3, 4 మరియు 5 తరగతులలో పెద్ద సంఖ్యలు వాటి యొక్క పరిక్రియలను నేర్చుకొంటారు. అదే విధంగా ద్విమితీయ జ్యామితీయ ఆకృతుల వైశాల్యములు, చుట్టుకొలత మొదలగు అంశములను నేర్చుకొంటారు. అదే సాంఖ్యకశాస్త్రము యొక్క ప్రాథమిక భావనను నేర్చుకొంటారు.

పైన పేర్కొన్న అంశాల సాధనకు అవసరమయినటువంటి విషయాలు కింద చర్చించబడినవి.

### అ) తరగతి గది వాతావరణము – బోధనాభ్యసన కృత్యము / పద్ధతి :

తరగతి గది వాతావరణము, బోధనాభ్యసన ప్రక్రియ 3, 4 మరియు 5 తరగతులలో ఈ కింది విధముగా ఉండాలి.

- ప్రతీ విద్యార్థి పాఠ్యపుస్తకము మరియు నోట్ పుస్తకము కల్గి ఉండాలి.
- తరగతి గది వాతావరణము స్వేచ్ఛాయుత, ప్రశాంతముగా ఆహ్లాదకరముగా ఉండాలి.
- ఉపాధ్యాయుడు తరగతిలోని అందరు విద్యార్థులు బోధనాభ్యసన ప్రక్రియలలో పాల్గొనేటట్లు చూడాలి.పిల్లలు తరగతిలో జట్టుపనులు, స్వయం కృత్యములలో పాల్గొంటారు. ఇందులో భాగంగా పిల్లలు స్వేచ్ఛగా తమ అభిప్రాయాలను వ్యక్తపరచడం, భయంలేకుండా ప్రశ్నించడం వంటివి తప్పక చేయగలిగేలా ప్రోత్సహించాలి. ఒకరి అభిప్రాయాలు ఒకరు గౌరవించేలా ఉండాలి.
- ఆగమన చింతనకు ప్రాధాన్యతనిచ్చే విధముగా కృత్యములుండాలి.
- పాఠ్యపుస్తకంలోని కృత్యములు, గణిత భావనలు పిల్లలు అవగాహన చేసుకొనే విధముగా, తార్కికంగా ఆలోచింపజేసే విధంగా, ప్రదర్శించే విధంగా గణిత భాషలో / భావజాలంలో వ్యక్తపరిచే విధంగా ఉండాలి.

- అభ్యాసములోని సమస్యలను విద్యార్థులు స్వయంగా సాధించే విధముగా ప్రోత్సహించాలి.
- ఉపాధ్యాయుడు నిత్యజీవిత సందర్భముల ద్వారా గణిత భావనలను అవగాహనపరచాలి. సందర్భానుసారంగా భావనలను పరిచయం చేస్తూ పిల్లలను చర్చించడానికి ప్రోత్సహించాలి. అంతేకాకుండా ఆటలు, పజిల్స్, గణిత వైవిధ్య సంబంధ అంశాల ద్వారా అభ్యసనం జరిగేలా చూడాలి.
- విద్యార్థులు జట్లలో చర్చించి తయారుచేసిన నోట్సును ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు పరిశీలించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సందర్భంగా విద్యార్థులు గణిత పేటిక సామాగ్రిని ఉపయోగించేలా చూడాలి.
- విద్యార్థులకు ఒక భావనను అవగాహన చేసిన తరువాత నల్లబల్లపై ఒక మాదిరి ప్రశ్న ఇవ్వాలి. పూర్తి తరగతిలో చర్చింపజేస్తూ నల్లబల్లపై ఆ సమస్యసాధనను అవగాహనపరచాలి.
- రెండవ సెషన్ 40 నిమిషాలలో 'ఇవి చేయండి', 'వీటిని ప్రయత్నించండి' మరియు 'చర్చించు, ఆలోచించు' సమస్యలను సాధింపజేయాలి.
- 'ఇవి చేయండి'ని విద్యార్థి స్వయంగా చేయాలి.
- 'వీటిని ప్రయత్నించండి'ని విద్యార్థి జట్టుపనిగా చేయాలి.
- 'చర్చించు మరియు ఆలోచించు' సమస్యలను జట్లలో చర్చించి సాధించేలా చూడాలి.
- అభ్యాసములో ఇచ్చిన సమస్యలను పూర్తి తరగతిలో చర్చింపజేసి విద్యార్థులకు అభ్యాసంగా ఇవ్వాలి. పిల్లలు రాసిన దానిని ఉపాధ్యాయుడు తప్పక పరిశీలించాలి. ఏవైనా అనుమానాలున్నచో ఉపాధ్యాయుడిని అడిగి తెలుసుకునేలా అవకాశం కల్పించాలి. తర్వాత అవసరమైతే లోపనివారణ బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించాలి.

**ఆ) బోధనాభ్యసన సామగ్రి :**

తరగతి గదిలో ఈ కింది బోధనాసామగ్రి ఉండాలి.

- పూసలదండ, పుల్లలు – పుల్లల కట్టలు, మార్బుల్స్, గింజలు, డమ్మీకరెన్సీ – నాణములు.
- క్యాలెండర్, టేప్, కొలతపాత్రలు, సున్నితపుత్రాసు మరియు బరువులు.
- గణిత పరికరముల పేటిక.
- ఘనములు, జియోబోర్డు, పెగ్‌బోర్డు, ఘనపుకడ్డీలు, భిన్నాలచట్రం.
- గ్రిడ్ కాగితము, రంగు పెన్సిల్స్
- గణిత ఫజిల్స్ యున్న పుస్తకం, కథలు మరియు గేమ్స్.
- సంఖ్యాచార్టులు, ఫ్లాష్ కార్డులు, పాచిక, డొమినోకార్డులు మొదలగునవి.
- కర్రతో లేదా ప్లాస్టిక్ చేసిన ఘనములు. (ఒకట్లు, పదులు, వందలు సూచించుటకు)

### ఇ) పాఠ్యపుస్తకములు :

3, 4 మరియు 5 తరగతులు పాఠ్యపుస్తకముల రచనలో దృష్టిలో ఉంచుకోవలసిన అంశాలు కింద ఇవ్వబడినవి.

- విద్యార్థులు లోతుగా, విమర్శనాత్మకంగా ఆలోచించే విధంగా, అలాగే పిల్లలకు అభ్యాసం మరియు గణిత భాష / భావజాలంలో వ్యక్తపరచుటకు అవకాశం కల్పించాలి.
- పాఠ్యపుస్తకములో ఇచ్చిన బొమ్మలు గణిత భావనలను సమగ్రముగా అర్థము చేసుకొనే విధముగా ఉండాలి. పిల్లలు వివిధ కృత్యములతో పాల్గొనుటకు సహకరించేవి ఉండాలి.
- 3వ తరగతి గణిత పాఠ్యపుస్తకము 50% వర్క్‌పుస్తకము. 4 మరియు 5 తరగతులు పాఠ్యపుస్తకములో సుమారు 30% వర్క్‌పుస్తకముగా ఉండాలి.
- పాఠ్య పుస్తకములోని పాఠ్యాంశాలు సంఖ్యలతో సంబంధమున్న (వివిధ రకాల సంఖ్యలు, చతుర్విధ ప్రక్రియలు, భిన్నాలు), జ్యామితీయ భావనలు, వైశాల్యం, చుట్టుకొలత, దత్తాంశ నిర్వహణ మొదలగువాటికి చెందినవై ఉండాలి.
- పాఠ్యపుస్తకములు 3, 4 మరియు 5 తరగుతులు పూర్తయ్యేసరికి విద్యార్థులు నిర్ణయించిన గణిత సామర్థ్యాలు, గణిత నైపుణ్యములు పొందబడి వాటిని నిత్యజీవితంలో ఉపయోగించుకునే సామర్థ్యమును పెంపొందించుకునేలా ఉండాలి.
- పాఠ్యపుస్తకములో ఉపయోగించిన భాష సరళముగా, అర్థవంతముగా ఉండాలి. ఆలోచించేవిధంగా కృత్యాలు ఉండాలి.
- నాణ్యమైన పేపరు, చదవడానికి అనువైన ఫాంట్‌సైజు, రంగు రంగుల బొమ్మలు, పాఠ్యపుస్తకములో ఉండేలా చూడాలి.
- పాఠ్యపుస్తకం పిల్లలకు అనువైన సైజులో ఉండాలి. కవరుపేజీ రంగు రంగు చిత్రాతలతో ఉండి ఆకర్షణీయంగా ఉండాలి.
- పాఠ్యపుస్తకంలోని అభ్యాసాలు యాంత్రికంగా, ఒకే మూసలో ఉండకూడదు. గణిత భావనలను వినియోగించబడేలా, ఒకే సమస్య సాధనను వివిధ పద్ధతుల్లో చేసేలా, పిల్లలు తాము చేసేతప్పులను గుర్తించేవిధంగా, వినియోగించిన, ఎన్నుకొన్న పద్ధతులను వివరించేవిధంగా గణితంలో వ్యక్తపరచే విధంగా అవకాశం కల్పించబడాలి.
- 3వ తరగతి పాఠ్యపుస్తకంలో 1 మరియు 2 తరగతులకు చెందిన భావనలను కనీససామర్థ్యాల సాధనకై పునశ్చరణ చేసే విధంగా వీలు కల్పించాలి. ఇదే విధంగా 4, 5 తరగతుల పుస్తకాలు కూడా ఈ విధానంలోనే కొనసాగించబడాలి.
- పిల్లలు పరిశీలించుటకు, క్రమాలను గుర్తించుటకు, సాధారణీకరణాలు చేయుటకు, క్రమాలను కొనసాగించుటకు మరియు వీటి ద్వారా నూతన క్రమాలను రూపొందించగలిగే సామర్థ్యాన్ని పెంపొందించుకొనుటకు పాఠ్యపుస్తకం అవకాశం కల్పించాలి.
- పిల్లలు నూతన సమస్యలను రూపొందించుటకు పాఠ్యపుస్తకం అవకాశం కల్పించాలి.
- పాఠ్యపుస్తకంలో భావనలకు చెందిన నిర్వచనాలను, వివరణలను నేరుగా ఇవ్వరాదు. పిల్లలు అన్వేషించి, ఆలోచించి అభ్యసనం ద్వారా పొందిన భావనల అవగాహన ద్వారా వారే స్వయంగా నిర్వచనాలు, వివరణలు ఇవ్వగలగాలి.
- పాఠ్యపుస్తకములో ఇచ్చిన బొమ్మలు భావనను అర్థము చేసుకోవడానికి మాత్రమే కాకుండా, కృత్యములను అర్థము చేసుకొనే విధముగా ఉండాలి.

- పాఠ్యపుస్తకములో నిజజీవిత సంఘటనలు లేదా కథ లేదా పాటద్వారా భావనను అవగాహనపరచడానికి కృషిచేయాలి.
- పిల్లలు వివిధ పద్ధతుల్లో / వివిధ వ్యూహాల ద్వారా సమస్యను సాధించుటకు వీలుకల్పించాలి.
- పాఠ్యపుస్తకములో ఇచ్చిన పటములు, కృత్యములు విద్యార్థులు ఆలోచింపచేసేలా ఉండాలి.
- పాఠ్యపుస్తకాలలో గణిత పజిల్స్, ఆటలు, గణిత వైవిధ్య సంబంధ విషయాలు, ప్రాజెక్టపనులకు చోటు కల్పించబడాలి.
- పాఠ్యపుస్తకములో కృత్యములు మరియు అభ్యాసములు 'తరగతి బయటి వాతావరణం' నుండి నేర్చుకొనే సంస్కృతిని పెంపొందించాలి.
- పిల్లల యొక్క అభ్యసనంను పాఠ్యపుస్తకంనకే పరిమితం చేయకుండా ఇతర వనరులను (Reference books & internet etc) ఉపయోగించుకునే విధంగా ప్రోత్సహించాలి.
- పాఠ్యపుస్తకము విద్యార్థుల యొక్క సహజ ఆసక్తి, గణిత భావనలను అభివృద్ధి పరిచే విధముగా ఉండాలి.
- పాఠ్యపుస్తకాలను ఎలా వినియోగించాలి, పిల్లలు ఏం నేర్చుకోవాలో (ప్రతి యూనిట్ ద్వారా) తెలిపే మార్గదర్శకాలు పాఠ్యపుస్తకంలో పొందుపరచాలి.
- కొంత సమయం తర్వాత మళ్ళీ నేర్చుకునేలా సర్పిలాకార పద్ధతిలో యూనిట్స్‌ను అమర్చి గణిత భావనల అవగాహనను అభివృద్ధిపరచాలి.

**ఈ) ఉపాధ్యాయుని సన్నద్ధత - ప్రగతి సూచికలు :**

- ఉపాధ్యాయులు 3, 4 మరియు 5వ తరగతి పాఠ్యపుస్తకములు పూర్తిగా చదివి విషయంపట్ల, అందులోనని కృత్యాలపై సమగ్రమైన అవగాహనను పెంచుకోవాలి.
- ఉపాధ్యాయుడు వార్షిక ప్రణాళికను తయారుచేసుకోవాలి. దీని ఆధారంగా యూనిట్ ప్రణాళికను తయారుచేసుకోవాలి.
- ఉపాధ్యాయుడు ముందుగా పూర్తి తరగతిలో చర్చింపజేస్తూ, భావనను అవగాహన పరచాలి. పిల్లలు ఆ భావనను అవగాహన చేసుకున్నారని నిర్ధారించుకున్న తర్వాతనే దానిపైగల అభ్యాసాలను తమ నోటు పుస్తకంలో వ్యక్తిగతంగా చేయమనాలి.
- యూనిట్ ప్రణాళికను రూపొందించుకొన్న తర్వాత ఆ యూనిట్‌ను బోధించుటకు ముందుగానే అందులోని భావనలను అవగాహనపరిచేందుకు అనువైన బోధనాభ్యసన సామగ్రిని ఉపాధ్యాయుడు సిద్ధం చేసుకొని ఊహించుకోవాలి.
- యూనిట్ ప్రణాళికను రూపొందించుకొన్ని తర్వాత ఆ యూనిట్‌ను బోధించుటకు ముందుగానే ందులోని భావనలను అవగాహన పరిచేందుకు అనువైన బోధనాభ్యసన సామాగ్రిని ఉపాధ్యాయుడు సిద్ధం చేసుకొని ఉంచుకోవాలి.
- ఉపాధ్యాయుడు బోధనాభ్యసన ప్రక్రియల్లోని కృత్యాలలో పిల్లలు ఏవిధంగా పాల్గొన్నారు? ఎంతమంది? ఏమేరకు? ఆశించిన సామర్థ్యాలు సాధించారు, వారి ప్రతిస్పందనలను తన పాఠ్యప్రణాళికలో నమోదుచేసుకోవాలి.
- గణిత బోధనా సమయాన్ని సద్వినియోగ పరచుకొనేవీలుగా పిల్లలకు అర్థవంతమైన అభ్యాసాలు, పనులు కల్పించేలా ప్రణాళిక చేసుకోవాలి.

- ప్రతిరోజూ పిల్లలు చేసిన పనులు, నోటుపుస్తకాలు పరిశీలించాలి. అవసరమైన సూచనలు, సలహాలు నమోదుచేయాలి.
- పిల్లలు చేసిన పనులన, సమస్యాసాధనలను, పజిల్స్‌ను మొదలువాటిని గోడపై ప్రదర్శింపజేయాలి.
- ఉపాధ్యాయుడు కేటాయించిన మొదటి 40 నిమిషాలలో విద్యార్థుల మధ్య నున్న వ్యక్తిగత భేదమును గుర్తించి తదనుగుణముగా బోధన చేయాలి.
- ఉపాధ్యాయుడు తరగతి గదిలోని విద్యార్థులందరూ తనకు నిర్దేశించిన విద్యాప్రమాణాలు, నైపుణ్యములు పొందేటట్లు చేయాలి.
- ఉపాధ్యాయుడు తప్పని సరిగా వృత్యంతర శిక్షణలో పాల్గొనాలి.
- ఉపాధ్యాయుడు తప్పని సరిగా అదనపు సమాచారమును, రిఫరెన్సు పుస్తకములను సంప్రదించుకోవాలి.

### ఉ) మూల్యాంకనము :

3, 4 మరియు 5వ తరగతులలో పెద్ద సంఖ్యల యొక్క పరిక్రియలు, ప్రాథమిక జ్యామితీయ భావనలు మరియు వాటి ధర్మాల, ప్రాథమిక సాంఖ్యశాస్త్ర నైపుణ్యములు పొందాలి. సమస్యాసాధన, కారణములు చెప్పడం, అనుసంధానము చేయడం, వ్యక్తపరచడము, ప్రాతినిధ్యపరచడము విద్యాప్రమాణాలు విద్యార్థి పొందే విధముగా కృషిచేయాలి.

- మూల్యాంకనము ఈ కింది విధముగా ఉండాలి.
- ఈ స్థాయిలో మదింపు సమగ్రంగా ఉండాలి. అనగా దీని ద్వారా నిర్దేశించిన గణిత విద్యాప్రమాణాలు అయిన సమస్యాసాధన, కారణాలు – నిరూపణలు చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం చేయడం ప్రాతినిధ్యపరచడం – దృశీకరించడం వంటివి చేయగలిగే సామర్థ్యం మరియు నైపుణ్యాలను పిల్లలు ఏమేరకు సాధించగలిగారో సమగ్రంగా మదింపు చేయాలి.
- పిల్లలలో స్థాయి వారీగా సంఖ్యాభావన, అంతరాళం, దత్తాంశ నిర్వహణకు సంబంధించిన అంశాలకు మందింపులో చోటు కల్పించాలి.
- బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణ సమయంలో నిర్మాణాత్మక మూల్యాంకనం తరగతిలోని పిల్లల ప్రతిస్పందనలు, రాత పనులు, ప్రాజెక్టుపనులు, లఘు పరీక్ష మొదలగు సాధనాల ద్వారా నిరంతరంగా నిర్వహించాలి.
- లఘు పరీక్షను పీరియాడికల్‌గా కాకుండా ఎప్పుడైనా నిర్వహించుకోవచ్చు. అప్పటికప్పుడే పిల్లలు ఎలా సామర్థ్యాలను పెంపొందించుకుంటున్నారో తెలుసుకొనుటకు సాధనం.
- మదింపును రెండు భాగములుగా చేయాలి. అవి 1) ఫార్మేటివ్, 2) సమ్మేటివ్.
- సమ్మేటివ్ పరీక్షను రాతపరీక్షగా నిర్వహించాలి. ఇది సంవత్సరంలో 3 సార్లు నిర్వహించబడాలి.
- సమ్మేటివ్ పరీక్షలో 50% సమస్యాసాధనకు కేటాయించాలి. మిగతా 50% ఇతర విద్యాప్రమాణాలకు చెందిన సమస్యలు ఇవ్వాల్సి ఉంటుంది.
- ఉపాధ్యాయుడే స్వయంగా ప్రశ్నపత్రం తయారుచేసుకొని పరీక్ష నిర్వహించాలి.

# 9. గణిత విద్యా ప్రణాళిక - అమలు ( 6, 7 మరియు 8 తరగతులు)

## (బోధనాభ్యసన ప్రక్రియ, బోధనాభ్యసనాసామగ్రి, పాఠ్యపుస్తకములు, ఉపాధ్యాయుని సంసిద్ధత మరియు మూల్యాంకనం)

**పరిచయము :**

6, 7 మరియు 8వ తరగతి చదువుచున్న విద్యార్థులు లక్షవరకు సంఖ్యాజ్ఞానమును మరియు ద్విమితీయ చిత్రముల వైశాల్యము మరియు చుట్టకొలన (పరిధి)లను గూర్చిన జ్ఞానమును కల్గి యుంటారు. దత్తాంశ సేకరణ మరియు దత్తాంశ వర్గీకరణ మరియు ప్రాథమిక సాంఖ్యక శాస్త్ర భావనలను తెలుసుకొనిఉంటారు. ఈ స్థాయిలో వివిధ రకములైన సంఖ్యలు వాటి ధర్మాలు, అంకగణిత ఆధారిత బీజగణితం, వాటి ధర్మాలు, ద్విమితీయ, త్రిమితీయ జ్యామితుల ధర్మాలు, క్షేత్రమితి మరియు సాంఖ్యక శాస్త్రమును గూర్చి నేర్చుకొంటారు. విద్యార్థులు కేవలం సమస్యాసాధనను మాత్రమే కాక కారణములు చెప్పడం, సంధానముచేయడం, వ్యక్తపరచడం మరియు ప్రాతినిధ్యపరచడం మున్నగు నైపుణ్యములను పొందుతారు.

ఈస్థాయిలో ఉపాధ్యాయులు కేవలం పాఠ్యపుస్తకములోని సమాచారమును మాత్రమే బోధించుటకు పాఠ్యపుస్తకములోని సమస్యలను సాధించడానికి మాత్రమే పరిమితము అవుతున్నారు. కానీ విజయవంతమైన గణిత తరగతి గది ఈ కింది గుణాలను కల్గిఉంటుంది.

**అ) తరగతి గది వాతావరణము – బోధనాభ్యసన ప్రక్రియ :**

6, 7 మరియు 8వ తరగతి – తరగతి గది వాతావరణము మరియు బోధనాభ్యసన ప్రక్రియ నిర్వహణ ఈ కింది విధముగా ఉండాలి.

- ప్రాథమికోన్నత పాఠశాల స్థాయి ప్రారంభములో విద్యార్థులు 4 అంకెల సంఖ్యా భావనను కల్గి ఉండాలి. చతుర్విధ ప్రక్రియలకు సంబంధించిన సమస్యలను సాధించగలగాలి. అదేవిధముగా ప్రాథమిక జ్యామితీయ భావనలను మరియు క్షేత్రగణిత భావనలను అర్థము చేసుకోగలగాలి. విద్యార్థి తాను పొందిన నైపుణ్యములను / సామర్థ్యములను ఉపయోగించి తార్కిక చింతనను, భావనలను వివరించడమును చేయగలగాలి.
- ఈ స్థాయిలోనే అమూర్త ఆలోచన అభివృద్ధి పరచుకోవడం ప్రారంభమవుతుంది. కాబట్టి బోధనాభ్యసన ప్రక్రియల్లో అమూర్త ఆలోచన అభివృద్ధికి చోటు కల్పించాలి.
- విద్యార్థులు స్వీయ చింతన మరియు పరస్పర అవగాహనాధిరత చింతన ద్వారా పాఠ్యపుస్తకములో నిచ్చిన అభ్యాసములలోని సమస్యలను సొంతముగా సాధించగల్గుతారు.
- వివిధ గణిత భావనలు (సంఖ్యలు, బీజగణితం, రేఖాగణితము, వైశాల్యములు, చుట్టుకొలత, దత్తాంశ నిర్వహణ పై చర్చ, భావవ్యక్తీకరణ మరియు ప్రతిచర్య, ప్రతిస్పందనల సమ్మేళనంగా బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించబడాలి.
- ఉపాధ్యాయుడు 'గణిత పేటిక (Geometry box) నుపయోగించి జ్యామితీయ నిర్మాణ నైపుణ్యములను మరియు తార్కిక చింతన ఆధారిత ఉపపత్తులను రాయగల్గే సామర్థ్యములను విద్యార్థులలో పెంపొందించాలి.
- ఉపాధ్యాయుడు, విద్యార్థులు స్వయంగా పాఠ్యపుస్తకములో ఇచ్చిన అభ్యాసములను సాధించే విధముగా తర్ఫీదును, అవకాశములను కల్పించాలి. వాటిని ప్రతిరోజూ ఉపాధ్యాయుడు పరిశీలించాలి.

- గణిత తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియలలో చిక్క ప్రశ్నల సమస్యాసాధన, క్విజ్ నిర్వహణ, జ్యామితీయ నిర్మాణములు, ప్రాజెక్టు నిర్వహణ, గణిత పజిల్స్ సేకరణ మరియు వాటి సాధనలపై చర్చ తప్పని సరిగా చోటు కల్పించబడాలి.
- విద్యార్థులు గణిత భావనలను వినడం, చూడటం, పరిశీలించడం, చర్చించడము మరియు సాధించడం చేసేవిధముగా ఉపాధ్యాయుడు కృషి చేయాలి.
- విద్యార్థులు, పాఠశాలలో యున్న లేదా పాఠశాల బయట లభ్యమవుతున్న మేగజిన్స్, రిఫరెన్స్ పుస్తకముల నుండి అవసరమైన భావనలకు సంబంధించిన సమాచారమును సేకరించడము చేసేవిధముగా ఉపాధ్యాయుడు ప్రోత్సహించాలి.
- ప్రత్యేక అవసరము ఆవశ్యకమైన విద్యార్థులకు అవసరమైన సామగ్రిని ఉపాధ్యాయుడు అందించేందకు కృషిచేయాలి.
- పిల్లలకు వివిధ అంశాలతో కూడిన సమాచారం సేకరించడం, పట్టికలో నమోదుచేయడం, వాటిని గ్రాఫు రూపంలో ప్రదర్శింపజేయడం వంటి పనులను ఇవ్వాలి.
- కొంచెము క్లిష్టత కల్గిన బీజగణితమును మొదటిసారిగా పరిచయము చేస్తున్నాం కనుక ఉపాధ్యాయులు విద్యార్థులలో కలిగే భయంను పోగొట్టడానికి ఈ బీజగణితం అంకగణిత భావనలపై ఆధారపడి నిర్మింపబడిన గణిత అంశముగా పరిచయము చేయాలి. ఆవిధమైన బోధనాభ్యసన ప్రక్రియలను రూపొందించుకోవాలి.
- బోధనాభ్యసన ప్రక్రియలు - నిర్వహించేటప్పుడు విద్యార్థులను వర్గీకరణ చేయడము గాని, చేయుటకు ప్రయత్నించడముగాని చేయరాదు. అనగా వివక్షతతో కూడిన విధంగా వేరుచేయరాదు.
- గణిత భావనలను బోధించేటప్పుడు నిత్యజీవిత సందర్భాల ఆధారంగా చర్చలకు అవకాశం ఇవ్వాలి.
- విద్యార్థులలో గణిత భాషా నైపుణ్యములను, తార్కిక చింతనను మరియు సమస్యాసాధనను పెంపొందించాలి.
- నిర్వచనములు, సూత్రములను నేరుగా ఇవ్వకుండా పిల్లలు అన్వేషణ, వివిధ కృత్యముల ద్వారా భావనల అవగాహన ద్వారా సాధారణీకరణలు చేసుకొని సూత్రములను, నిర్వచనములను స్వయంగా చెప్పగలగాలి. అలాగే సూత్రాలను, నిర్వచనాలను బట్టీపట్టకుండా, భావనలను లోతుగా అవగాహన చేసుకొని వాటిని నూతన సందర్భాలలో వినియోగించగలగాలి.
- "ఇవిచేయండి" ప్రశ్నలను విద్యార్థి స్వయంగా సాధించాలి.
- "ప్రయత్నించండి" లోని ప్రశ్నలను విద్యార్థులు వ్యక్తిగతంగా లేదా జట్లలో సాధించాలి.
- "ఆలోచించండి-చర్చించండి" లోని ప్రశ్నలను జట్లలో చర్చించిన తర్వాత సాధించాలి.
- విద్యార్థులు తమ నోట్ పుస్తకములలో సాధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి, వారు చేసే తప్పులను క్రమం తప్పకుండా సరిదిద్దే ప్రయత్నం చేయాలి. తగిన సూచనలు ఇవ్వాలి.
- ఉపాధ్యాయుడు తరగతి గదిలో పిల్లల ప్రతిస్పందనలు, వారు నేర్చుకునే విధానం, ఏమేరకు? ఎంతమంది? కృత్యాలలో పాల్గొంటున్నారు? ఎంతమంది సామర్థ్యాలు సాధించగలిగారో వాటి ప్రణాళికలో పొందుపరచుకోవాలి.
- ఉపాధ్యాయుడు, విద్యార్థులు స్వేచ్ఛగా, భయరహిత వాతావరణములో ప్రశ్నలు అడిగే విధముగా ప్రోత్సహించాలి.
- ప్రతీ మాసమునకొకసారి ఒక ప్రాజెక్టునియ్యాలి. ఆ ప్రాజెక్టును పర్యవేక్షించాలి. దానికి సంబంధించిన పిల్లలు రాసిన నివేదికలను తరగతి గదిలో చర్చింపజేయాలి, ప్రదర్శింపజేయాలి.
- 'ఇవిచేయండి', 'వీటిని ప్రయత్నించండి' మరియు 'ఆలోచించండి మరియు చర్చించండి' సమస్యలను విద్యార్థులు ఉపాధ్యాయుడి సమక్షంలో తరగతిలోనే సాధించే విధముగా కృషిచేయాలి.

- అభ్యాసములో ఇచ్చిన సమస్యల సాధనను పూర్తి తరగతిలో చర్చింపజేసి పిల్లలకు అభ్యాసంగా ఇవ్వాలి. పిల్లలు రాసిన వాటిని ఉపాధ్యాయుడు తప్పక ఎప్పటికప్పుడు పరిశీలించాలి. సమస్యాసాధనలో పిల్లలకున్న అనుమానాలను నివృత్తి చేయాలి.
- ఉపాధ్యాయుడు విద్యార్థుల సమాధాన పత్రములను దిద్ది, వారిలో ఏర్పడిన 'భావనాలేమి'ని తొలగించే విధముగా కృషిచెయ్యాలి.

**ఆ) బోధనాభ్యసన సామగ్రి :**

6, 7 మరియు 8 తరగతుల గణితమును బోధించు ఉపాధ్యాయులు ఈ కింది సూచించిన సామగ్రిని బోధనాభ్యసన ప్రక్రియలో ఉపయోగించాలి.

- రిఫరెన్సు పుస్తకములు మరియు గణిత సంబంధిత మేగజిన్స్.
- గ్రిడ్ కాగితము, గ్రాఫు కాగితము, ఐసోమెట్రిక్ డాట్‌షీట్
- గణిత పరికరాల పేటిక.
- ఆధునిక వైజ్ఞానిక పరికరములు (TV, DVD, టేప్‌రికార్డర్, సిడీలు, కంప్యూటర్, ఇంటర్‌నెట్ మొదలగునవి.)
- జియోబోర్డు, ద్విమితీయ, త్రిమితీయ, జ్యామితీయ ఆకృతులు మరియు ఘనములు, మోడల్స్.
- గణిత పేటిక.

**ఇ) పాఠ్యపుస్తకములు :**

6, 7 మరియు 8 తరగతుల గణిత పాఠ్యపుస్తకముల రచనలో ఈ కింది విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

- పాఠ్యపుస్తకము ఎంతో ఆకర్షణీయముగా మరియు విద్యార్థులు ఆనందించే విధముగా ఉండాలి. అందుకొరకు అవసరమైన పటములు, బొమ్మలు, కార్టూన్స్, కథలు మరియు ఇతర ఆసక్తి దాయకమైన అంశాలకు పాఠ్యపుస్తకములో చోటు కల్పించాలి.
- పాఠ్యపుస్తక రచనలో ఉపయోగించిన భాష సరళముగా ఉండాలి. విద్యార్థులు స్వయంగా చదువుకొని చేసుకొనే విధముగా ఉండాలి. ఉపాధ్యాయుడు సౌకర్యకర్తగా మాత్రమే ఉండాలి.
- ప్రతీ పాఠ్యాంశము, ముందుతరగతిలో నేర్చుకొన్న అంశాలతో అనుసంధానపరిచే విధముగా పరిచయం ఉండాలి.
- వివిధ పాఠ్యాంశముల మధ్య అంతర సంబంధముండాలి.
- గణిత భావనలు అన్వేషణ మరియు కనుగొనట ప్రక్రియల ఆధారముగా అభివృద్ధి చెందుతుంది. పాఠ్యపుస్తకంలోని సమస్యలు ఒకే విధంగా ఒకే మూసలో ఉండరాదు. దీనికి బదులుగా విద్యార్థి ఒక సమస్య నుండి మరొక సమస్యాసాధనలోకి వెళ్ళేటప్పుడు నూతన సవాళ్ళను ఎదుర్కొనే విధంగా ఉండాలి.
- పాఠ్యపస్తకములో విద్యార్థులకు తార్కిక ఆలోచన, జ్ఞానమును పెంపొందించే విధముగా కృత్యములు ఇయ్యబడ్డాయి.
- విద్యార్థులు వివిధ అమరికలను పరిశీలించి, సాధారణీకరించి మరియు ఆ పరిక్రియలను కొనసాగించదచే విధముగా అవకాశములు కల్పించాలి.
- ఒక సమస్యా సాధనలో వివిధ అనుసరణ విధానాలు (వ్యూహాలు) ఉపయోగించేలా కృత్యములు ఇవ్వబడాలి.
- పాఠ్యపుస్తములోని ఇచ్చిన అభ్యాసములలోని సమస్యలను విద్యార్థులు స్వయంగా సాధించే విధముగా, ఇతర గణిత సమస్యలను సాధించే ఉత్సాహమునిచ్చే విధముగా ఉండాలి.

- పాఠ్యపుస్తకము విద్యార్థులు నూతన సమస్యలను రూపొందించే విధముగా ప్రోత్సహించాలి. (గ్రూపులలో లేదా వ్యక్తిగతంగా)
- ఈ స్థాయిలో సాధనలకన్నా నిరూపణ విధానానికి ప్రాధాన్యత కల్పించాలి. పాఠ్యపుస్తకంలో పొందుపరిచిన అంశాలలో నిరూపణ విధానాలకు, ఎక్కువ ప్రాధాన్యత నివ్వాలి.
- పాఠ్యపుస్తకం వినియోగించే విధానం, ప్రతి యూనిట్ ద్వారా పిల్లలు పొందాల్సిన సామర్థ్యాలు మొదలగు వాటికి సంబంధించిన మార్గదర్శకాలు పాఠ్యపుస్తకంలో ఇవ్వాలి.
- పిల్లలు ప్రత్యక్ష అనుభవాల ద్వారా గణితం నేర్చుకునే విధంగా తగిన ప్రాజెక్టులకు పాఠ్యపుస్తకాలలో చోటు కల్పించాలి.
- తరగతి గది లోపల, తరగతి గది బయట నూతన సవాళ్ళను ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండడానికి వీలుగా పాఠ్యపుస్తకంలో పజిల్స్, చిక్కుముడి ప్రశ్నల వంటి వాటికి చోటుకల్పించాలి.
- గణిత భావనలకు సంబంధించిన చారిత్రక నేపథ్యం, గణితశాస్త్రజ్ఞుల గురించిన విషయాలకు చోటుకల్పించాలి.

**ఈ) ఉపాధ్యాయుని సన్నద్ధత – ప్రగతి సూచికలు :**

- ఉపాధ్యాయుడు వార్షిక, యూనిట్, పాఠ్య, పీరియడ్ ప్రణాళికలను తయారుచేయాలి.
- ఉపాధ్యాయుడు 6, 7 మరియు 8 తరగతుల పాఠ్యపుస్తకములను క్షుణ్ణముగా చదివి, తను స్వయంగా అభ్యాసములోని సమస్యలను సాధించగల్గిఉండాలి.
- 6, 7 మరియు 8వ తరగతులను బోధించుచున్నప్పుడు ఉపాధ్యాయుడు ఆ పాఠ్యాంశ బోధనకు అవసరమైన పూర్వ జ్ఞానమును పిల్లలకు ఉన్నాయో? లేవో? పరిశీలించాలి. అవసరమైన సందర్భంలో వారికి సహకారం అందించాలి.
- నిర్ణీత వ్యవధిలో సిలబస్ పూర్తికావాలి.
- ఉపాధ్యాయుడు పాఠ్యాంశ బోధనకు ముందుగా అందులకు అవసరమైన బోధనాసామగ్రిని ముందుగా సమకూర్చుకోవాలి.
- ప్రతియూనిట్ బోధనాంతరము అందరు విద్యార్థులు సరియైన విద్యాప్రమాణాలను, సామర్థ్యాలను పొందియున్నాడా? లేదా? అని పరిశీలించాలి. అవసరమైన ప్రత్యేక వ్యూహాలు రూపొందించుకోవాలి.
- ఉపాధ్యాయుడు వృత్యంతర శిక్షణలో పాల్గొని తద్వారాపొందిన జ్ఞానం, నైపుణ్యాలను తరగతి గదిలో, ప్రణాళికలో అమలుచేయాలి.

**ఉ) మూల్యాంకనము :**

- మూల్యాంకనము సమగ్రముగా, నిరంతరముగా ఉండాలి.
- విద్యార్థుల ప్రతి స్పందనలు, రాతపని, ప్రాజెక్టుపనులు, లఘుపరీక్ష, మున్నగు సాధనములనుపయోగించి నిరంతరముగా నిర్మాణాత్మక పరీక్షను నిర్వహించాలి.
- నిర్మాణాత్మక మూల్యాంకనము విద్యార్థులను ప్రోత్సహించే విధముగా ఉండాలి. నిరుత్సాహపరిచే విధముగా ఉండకూడదు.
- నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనములు విద్యార్థులలో విద్యాప్రమాణములు అయిన సమస్యాసాధన, అనుసంధానము, కారణములు చెప్పడం మరియు ప్రాతినిధ్యపరచడము పెంపొందించే విధముగా ఉండాలి.
- సంగ్రహణాత్మక మూల్యాంకనము సంవత్సరమునకు మూడుసార్లు రాతపరీక్ష రూపంలో నిర్వహించబడాలి.
- మూల్యాంకనములో 40 శాతము సమస్యాసాధనకు ప్రాధాన్యతనియ్యాలి.
- ఉపాధ్యాయుడు స్వయంగా ప్రశ్నాపత్రమును తయారుచేసి సమ్మేటివ్ పరీక్షను నిర్వహించాలి. (సంగ్రహణాత్మక మూల్యాంకనం)

# 10. గణిత విద్యా ప్రణాళిక - అమలు ( 9, 10 తరగతులు)

## (బోధనాభ్యసన ప్రక్రియ, బోధనాభ్యసనాసామగ్రి, పాఠ్యపుస్తకములు, ఉపాధ్యాయుని సంసిద్ధత మరియు మూల్యాంకనం)

**పరిచయము :**

9 మరియు 10వ తరగతుల సెకండరీ స్థాయిలో చివరి తరగతులు. పదవ తరగతి పూర్తి అయిన తరువాత విద్యార్థులు అంకగణితము, బీజగణితము, రేఖాగణితము మరియు దత్తాంశ నిర్వహణ అంశాలలో కనీస సామర్థ్యాలను పొందిఉండాలి. ఆ సామర్థ్యాలు, నైపుణ్యములు విద్యార్థులు పై తరగతులను అభ్యసించేందుకు దోహదపడే విధముగా ఉండాలి.

ప్రతీ విద్యార్థి తరగతి గది గణితం నిత్యజీవితములో గణితం ఒకటే అని పరిగణించే విధముగా ఉండాలి. తరగతి గదిలో అభ్యసించిన గణితమును నిత్యజీవితములో అన్వయించుకొనే విధముగా ఉండాలి. విద్యార్థులు గణితములో నిర్దేశించిన ప్రమాణాలను అందుకోవాలని అంటే ఉపాధ్యాయుడు, తరగతి గది, పాఠ్యపుస్తకము మరియు మూల్యాంకనము ఈ కింది విధముగా ఉండాలి.

**అ) తరగతి గది వాతావరణము - బోధనాభ్యసన ప్రక్రియ :**

- 9, 10 తరగతుల స్థాయిలో తరగతి గది వాతావరణము మరియు బోధనాభ్యసన కృత్యముల నిర్వహణ ఈ కింది విధముగా ఉండాలి.
- సెకండరీ స్థాయిలో బోధనాభ్యసన ప్రక్రియలో ప్రాథమికంగా గణితంలో హేతుబద్ధంగా ఆలోచించే నైపుణ్యాలు పెంపొందించబడేలా ఉండాలి.
- అమూర్త ఆలోచనను అభివృద్ధి పరిచే విధముగా అవకాశములు కల్పించాలి.
- ఉపాధ్యాయులు సెకండరీ స్థాయి గణిత భావనలను నిత్యజీవిత సంఘటనలతో, వ్యవహారములతో అనుసంధానపరచాలి. పిల్లలు ప్రతి రోజూ (నిత్య జీవితంలో) మన చుట్టూ గణితం ఎక్కడ? ఏ విధంగా? ఎందుకు ఇమిడి ఉన్నదో గుర్తించి అవగాహన చేసుకునేలా ఉండాలి.
- గణిత నిర్మాణములు, సిద్ధాంతములకు ప్రాధాన్యతనిస్తూ బోధనాభ్యసన కృత్యములకు అధిక ప్రాధాన్యతనిస్తూ బోధన సాగాలి.
- గణిత ఫార్ములాలు, నిర్వచనములకు ప్రాధాన్యతను తగ్గించి గణిత భావనలకు అధిక ప్రాధాన్యతనివ్వాలి.
- సూత్రముల జ్ఞప్తి ఆధారముగా సమస్యాసాధనకు ప్రాధాన్యతను తగ్గించి తార్కికచింతన, అన్వేషణ, సాధారణీకరణకు విద్యార్థులు ప్రాధాన్యతనిచ్చే విధముగా కృషిచేయాలి.
- ఉపాధ్యాయుడు ఒక సమస్యను విభిన్న పద్ధతులలో సాధించి చూపాలి. ఆ దిశలో విద్యార్థులు కూడా ప్రయత్నించే విధంగా కృషిచేయాలి.
- విద్యార్థులకు అభ్యసనకు అనుకూలము అయిన తరగతి గది వాతావరణమను ఉపాధ్యాయుడు కల్పించాలి.
- విద్యార్థులు నూతన సమస్యలను తయారుచేసి వాటిని సాధించే విధముగా ప్రోత్సహించాలి.

- క్రొత్త అంశమును తరగతిగదిలో ఉపాధ్యాయుడు బోధించే ముందుగా ఆ అంశమునకకు సంబంధించిన, కృషిచేసిన గణిత శాస్త్రవేత్తలు, వారి యొక్క ప్రయత్నములును వివరించాలి.
- గణిత సమస్యా సాధనలకు జ్యామితీయ నిర్మాణాలు, నిరూపణలకు, విద్యార్థికి తగినంత సమయము నివ్వాలి. పిల్లలు చేసేవాటిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమస్యను సాధించే సమయములో విద్యార్థికి వచ్చే అనుమానాలను నివృత్తిచేయాలి. అవసరమైన సూచనలు ఇవ్వాలి.
- వైశ్లేషిక రేఖాగణితము మరియు త్రికోణమితిని ఈ స్థాయిలో నూతనముగా పరిచయము చేస్తున్నాము కనుక ఆ పాఠ్యాంశముల ప్రాధాన్యతను, ఇతర అంశములతో వాటి సబంధమును వివరించాలి. వాటి అభ్యసనం యొక్క ప్రాధాన్యతను కూడా వివరించాలి.
- విద్యార్థులందరూ తమ నోట్ పుస్తకములలోను, అభ్యాసములలోని, సమస్యలను సాధించేవిధముగా కృషిచేయాలి. దానిని పర్యవేక్షించాలి.
- భావనను వివరించిన తరువాత ఒక మాదిరి ప్రశ్నను నల్లబల్లపై రాసి దాని సాధనను చర్చించాలి.
- "ఇవిచేయండి", "ప్రయత్నించండి", "ఆలోచించి-చర్చించండి" అనే అభ్యాసాలలోని సమస్యలను తరగతిలోనే ఉపాధ్యాయుడు సమక్షంలో అందరు పిల్లలు సాధించేలా చూడాలి.
- "ఇవిచేయండి" ప్రశ్నలను విద్యార్థి స్వయంగా చేయాలి.
- "ప్రయత్నించండి" ప్రశ్నలను విద్యార్థులు సమూహముగా ఏర్పడి సాధించాలి లేదా వ్యక్తిగతంగా సాధించాలి.
- "ఆలోచించు - చర్చించు" ప్రశ్నలను సమూహములలో చర్చించిన తరువాత సాధించాలి.
- అభ్యాసములోని సమస్యల సాధనను పూర్తి తరగతిలో చర్చింపజేసి విద్యార్థులకు అభ్యాసంగా ఇవ్వాలి. పిల్లలు రాసిన వాటిని ఉపాధ్యాయుడు తప్పక ఎప్పటికప్పుడు పరిశీలించాలి. సమస్యాసాధనలో పిల్లలకున్న అనుమానాలను నివృత్తి చేయాలి.
- ఉపాధ్యాయుడు తన యొక్క డైరీలో విద్యార్థుల ప్రగతిని పొందుపరుచుకోవాలి.
- ఉపాధ్యాయుడు విద్యార్థులు నూతన సమస్యలను తయారుచేసే విధముగా మరియు వాటిని సాధంచే విధముగా కృషిచేయాలి.

**ఆ) బోధనాభ్యసన సామగ్రి :**

- 9వ తరగతి, 10వ తరగతి పాఠ్యాంశములను బోధించు సందర్భాలలో అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని ముందుగా ఉపాధ్యాయుడు సమకూర్చుకోవాలి. కింద కొంత బోధనాభ్యసన సామగ్రి సూచించబడినది.
- రిఫరెన్సు పుస్తకములు మరియు గణిత సంబంధింత పుస్తకములు.
- మేగజైన్స్.
- గ్రాఫు కాగితాలు / గ్రాఫ్ బోర్డు.
- గణిత పరికరముల పేటిక.

- రేఖాగణిత ఆకృతులు (ద్విమితీయ, త్రిమితీయ).
- ఆధునిక వైజ్ఞానిక పరికరములు TV, DVD, టేప్‌రికార్డర్, సిడి, కంప్యూటర్, ఇంటర్‌నెట్ మొదలగునవి.
- జియో – బోర్డు మొదలగునవి.

**ఇ) పాఠ్యపుస్తకములు :**

- పాఠ్యపుస్తకములో ఉపయోగించిన భాష సరళముగా, అర్థవంతముగా ఉండాలి. పిల్లలు భావనలను (సులభంగా, స్వయంగా) చదివి అవగాహన చేసుకొనే విధంగా పాఠ్యపుస్తకాలుండాలి. ప్రత్యేకంగా పద సమస్యలలో వాడిన భాష మరింత సరళముగా ఉండాలి. అనగా సమస్యాసాధనలో పిల్లలకు భావపరంగా సమస్య (ఇబ్బంది) కలగకూడదు. అంతేకాకుండా అది సమస్యాపరిష్కారాన్ని సూచించే విధంగా కూడా ఉండరాదు.
- పాఠ్యపుస్తకంలోని ప్రతీ గణిత భావనకు అవసరమైన బొమ్మలు, పటములు మరియు సందర్భాల ద్వారా పరిచయం చేయబడాలి.
- ఉపాధ్యాయుడు ఒక భావనను భోదించినప్పుడు, దాని పూర్వభావనలను వివరిస్తూ, ఈ భావనతో సంధానపరచాలి.
- పాఠ్యపుస్తకములో ఇచ్చిన అభ్యాసములు విద్యార్థులను ఆలోచింపజేసేవిధముగా, తార్కిక చింతనను పెంపొందించబడే విధంగా ఉండాలి.
- ఒక సమస్యాసాధనకు బహువిధములైన సాధనాలను పాఠ్యపుస్తకములో ఇవ్వాలి.
- నిరూపణలను, ఉపపత్తులను రాసేటప్పుడు నిర్దేశిత పద్ధతిని అనుసరించాలి. దాని ద్వారా పిల్లలు వాటిలో ఇమిడిఉన్న తార్కికతను, హేతుబద్ధ ఆలోచనను (కారణములను) గుర్తించి అవగాహన చేసుకోగలగాలి.
- పాఠ్యపుస్తకంలో అవసరమైనచోట గణిత భావనకు సంబంధించిన చారిత్రక ప్రాధాన్యతను తెలియజేయాలి. ఆ భావనకు సంబంధించి కృషిచేసిన గణిత శాస్త్రజ్ఞుల గూర్చిన సమాచారం పొందుపరచాలి.
- గణిత పాఠ్యపుస్తకములు అమూర్తచింతనను, తార్కికచింతనను అభివృద్ధిచేసేందుకు అవకాశముకల్పించాలి.
- పాఠ్యపుస్తకములో నిర్వచనములు, సూత్రములకు ప్రాధాన్యతను తగ్గించి గణితభావనలను అవగాహనచేసుకొనేందుకు విద్యార్థి ప్రయత్నించే విధముగా ఉండాలి. అనగా భావనలను వివిధ ఉదాహరణలు, నిరూపణలు మరియు సాధారణీకరణల ద్వారా అవగాహన చేసుకొనే విధంగా పాఠ్యపుస్తకాలుండాలి. పిల్లలు భావనలను అవగాహన చేసుకొని స్వయంగా సూత్రాలు, నిర్వచనాలను స్వంతంగా ఇవ్వగలగాలి.
- పిల్లలు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సంబంధింత గణిత రెఫరెన్సు పుస్తకాలు, ఇతర వనరుల ద్వారా గణిత భావనలను మరింత లోతుగా అవగాహన చేసుకునే అవకాశం కల్పించేలా పాఠ్యపుస్తకాలు రూపకల్పన చేయబడాలి.
- ప్రాయోగిక అనుభవం ద్వారా (ప్రయోగాల ద్వారా) అభ్యసనను మెరుగుపరచే విధంగా పాఠ్యపుస్తకం రూపకల్పన చేయబడాలి.

- ఉపాధ్యాయులకు పాఠ్యపుస్తక ఉద్దేశ్యము, లక్ష్యములు, పాఠ్యపుస్తక వినియోగం, సూచనలు, సలహాలు మరియు ప్రతి యూనిట్ ద్వారా పిల్లలు సాధించవలసిన సామర్థ్యములు, పెంపొందించుటకోవలసిన నైపుణ్యముల గురించి పాఠ్యపుస్తకంలో చోటుకల్పించాలి.

**ఈ) ఉపాధ్యాయుని సన్నద్ధత - ప్రగతి సూచికలు :**

- ఉపాధ్యాయునిక 9వ తరగతి, 10వ తరగతి పాఠ్యపుస్తకములను పూర్తిగా క్షుణ్ణంగా అవగాహనచేసుకోవాలి.
- ఉపాధ్యాయుడు వార్షిక, యూనిట్ మరియు పీరియడ్ ప్రణాళికను తయారుచేసుకోవాలి.
- ఉపాధ్యాయుడు బోధనకు అవసరమైన బోధనా సామగ్రిని బోధనకు ముందుగానే సమకూర్చుకోవాలి.
- ఉపాధ్యాయుడు వృత్యంతర శిక్షణలో పాల్గొని తమ నైపుణ్యములను అభివృద్ధిచేసుకోవాలి. పొందిన జ్ఞానము / నైపుణ్యాలను తరగతిగదిలో వినియోగించాలి.
- ఉపాధ్యాయుడు నిర్ణీత వ్యవధిలో సిలబస్ పూర్తిచేయాలి.
- ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకములో ఇచ్చిన అభ్యాసములకు అదనముగా మరికొన్న అభ్యాసములను ఇవ్వాలి.
- ఉపాధ్యాయుడు స్వయంగా ప్రశ్నాపత్రమును తయారుచేసి పరీక్షలను నిర్వహించాలి.

**ఉ) మూల్యాంకనము :**

- RTE-2009 ప్రకారము 1 నుండి 8వ తరగతి వరకు CCE ను తప్పనిసరిగా అమలుపరచాలి.
- మూల్యాంకనము స్వభావము మరియు గుణాత్మకతను 9 మరియు 10వ తరగతులకు కొనసాగించాలి.
- 9వ, 10వ తరగతులకు కూడా CCE ను కొనసాగించాలి.
- 10వ తరగతి విద్యార్థులు బోర్డు నిర్వహించే పరీక్షలకు హాజరవ్వాలి.
- 10వ తరగతిలో విద్యార్థిని బోర్డు పరీక్షలలో వచ్చిన మార్కుల ద్వారా మాత్రమే మూల్యాంకనము చేయడము కాకుండా బోధనాభ్యసన ప్రక్రియల సందర్భాలలో నిర్వహించే అంతర్గత మూల్యాంకనానికి కూడా ప్రాధాన్యత నియ్యబడాలి.
- అంతర్గత మదింపులో గణిత అసైన్మెంటులు గణిత ప్రాజెక్టులు, కృత్యములు, పోర్టుపోలియోలుకు ప్రాధాన్యతనివ్వాలి.
- అంతర్గత మదింపు నిరంతంగా కొనసాగాలి.
- ఉపాధ్యాయుడు స్వయంగా ప్రశ్నాపత్రమును తయారుచేసి పరీక్షలను నిర్వహించాలి.

# 11. బోధన మరియు అభ్యసన వనరులు - గణితము

పరిచయము:

ఆధునిక సాంకేతిక రంగములో ఇచ్చిన విప్లవాత్మకమైన మార్పులు ఉపాధ్యాయులు ప్రత్యక్షముగా లేదా పరోక్షముగా డిజిటల్ వనరులనుపయోగించి భోదించే విధముగా అవకాశము కన్పించబడుతున్నాయి.

1. విస్తృత సౌలభ్యం
2. వనరుల విస్తృత పరిధి
3. నూతన ఆలోచనలు
4. ఇంటర్‌నెట్‌లో ఉపయోగించే విధముగా ఉండాలి
5. వివిధ దేశాల నుండి లభ్యమయ్యే గణిత వనరులు వివిధ ప్రాంతాలలో నుండి ఉపయోగించగలిగేవి.
6. దృశ్య, శ్రవణ బోధనోపకరణములు
7. ఖర్చు మదింపు

డిజిటల్ వనరులను అర్ధవంతముగా, ఉపయోగకరముగా విద్యార్థి, ఉపాధ్యాయుడు వినియోగించకోవచ్చు.

1. కొత్త పాఠ్యాంశము పరిచయం చేయడం / భావనను అవగాహన చేసుకోవడం
2. కీలక భావనల రూపకల్పన
3. పునరావృత అభ్యసనం
4. స్వయం పునరభ్యసనం
5. జట్టుపని
6. గణిత తార్కికత, సంధానము, సమస్యాసాధన, కారణములు చెప్పడము మున్నగు నైపుణ్యములను పెంపొందించడం.

ఇచ్చుట కొన్ని వెబ్‌సైట్ అడ్రసులు ఇయ్యబడ్డాయి.

**జనరల్**

The mathforum@ Drexel University (http://www.mathforum.org)

సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇన్ మాథ్‌మాటిక్స్ టీచింగ్ (సిఐఎంటి) (http://www.cimt.plymouth.ac.uk)

పిల్లలకు సరదా గణితం – మాథ్ క్యాట్ (http://www.mathcats.com), కౌంట్ ఆన్ (http://www.counton.org)

ఇల్యూమినేషన్స్ గణిత బోధనకు ఉపకరించే రిసోర్సులు (http://illuminations.nctm.org) పరస్పర కృత్యం (http://www.shodor.org/interactivate)

గాడ్సన్ మాథ్‌మేటిక్స్ ఇనిషియేటవ్ (http://www2.gisd.k12.nm.us/GMIWebsite/ImathResources.html)

గణిత పరస్పరకృత్యాలూ పజిల్స్, ఆటలు, ఇతరాలు విద్యకు సంబంధించిన ఆన్‌లైన్ రిసోర్స్‌లు (http://mathematics.hellam.net)

మాథ్‌నెట్ విద్యలో పరస్పర గణిత కృత్యాలు (http://www.mathsnet.net)

నేషనల్ లైబ్రరీ ఆఫ్ విర్చువల్ మానిప్యులేటివ్స్ (http://nlvm.usu.edu/en/nav/vlibrary.html)

న్యూజీలాండ్ మాథ్స్ (http://www.nzmaths.co.nz)

ప్రాథమిక వనరులు గణితం (http://www.primaryresources.co.uk/maths/maths.html.)

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గణిత బోధన ప్రణాళికలు (http://www.proteacher.com/100000.html)

గణిత కృత్యాలు (http://www.trottermath.net/contents.html)

గణిత పవర్‌పాయింట్స్ (http://www.worldteaching.com/mathspowerpoints.htm)

సరదా గణితం – గణిత వనరులు (http://www.mathsisfun.com)

గణజత, సైన్స్ ఉపాధ్యాయులకు పోర్టల్ (http://www.msteacher.org/math)

గణిత ఆటలు, పజిల్స్, పాఠాలు పిల్లలకోసం రూపొందించినవి (http://www.coolmath4kids.com)

**అంకెలు**

మేజిక్ స్క్వర్లు, మేజిక్ స్టోర్స్, ఇతర పద్ధతులు (http://www.recmath.org/Magic%20Squares)

అంకెలతో సరదాలు (http://www.shyamsundergupta.com)

బ్రోకెన్ కాలిక్యులేటర్ గణిత శోధన (http://w ww.ceoodlands-junior.kent.sch.uk/maths/brokencalculator/index.html

కాలిక్యులేటర్ సమస్యలు (http://w ww.mathplayground.com/calculatorchaos.html)

ప్రాథమిక పాఠశాల అంకెల గణనం (http://durham.schooljotter.com/coxhoe/currjculum+Links/Numeracy)

స్క్వార్డ్ నుంచి స్క్వాజర్స్ పవర్స్ ఆఫ్ 10 (http://w ww.wordwizz.com/pwrsof10.html)

**ఆల్జిబ్రా**

ఆల్జిబ్రా పటిల్ (http://w ww.mathplayground.com/Algebra_Puzzle.html)

ఆల్జిబ్రా టైల్స్ (http://mathbits.com/MathBits/AlgebraTiles)

**జామెట్రీ**

(http://w ww.cyffredin.co.uk)

ఫ్రాక్టరీ ఫ్రాక్టల్స్ రూపొందించడానికి, పరిశోధించడానికి ఉపకరించే సాధనం (http://library.thinkquest.org/3288/fractals.html)

టెస్సల్లేట్ (http://w ww.shodor.org/interactivate/activities/Tessellate)

మాథ్‌స్ఫియర్ ఉచిత గ్రాఫ్ పేపర్ (http://w ww.mathsphere.co.uk/resources/MathSphereFreeGraphPaper.html)

పోలిహెడ్రల్‌కి కాగితం మోడల్స్ (http://w ww.korthalsaltes.com)

**సమస్యల పరిష్కారం**

గణిత పజిల్ (http://w ww.mathpuzzle.com)

పోలిహెడ్రల్ డిసెక్షన్స్ (http://w ww.johnrausch.com/PuzzlingWorld?contents.html)

పరస్పర గణిత కృత్యాలు, ఇతరాలు, పజిల్స్ (http://w ww.cut-the-knot.org)

పజిల్స్ మరియు ప్రాజెక్టులు (http://w ww.delphiforfun.org/Programs/Indices/projectsIndex.html)

10టిక్కులు ప్రతిరోజు పజిల్ పేజి (http://w ww.10ticks.co.uk/s_dailyPuzzle.aspx)

ఆర్కిమెడిస్‌లాబ్ టీచర్ల రిసోర్స్ : సమస్యల పరిష్కార నైపుణ్య అభివృద్ధి (http://w ww.archimedes-lab.org/index_teachers.html)

బ్రెయిన్ టీజర్స్ (http://w ww.pedagonet.com/brain/brainers.html)

జిమ్నాజియం ఫర్ బ్రెయిన్ (http://w ww.gymnasiumforbrain.com)

**అవీ ఇవీ**

మాథమేటికల్ ఇమేజరీ (http://w ww.josleys.com)

మాక్‌ట్యూటర్ గణిత చరిత్ర (http://w ww.history.mcs.st-and.ac.uk/history)

గణిత కార్టూన్‌లు (http://w ww.trottermath.net/humor/ cartoons.html)

గణిత కొటేషన్ సర్వర్ (http://math.furman.edu/~mwoodard/mqs/mquots.html)

ఒల్‌ఫ్రేమ్ గణితలోకం అత్యంత విస్తృత గణిత రిసోర్స్ (http://mathworld.wolfram.com)

ఆప్టికల్ ఇల్యూషన్స్, విజువల్ ఫెనోమినా (http://w ww.michaelbach.de/ot)

ఆప్టికల్ ఇల్యూషన్స్ గ్యాలరీ (http://w ww.unoriginal.co.uk/optical5.html)

ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ రిసోర్స్ (http://w ww.cleavebooks.co.uk/trol/index.html)

పరస్పర కృత్యాలు (http://w ww.shodor.org/interactive/activities/#fun)

గణిత సంబంధ వ్యాసాలు (http://w ww.mathgoodies.com/articles)

గణిత పదాలు, ఇతర ఆసక్తికర పదాలు (http://w ww.pballew.net/ etyindex.html)

శాస్త్రవేత్తలు, గణితవేత్తల బొమ్మలు (http://w ww.sil.si.edu/digitalcollections)

గణిత బోధన మార్గాలు (http://w ww.teachingideas.co.uk/maths/contents.html)

**ఈ-పుస్తకాలు**

బొమ్మలతోకూడిన గణిత ఫార్ములాలు— సలీం (http://w ww.arvindguptatoys.com/arvindgupta/mathformulas.pdf)

రామానుజన్ – ది మాన్ బియాండ్ మాథమేటిషియన్స్ – సుందరేశన్, పద్మావిజయం (http://gyanpedia.in/tft/Resources/books/ramanujan.doc)

ఎ మేథమెటీషియన్స్ అపాలజీ, జి.హెచ్. హార్డీ (http://math.boisestate.edu/~holems/holmes/A%20Mathematician%27s%20Apology.pdf)

మాథ్స్ పజిల్స్, జి.గామోవ్, స్టెర్న్ (http://www.arvindguptatoys.com/arvindgupta/puzzlemath.pdf)

1000 యూజెస్ ఆఫ్ 100 స్క్వేర్, లీ మిల్‌డ్రెడ్ బెర్డ్ స్లీ (http://www.mediafire.com/download.php?detnojrueje)

